మొజాయిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 63, పేజీలు : 10+6 వెల : 6.50

చెట్టును ఢీకొన్న కారు ముగ్గురు దుర్మరణం 2లో

ఫిన్లాండ్ ప్రధాని సన్నామారిన్‌కు ఉద్వాసన 13లో

# ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరగాలి



సోమవారం మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశంలో దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

ఏ ఒక్కరినీ వదులుకోను..
మరో యేడాదిలోనే ఎన్నికలు
టిడిపిది బలుపు కాదు వాపు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ ద్వితీయ శ్రేణి ఓట్లతో గెలిచింది
ఆగస్టు నాటికి గడపగడపకు పూర్తవ్వాలి, సెప్టెంబర్ నుంచి కొత్త కార్యక్రమం
175.. అన్నదే మన లక్ష్యం: మంత్రులు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** వదంతులు పుట్టించడం, విషప్రచారం చేయడం తప్పించి విపక్షం ఏమీచేయలేదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. పుకార్లతో ప్రజల్లో గందరగోళం సృష్టించా లన్నదే దుష్టశక్తుల ప్రయత్నమన్నారు.ప్రజలు మనకు ఎంతో నమ్మకంతో అప్పగించిన అధికారాన్ని,వారి విశ్వాసానికి అనుగుణంగా నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయాలంటే మానవ సంబంధాలని తన తండ్రి దివంగత రాజశేఖరరెడ్డి నుంచి తాను నేర్చుకున్నానన్నారు.ఏ ఒక్క ఎంఎల్ఏని, కార్యకర్తను నేను వదులుకోను, పోగొట్టుకోనన్నారు. నేను వారి ప్రయోజనాల గురించి ఆలోచిస్తానన్నారు.తెలుగుదేశం పార్టీ ఒక వాపును చూపించి అదే బలం అనే ప్రయత్నం చేస్తుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సీ ఎన్నికల్లో ఓటేసిన రెండున్నర లక్షల మంది ఓటర్లల్లో ఎక్కువ శాతం మంది డీబీటీలో పరిధిలోలేరు,వారికి సంక్షేమ అభివృద్ధి పథకాల పరిధిలోకి వారిలో చాలా మంది రాలేదన్నారు. అయినప్పటికి ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్దులకు పడిన ఓట్లు ఏమిలేవన్నారు. మనం ఒక్కరిగా పోటీ చేసాం, లక్ష్యాన్ని అందుకునే ప్రయత్నం చేసామన్నారు. గ్రాడ్యుయేట్ ≫2

## ఒంటిమిట్టకు 5న సిఎం జగన్

**కడప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఈనెల 5న జరగన్నునున్న ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు 5వతేదీ గన్నవరం విమానా శ్రయం నుంచి మధ్యాహ్నం 12.50గంటలకు విమానం ద్వారా కడప విమానాశ్రయం చేరుకుంటారు. 1.15 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 2.05 ఒంటిమిట్టకు చేరుకుంటారు. 2.30 గంటలకు టిటిడి గెస్టుహౌస్ చేరుకుని 2.40గంటల నుంచి 3.15గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 3.20గంటలకు ఒంటిమిట్ట రామాలయాన్ని సంద ర్శిస్తారు. కోదండరామ స్వామి ఆలయంలో 3.50 వరకు ఉంటారు. 4.00 గంటల వరకు కోదండస్వామి వారి వివిధ సేవల్లో పాల్గొంటారు. అనంతరం 4.55 గంటలకు కడప ఎయిర్‌పోర్టు చేరుకుంటారు. 5గంటలకు గన్నవరం చేరుకుంటారు. 5.40గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి సిఎం నివాసానికి చేరుకుంటారు.

మూడున్నర దశాబ్దాలనాటి ఊచకోత కేసు కొట్టివేత 13లో



పరువు నష్టం కేసు:

## రాహుల్‌కు బెయిలు

జైలుశిక్ష తీర్పుపై 13న విచారణ

**గాంధీనగర్, ఏప్రిల్ 3:** క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి బెయిల్ లభించింది. సోమవారం గుజరాత్‌లోని సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు ఈ నెల 13వరకూ బెయిల్ మంజూరు చేసింది. అయితే, కిందికోర్టు తనకు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుపై స్టేవిధించాలని రాహుల్ చేసిన అభ్యర్ధనపై ఇప్పుడే తీర్పు చెప్పలేమని తెలిపింది. దానిపై ఏప్రిల్ 13న విచారిస్తామని పేర్కొంది. తనకు ≫2

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

3,349 కేంద్రాల ఏర్పాటు

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా టెన్త్ పరీక్షలు సోమవారం ఉదయం నుంచి ఆరంభమయ్యాయి, పరీక్షా సమావేశానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమన్న ప్రభుత్వ ఉత్తర్వులతో దాదాపు గంట ముందు నుంచే విద్యార్దులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఒక్కటి,రెండు చోట్ల తప్పించి దాదాపు అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్దులు ఉరకలు, పరుగులుపై పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ముందస్తుగా విద్యార్దులు పరీక్షా కేంద్రాలకు రావడంతో ఆయా పరీక్షా కేంద్రాల కూడళ్ల సందడిగా మారాయి.పరీక్షలు రాస్తున్న విద్యార్దులను వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు వెంట తీసుకుని ఎగ్జామ్స్ సెంటర్లుకు వచ్చారు. దాదాపు విద్యార్దులంతా సకాలంలో హాజరై టెన్త్ ఎగ్జామ్స్ రాసారు.ఈ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12,45 గంటలవరకు నిర్వహిస్తున్నారు. ఆయా ≫2

# బెజవాడ డ్రగ్స్ కేసులో వీడిన మిస్టరీ

## ముగ్గురు నిందితుల అరెస్ట్

మరి కొందరి కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఆర్టీసి బస్సు డ్రైవరు నుండి డ్రగ్స్ బ్యాగును తీసుకున్న నిందితులను వలపన్ని పట్టుకున్న వైనం

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** బెజవాడలో కలకలం రేపిన డ్రగ్స్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఎంత కాలం నుండి ఆర్టీసి బస్సు డ్రైవర్ల ద్వారా వీరు ఈ డ్రగ్స్ పంపిణీ వ్యాపారం చేస్తున్నారోనని లోతుగా పటమట పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈస్ట్ జోన్ డిసిపి విశాల్‌గున్ని పర్యవేక్షణలో సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,టాస్క్‌ఫోర్స్ ఎసిపి జివి రమణమూర్తిల అధ్వర్యంలో పటమట సిఐ కాశీ విశ్వనాథ్,టాస్క్‌ఫోర్స్ సిఐ శ్రీధర్‌లు పటిష్టమైన నిఘాను మాదక ద్రవ్యాలపై పెట్టిన నేపథ్యంలో ఈ నెల 2వ తేదీన సాయంత్రం వారికి ఒక సమాచారం వచ్చింది. ఆటోనగర్ ఆర్టీసి బస్ డిపో వద్ద బస్సులో మాదక ద్రవ్యాల సరఫరా జరుగుతోందని సమాచారం రావడంతో నిన్న సాయంత్రం ఆటోనగర్ బస్ డిపో వద్ద ఇద్దరు వ్యక్తులు ఆర్టీసి బస్ డ్రైవర్ వద్ద నుండి మాదక ద్రవ్యాలున్న బ్యాగ్‌ను తీసుకున్న వెంటనే అక్కడే పొంచి ఉన్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుండి మొత్తం 47 గ్రాముల డ్రగ్స్,500 గ్రాముల గంజాయిని,రూ.22వేల900ల నగదును స్వాధీనం చేసుకొన్నారు. ముగ్గురు నిందితులైన పటమటలంకకు చెందిన నున్న సుహాస్,ఆర్ల సాయివరప్రసాద్,సూరంపల్లికి చెందిన అమ్మిరెడ్డి రాజా హార్షవర్ధన్‌లను అరెస్ట్ చేసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నున్న సుహాస్,ఆర్ల సాయి వరప్రపసాద్‌లు ఇద్దరు స్నేహితులు.వీరు మత్తు పదార్థాలకు బానిసై వారి విలాసాల కోసం సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో డ్రగ్స్,గంజాయిని కొనుగోలు చేసి వాటిని ఎక్కువ ధరకు హైదరాబాద్‌లో విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

బెంగుళూరులో వీరికి తెలిసిన శశి అనే వ్యక్తి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేశారు. శశి సదరు డ్రగ్స్‌ను ఒక జీన్స్ ఫ్యాంట్ రహస్య జేబులో పెట్టి ఆ ఫాంట్‌ను బాక్ పాక్ బాగ్‌లో ఉంచి బెంగుళూరు నుండి విజయవాడకు వచ్చే ఎపిఎస్ఆర్టిసి డ్రైవరుకిచ్చి పంపాడు. సదరు డ్రగ్స్ బ్యాగ్‌ను తీసుకోవడానికి ఆర్ల సాయి వరప్రసాద్, అతని స్నేహితుడు అమ్మిశెట్టి రాజా హార్షవర్ధన్‌లు కలిసి ఆటోనగర్ బస్ డిపో దగ్గర ఆర్టీసి డ్రైవరు వద్ద నుండి డ్రగ్స్ బ్యాగును తీసుకొనే సమయంలో పటమట పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించి వారినుండి 6 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ వైట్,15 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ బ్రౌన్,2 గ్రాముల ఎండిఎంఎ వైట్ ఫౌడర్,ఒక కారు,10,900 నగదును స్వాధీనం చేసుకున్నారు. వరప్రసాద్ ఇచ్చిన సమాచారం మేరకు పటమట దర్శిపేట వద్ద ఉన్న సుహాస్‌ను అదుపులోకి తీసుకొ ≫2



'పోలవరం' ముంపుపై

## తక్షణమే సర్వే

ఎపి సర్కార్, ప్రాజెక్టు అథారిటీకి సిడబ్ల్యుసి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్3:** పోలవరం ప్రాజెక్టు ముంపుపై తక్షణమే సర్వే చేపట్టాలని ప్రాజెక్టు అథారిటీ, ఏపీ ప్రభుత్వానికి కేంద్ర జలసంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ తెలిపింది. తెలంగాణ ఒత్తిడి నేపథ్యంలో ముంపుపై అధ్యయనంకోసం నియమిత కాలపరిమితిని విధించినట్లు పేర్కొంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముంపు,ఇతర అనేక సాంకేతిక అంశాలపై సిడబ్ల్యూసీ ఢిల్లీలో సమావేశం నిర్వహించింది. పోలవరంపై సోమవారం కేంద్ర జల సంఘం నిర్వహించింది. చైర్మన్ కుష్వీందర్ వోరా అధ్యక్షతన ఢిల్లీలో భేటీ అయ్యారు.తెలంగాణ నుంచి ఈఎన్సీ నాగేంద్రరావు, కొత్తగూడెం సిఇ శ్రీనివాస్‌రెడ్డి, సిఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, అంతర్ రాష్ట్ర బోర్డు గోదావరి డైరెక్టర్ సుబ్రమ్మణ్యం ప్రసాద్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి, పోలవరం సిఇ సుధాకర్ బాబు, ఒడిశానుంచి ఈఎన్సీ అశుతోష్‌దాస్, చత్తీస్‌గఢ్ సిఇ నగరియా, సిడబ్ల్యూసీ,పిపిఎ అధికారులు పాల్గొ న్నారు. తెలంగాణ తరఫున ఇంజనీర్లు మరోమారు వాదనలు బలంగా వినిపించారు. పోలవరం ప్రాజెక్టు ముంపుపై సర్వే నిర్వహణను ఏపీ తాత్సా రం చేస్తుండడాన్ని తీవ్రంగా నిరసించిన తెలంగాణ... సీడబ్ల్యూసీ గతంలో ఆదేశాలు జారీ చేసినా ఆంధ్రప్రదేశ్ అసంబద్ద వాదనలతో సర్వేకు ముందుకు రాలేదని తప్పుపట్టింది.

పోలవరం ఎఫ్ఆర్ఎల్ నీటిని నిల్వ చేసినప్పుడు... తెలంగాణ భూభాగంలో ఏర్పడుతున్న ముంపును గుర్తించాలని పేర్కొంది. డ్రైనేజీ,స్థానిక ప్రవాహాలు నిలిచిపోవడం వల్ల వాటిల్లే ప్రభావాలు... జూలై 2022 వరదలపై తాజాగా ఉమ్మడి అధ్యయనం చేపట్టాలని కోరింది.



## ఢిల్లీలో పవన్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్,ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌తో కలిసి దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పర్యటించారు. ఆయన నిన్న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వెళ్లారు. అక్కడ నుంచి ఈ రోజు ఢిల్లీ చేరుకున్నారు.ఈ పర్యటనలో భాగంగా భారతీయ జనతాపార్టీ కీలక నేతలు, కొందరు కేంద్రమంత్రులతో పవన్, మనోహర్ భేటీ అవుతారని సమాచారం. రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు,తాజా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కార్యచరణ తదితరంశాలపై భారతీయ జనతాపార్టీ పెద్దలతో పవన్ చర్చించే అవకాశముంది. ఇటీవల రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నేతలు, జనసేన మధ్య దూరం పెరుగుతుందనే ఊహాగానాల వస్తున్న క్రమంలో పవన్ ఢిల్లీ పర్యటనపై రాజకీయ ప్రాముఖ్యత సంతరించు కుంది. అమరావతి సమీపంలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి సందర్భంలోను పవన్ కల్యాణ్ అనుకున్నంతగా స్పందించలేదనే విషయం చర్చనీయాంశంగా ఉంది.ఈ పరిస్థితుల మధ్య లభించిన సమాచారాన్ని అనుసరించి ఎపి పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మురళీ ధరన్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం.



మహిళల ముఖాముఖి కార్యక్రమంలోపాల్గొన్న నారా లోకేష్. చిత్రంలో మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి

## పరిశ్రమలకోసం బలమైన చట్టం తెస్తాం

పన్నులను ప్రక్షాళన చేస్తాం
పాత ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొస్తాం
రాప్తాడు ధర్మవరంలో జరిగిన కబ్జాలపై ప్రత్యేక సిట్‌తో దర్యాప్తు
టిడిపి యువనేత నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో :** వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వాలు మారినా, మళ్లీ వచ్చినా పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా బలమైన చట్టాన్ని తీసుకొస్తాం. పన్నులను ప్రక్షాళన చేసి నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని అనంతపురం రూరల్ మండలం క్రిష్ణంరెడ్డిపల్లిలో మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి తదితరులు పాల్గొన్నారు. మొదట మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. తదనంతరం లోకేష్ మహిళలను ఉద్దేశించి ≫2

# పేదలకు ఇళ్ల స్థలాలు

33వ సిఆర్డీఏ సమావేశంలో పలు అంశాలపై సమీక్షించిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఇళ్లు లేని పేద వారికి అమరావతిలో నివేశన స్థలాల పట్టాలు ఇవ్వాలని, వారికి కేటాయించిన స్థలాల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణం గృహాలు నిర్మించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేసారు,నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన లబ్దిదారులకు అమరావతిలో నివేశన స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ఆ స్థలాల్లో వారికి ఇళ్లు కట్టించి ఇవ్వనున్నది, ఈ క్రమంలో సిఎం జగన్ అధ్యక్షతన ఆయన వ్యక్తిగత కార్యాలయంలో 33వ సిఆర్డీఎ సమావేశం నిర్వహించారు.అమరావతిలో గృహాలు లేని వారికి నివేశన స్థలాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో మూడో విడుతలో భాగంగా వీరికి ఇళ్ళపట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు, లబ్దిదారుల .జాబితాతో డీపీఆర్‌లు తయారు చేయాలని గుంటూరు,ఎన్టీఆర్మ జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు జారీ చేసారు.ఈ ప్రతిపాదనలకు సీఆర్డీఏకు అప్పగించాలని ఆదేశాల్లో నిర్దేశించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించేవిధంగా తగిన కార్యచరణ రూపొందించుకోవాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.మేనెల మొదటి వారం నాటికి ఇళ్ల స్థలాల కేటాయింపు జరిగి, ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇళ్లులేని పేదల చిరకాల వాంఛ నెరవేర్చే ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళాలని సీఎం జగన్ ఆదేశించారు.న్యాయపరమైన చిక్కులు వీడిన తరువాత పేదలకు ఇళ్ల పట్టాలు దక్కనున్నాయన్నారు.అమరావతితో పేదలందరికి ఇళ్లు కార్యక్రమం కోసం కేటాయిస్తూ జీవో జారీ చేసారు,దీనిలో భాగంగా అమరావతిలో 1134.58 ఎకరాల భూమి కోసం కేటాయించారు. మొత్తం 20 లేఅవుట్లలో స్థలాల కేటాయింపు జరుగనున్నది,గుంటూరు,కృష్ణా జిల్లాలకు చెందిన 48,218 మందికి ఇళ్ల పట్టాలు కేటాయించనున్నారు. ఐనవోలు, మందడం కృష్ణాయపాలెం, నవులూరు, కూరగల్లు,నిడమనూరు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నారు.ప్రభుత్వం సీఆర్డీఏ పరిధిలో అమరావతిలో పేదలకు కేటాయించే నివేశన స్దలాలు,సంబంధిత ఆవాస ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు.అన్ని ఆవాసిత ప్రాంతాల్లో పటిష్టమైన దారులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సదుపాయం, విద్యుత్తు సౌకర్యం, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.ఆయా కాలనీల్లో అవసరతలకు అనుగుణంగా విద్యా,వైద్యం అందుబాటులో ఉంచాలన్నిరు. రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి,సీఎంఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 5న ఉద్యమం భవిష్యత్ కార్యాచరణ

అమరావతి జెఎసి నేతలు బొప్పరాజు, వలిశెట్టి 2లో



సోమవారం సిఎం జగన్ నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు

# రాహుల్‌కు బెయిలు

≫బెయిల్ మంజూరైన నేపథ్యంలో రాహుల్ ట్వీట్ చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటమిది. ఈ పోరాటంలో సత్యమే నా ఆయుధం. సత్యమే నాకు అండ అని రాహుల్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఇంటి పేరును కించపరిచేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ జస్టిస్ సూరత్‌లోని ట్రయల్ కోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ సూరత్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో అప్పీల్ చేశారు. తనకు ట్రయల్ కోర్టు జైలుశిక్ష విధించడాన్ని సవాల్ చేశారు. ఈ కేసులో తనను దోషిగా తేల్చడంపై స్టే విధించాలని, జైలుశిక్షను రద్దు చేయాలని కోరారు. అయితే, శిక్షను రద్దు చేయడంపై అవతలి పక్షం వాదన వినాల్సి ఉన్నందున సెషన్స్ కోర్టు తెలిపింది. రాహుల్‌పై కేసుకు సంబంధించి ప్రతివాదులు ఏప్రిల్ 10లోగా సమాధానం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది. భారీ భద్రత నడుమ రాహుల్ కోర్టుకు హాజరయ్యారు. రాహుల్ వెంట కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, సోదరి ప్రియాంకాగాంధీ సూరత్ వెళ్లారు. కర్ణాటకలోని కోలార్‌లో 2019 ఏప్రిల్ 13న ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ ట్రయల్ కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసు వేశారు. మోదీ ఇంటిపేరు ఉన్నవారంతా దొంగలే అంటూ రాహుల్ మోదీ కులాన్ని అవమానించారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్‌కు ట్రయల్ కోర్టు శిక్షను విధించడంతో, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ రద్దు చేసింది. రాహుల్ ఈ వ్యాఖ్యల్ని ప్రధాని మోదీని ఉద్దేశించి చేశారు. అందువల్ల ప్రధానే దీనిపై కోర్టును ఆశ్రయించి ఉండాల్సిందని రాహుల్ తరఫు న్యాయవాది వాదించారు. వాస్తవానికి మోదీ పేరుతో కులం ఏమీ లేనందున ఈ కేసు చెల్లదని న్యాయవాది తన వాదన వినిపించారు. కోర్టులో అప్పీల్ చేసే సమయంలో రాహుల్ వెంట కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడాన్ని బిజెపి తప్పు పట్టింది. రాహుల్ తన కుటుంబం, పార్టీ నేతలతో కలిసి డ్రామా ఆడుతున్నారని విమర్శించింది.

# టెన్త్ పరీక్షలు

≫పాళ్యం శాఖ సంబంధించి ఆరు పేపర్లుగా ఈ పరీక్షల నిర్వహణ జరుగుతుంది. ఏడు మాధ్యమాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. మొత్తం 3,349 పరీక్షా కేంద్రాల్లో 6,64,152 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 6,09,070 మంది రెగ్యూలర్ విద్యార్థులున్నారు. మిగిలిన వారిలో సప్లిమెంటరీ, ఓఎస్సెస్సీ రెగ్యూలర్ విద్యార్థులున్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లో ఉదయం 8.45గంటల నుంచి కచ్చితంగా 9.30గంటల వరకు అనుమతినిస్తున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని కల్పించినట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో మంచినీరు,ఫర్నిచర్ సదుపాయం ఉందన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు వైద్య సదుపాయాలు కల్పించారు. రాష్ట్రమంతటా 26 జిల్లాల్లో టెన్త్ పరీక్షలు జరుగుతున్నాయి.దాదాపు అన్ని జిల్లాల్లోను ప్రశాంత వాతారణంలో ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి.ప్రతి పరీక్షా కేంద్రాన్ని తొలిరోజు నుంచే స్క్వాడ్‌లు విస్తృతంగా తనిఖీ చేస్తున్నాయి.

# ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరగాలి

≫ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థులకు ఇతర విపక్షాలు ద్వితీయ, తృతీయ ప్రాధాన్యత ఓట్లు వేస్తే గెలిచిందన్నారు. దీన్నే ఆ పార్టీ గొప్పగా ప్రచారం చేసుకుంటుందన్నారు. మనకు ప్రజాబలం ఉంది, అదేవిధంగా దేవుడు అద్భుత విజయాలను సాధిస్తామన్నారు. 21 స్థానాలకు ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగితే 17 స్థానాలు గెలిచామన్నారు. సార్వత్రిక ఎన్నికలకి గడువుందన్నారు. అప్పటి ఎన్నికలకు మనం వెళ్తామన్నారు. మనకు ఇంకా ఏడాదికిపైగా పదవి కాలం ఉందని,అప్పటి వరకు ప్రజలను నమ్ముకుంగా పనిచేస్తామన్నారు.మళ్లీ,మళ్లీ చెబుతున్నా ముందస్తు ఎన్నికలు పుకార్లు మాత్రమేనన్నారు. మనం పనిచేసేది,ప్రజలు మనల్ని నమ్మారు,గడపగడప కార్యక్రమాన్ని మనం రెట్టించిన స్పీడ్‌తో ముందుకు తీసుకుని వెళ్తామన్నారు.ప్రజల వ్యక్తిగత సమస్యలపరిష్కారానికి ఈ నెల 13నుంచి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిద్దామ న్నారు. 2024 ఎన్నికలకు మనం వైనాట్ 175 అని చెప్తున్నా, నాతో సహా అందరు కలిసికట్టుగా పనిచేస్తే అనుకున్నది సాధించి తీరుతామన్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తున్నాయని,మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు జరుగుతాయని ప్రచారం నడుమ సిఎం వైఎస్ జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో మంత్రులు,అధికారపార్టీ ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో 'గడప, గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంపై సమీక్షను నిర్వహించారు. ఈ సమీక్షకు ముందు ఆయన వేదికపై ఉండిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మంత్రులు, ఎంఎల్‌ఏలు, నియోజకవర్గాల సమన్వయకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ముందస్తు ఎన్నికలపై వస్తున్నవని పుకార్లేనని స్పష్ట తనిచ్చారు. మం త్రివర్గ విస్తరణ,ఇతర రాజకీయ పరిణామాలపై వస్తున్నవన్నీ వదంతులని కొట్టిపడేశారు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలుంటాయని తెలిపారు. ఇంకా రూమర్లు పుట్టిస్తారు. 60 మంది ఎంఎల్‌ఏల లిస్టు తయారు చేసుకుని వారికి వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వమని కట్టుకథలు ప్రచారం చేస్తున్నారు. వాళ్లకి తోచింది వాళ్లు చేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 13న గడపగడపకు కార్యక్రమం మీద రివ్యూ చేసామన్నారు. ఆ తరువాత కొంత గ్యాప్ వచ్చింది. ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ కారణంతో ఈ గ్యాప్ వచ్చిందన్నారు. మార్చి16 వరకు కోడ్ కొనసాగింది. తరువాత అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. తరువాత ఆసరా కార్యక్రమాలు మొదలయా య్యయన్నారు. దీని వల్ల గడప,గడపకు గ్యాప్ వచ్చిందన్నారు. మళ్ళీ గడప,గడపకు కార్యక్రమాన్ని రెట్టింపువేగంతో ముందుకుతీసుకుని వెళ్తాలన్నారు. గేర్ మార్చి రెట్టించిన స్పీడుతో కార్యక్రమం చేయాలన్నారు. రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా నాలుగు సంవత్సరాలు గడవక ముందే రూ.రెండు లక్షల కోట్లపైగా వ్యయం చేసి, సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామన్నారు. చాలా పారదర్శకంగా మనం ఈ పనులు నిర్వహించామన్నారు. వివక్ష, అవినీతి, లంచాలకు తావులేకుండా మన అక్క చెల్లెమ్మల కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో నేరుగా సంక్షేమ నిధుల జమ చేసామన్నారు. అర్బన్ ప్రాంతంలో 84శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 93 శాతం కుటుంబాలకు అంటే రెండు ప్రాంతాల్లో కలిపి సగటున 87శాతం కుటుంబాలకు మంచి చేయగలిగామన్నారు. 87 శాతం కుటుంబాలను మనం గమనించినట్లయితే, అర్హులుగా ఉన్నవారిని వాలాంటరీదర్శకంగా మనంగుర్తించి అమలు చేసామన్నారు. బిసిఎల్ నిర్వహన్ని మారుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.10వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.12వేల లోపు ఆదాయం పరిమితమైన్న కుటుంబాలను గుర్తించి సంక్షేమ పథకాలను వర్తింపచేసామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో మనం మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. ఎంఎల్‌ఎ నియోజకవర్గ పరిధిలో 2.5లక్షల మంది ఓటర్లు ఉంటే ఎంఎల్‌సీ స్థానం పరిధిలో 80లక్షల మంది ఓటర్లు ఉంటారన్నారు. వాటిలో 2.5లక్షల మంది గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు వేయలేదన్నారు. దీనికి ఒక కారణం ఉంది వీరందరిలో 20శాతం మంది డిబిటీలోకి రానివారున్నారన్నారు. ఈ ఫలితాలను గమనిస్తే ఒక్కరిగా మనకు ఓట్లు గణనీయంగా వచ్చాయి. టిడిపి అందరిని కలుపుకున్నా మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలవలేక పోయిందన్నారు. ఒక్కో ఎంఎల్‌సి లక్ష్యంగా పెట్టుకుని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయి. టిడిపి, దాసికి, పంపుకో కార్యక్రమానికి మనం వచ్చిన తరువాత గండిపడం చిన్నా. దీంతో దుష్టశక్తుల విషప్రచారానికి పాల్పడుతున్నాయన్నారు.ఇంకా మనం ప్రజలతో మమేకం కావాలి,ప్రతి ఎంఎల్‌ఎ తన గ్రాఫ్‌ను పెంచుకోవాలన్నారు.వీటిని మనం ఎదుర్కోవాల న్నారు. మన సొంతంగా మాధ్యమాలు వాస్తవాలు పైన చేయాలన్నారు.సోషల్ మీడియాలో మన క్యాంపెన్ ఉదృతం కావాలన్నారు. ఆగస్టు నాటికి గడపగడపకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరు నుంచి మరో కొత్త కార్యక్రమాన్ని పూర్తి చేయాల న్నారు. మనం మారీచులు,దొంగల ముఠాలతో యుద్ధం చేస్తున్నామన్నారు.సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మరి ముఖ్యంగా మనం వడంతులు వస్తున్నాయనే విషయం మనకు తెలిసి ఉండాలన్నారు. గృహ సారథులు,సచివాలయ కన్వీనర్లు లబ్ధిదారులతో కలిసి ఉండాలన్నారు.వారికి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలన్నారు.సంక్షేమ, అభివృద్ధికి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. గడప.గడపకు కార్యక్రమంలో ప్రతి ఎంఎల్‌ఏ,మంత్రి పాల్గొనాలన్నారు. దీని ద్వారా ఆయా మంత్రులు,ఎంఎల్‌ఏల తద్వారా ప్రభుత్వ గ్రాఫ్‌పెరుగుతుందన్నారు.



సోమవారం మంత్రి అమర్నాథ్‌ను కలిసిన జపాన్ బృందం

# మంత్రి అమర్‌నాథ్‌తో జపాన్ బృందం భేటీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను జపాన్ ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సోమవారం కలుసుకుంది. జపాన్ కౌన్సిల్ జనరల్ తగు మసూయాూకు నేతృత్వంలోని 15మంది జపాన్ ప్రతినిధుల బృందం మంత్రి అమర్నాధ్‌ను కలుసుకొని పలు అంశాలపై చర్చించింది. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెద్దఎత్తున పెట్టుబడులకు ప్రతిపాదనలు వచ్చిన నేపథ్యంలో జపాన్ ప్రతినిధి బృందం పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.

## జిఒ నెంబరు 45పై దాఖలైన తాజా పిటిషన్‌ను

# పెండింగ్ ఫిర్యాదుతో జతపర్చండి: హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించే అంశం ప్రధానంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 45ను రద్దుచేయాలంటూ రాజధాని రైతులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఇదే అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రధాన ఫిర్యాదుతో జత చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం హైకోర్టు ఆదేశించింది. జీవో నెంబరు 45ని రద్దు చేయాలని కోరుతూ అమరావతి రైతుల ఐక్యకార్యచరణ సమితి నేతలు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. రైతుల తరుపు సుప్రీంకోర్టు న్యాయవాది ఆదినారాయణరావు ఈ అంశంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో తన వాదనలు విన్పించారు. ఈ అంశంపై ఇప్పటికే పిటిషన్ పెండింగ్‌లో ఉందని ఆదినారాయణరావు హైకోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. పిటిషన్ పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం జిఒ విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమని కోర్టుకు తెలిపారు. గతంలోనే ఆర్-5 జోన్‌పై జీవోను హైకోర్టు సస్పెండ్ చేసిందని న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.

వాదనలు విన్న ధర్మా సనం ప్రధాన పిటిషన్ ఎవరి వద్దఉందని ప్రశ్నిం చింది. త్రిసభ్య ధర్మాసనం వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉన్నట్లు రైతుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో తాజా పిటిషన్‌ను పెండింగ్ పిటిషన్‌తో జత పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది.

# వీడిన మిస్టరీ

≫ విచారించారు. అతని నుండి 11 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ వైట్,6 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ బ్రౌన్,7 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ బ్లాక్‌ను,4 సెల్‌ఫోన్‌లు,రూ.1200ల నగదును, 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. నగర కమీషనర్ క్రాంతి రాణా టాటా ఈ కేసులో లోతైన దర్యాప్తు కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరు దర్యాప్తు నిమిత్తం,ఈ కేసులో ఇంకా మిగిలి ఉన్న నిందితుల ఆచూకీ కోసం ఢిల్లీ,బెంగళూరులకు వెళ్ళారు. మరో రెండు,మూడు రోజుల్లో ఈ డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న మరి కొంత మంది నిందితులను అదుపులోకి పోలీసులు తీసుకోనున్నట్లు సమాచారం.ఇందులో కొన్ని పెద్ద తలకాయలు కూడ ఉన్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికి ఢిల్లీ,బెంగుళూరులకు వెళ్ళిన ప్రత్యేక బృందాలు వస్తేనే కాని ఈ కేసులో మిగిలిన నిందితులెవరు,వారి పాత్ర ఏమిటి,ఎన్నాళ్ళ నుండి ఈ విధంగా ఆర్టిసి బస్‌లలో డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. వీటిలో ఆర్టీసి బస్ డ్రైవర్లకు ఏమైనా సంబంధం ఉందా? అనే విషయాలపై కూడ పోలీసులు కూలంకుషంగా విచారించనున్నట్లు,మరో రెండు రోజుల్లో అవి తేటతెల్లమవనున్నట్లు తెలియవచ్చింది. అయితే ఆర్టీసి డ్రైవర్లకు ఇప్పటి వరకు సదరు ప్యాకెట్‌లలో ఏముందో తెలియకుండానే రవాణా చేస్తున్నట్లు తెలియవచ్చింది.అయితే ఆర్టీసి డ్రైవర్లు గతంలో లాగా ప్యాకెట్లు తీసుకెళ్లకుండా ఆర్టీసి శాఖ కొరియర్ సర్వీస్‌ను ప్రారంభించింది.

## SINGAM KUIL YELLOW MONDAY

DrawDate on:03/04/23

**DAY - SINGAM SERIES Dr No:181**

1st Prize Rs.100000/- 524632
2nd Prize Rs.7000/- 85214
3rd Prize Rs.3500/-
03957 11385 12575 15232 15886
20912 55005 55874 76843 92585
4th Prize Rs.200/-
0164 1108 2303 2717 2750 2934 3482
3570 8876 9857
5th Prize Rs.100/-
0553 1431 2694 2987 4016 4712 5473
6200 6705 6857
6th Prize Rs.50/-
0021 1837 3195 4761 6269 7453 8853
0157 1862 3209 4892 6365 7532 8983
0546 2043 3232 5024 6419 7622 9028
0854 2288 3234 5047 6437 7632 9128
0873 2304 3241 5113 6479 7684 9213
0935 2319 3247 5115 6667 7764 9339
1024 2326 3516 5230 6683 7806 9506
1171 2478 3898 5238 6760 7830 9593
1186 2539 4078 5254 6933 7859 9818
1222 2548 4157 5317 6972 8302 9867
1244 2572 4262 5358 6974 8329
1253 2702 4383 5466 7242 8401
1288 2918 4404 5583 7322 8770
1306 2982 4514 6015 7446 8832
1400 3036 4544 6177 7452 8841

**DAY - KUIL SERIES Dr No:181**

1st Prize Rs.100000/- 177529
2nd Prize Rs.7000/- 08529
3rd Prize Rs.3500/-
14649 19458 21552 22295 30271
50276 62651 71812 76612 93817
4th Prize Rs.200/-
1021 1643 3548 5060 5913 7251 7393
8234 8512 9576
5th Prize Rs.100/-
0269 0977 1063 1114 3699 5694 6078
7846 8167 8742
6th Prize Rs.50/-
0061 1805 4139 5305 6906 8198 9205
0077 1999 4267 5351 6916 8207 9228
0325 2040 4390 5450 6993 8290 9388
0336 2570 4464 5541 7262 8368 9415
0428 2571 4483 5632 7429 8521 9527
0580 2612 4518 5668 7482 8606 9624
0684 2687 4546 5713 7495 8665 9644
0688 2869 4576 5765 7509 8735 9723
0704 2992 4584 5776 7596 8861 9775
0978 3016 4631 6162 7608 9010 9981
1027 3476 4771 6259 7645 9015
1229 3546 4786 6373 7650 9017
1435 3931 4828 6445 7817 9023
1566 3993 5043 6679 7927 9082
1608 4070 5173 6742 7993 9201

## ROSA DEAR ROYAL MONDAY

DrawDate on:03/04/23

**DAY - ROSA SERIES Dr No:181**

1st Prize Rs.100000/- 182485
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
01467 26418 31624 31885 36355
68796 75984 76754 89325 92308
4th Prize Rs.200/-
0007 0487 2529 4880 5230 6726 7311
8913 9009 9054
5th Prize Rs.100/-
1043 1504 3414 3952 4382 5783 7196
7408 8194 8831
6th Prize Rs.50/-
0029 1360 3231 4599 5628 7453 9174
0180 1372 3514 4621 5999 7476 9230
0268 1738 3579 4692 6021 7605 9266
0317 1951 3599 4708 6099 7607 9446
0354 2184 3632 4845 6241 7805 9481
0424 2287 3646 4915 6404 8002 9509
0483 2358 3648 4984 6406 8161 9636
0522 2566 3685 5003 6562 8206 9700
0566 2629 3772 5077 6719 8316 9739
0579 2657 3812 5352 7010 8427 9960
0597 2714 3901 5378 7118 8571
0657 2783 3987 5408 7134 8593
0678 2970 4247 5428 7241 8720
0872 3008 4500 5469 7266 9078
1076 3124 4547 5552 7370 9089

**DAY - DEAR SERIES Dr No:181**

1st Prize Rs.100000/- 532968
2nd Prize Rs.7000/- 49878
3rd Prize Rs.3500/-
09974 15682 17998 19933 35201
48603 52890 54786 57637 93290
4th Prize Rs.200/-
1009 1446 1765 3642 5268 5945 6385
7847 8158 9524
5th Prize Rs.100/-
0392 0517 0913 2312 2843 4737 6057
6872 8727 8857
6th Prize Rs.50/-
0062 1237 2724 4019 6038 7758 9185
0239 1314 2972 4210 6130 8035 9210
0248 1461 3076 4323 6284 8057 9240
0310 1794 3272 4525 6629 8161 9448
0317 1912 3374 4692 6710 8202 9509
0587 1944 3495 4929 6782 8240 9652
0764 2093 3560 5032 6802 8290 9769
0876 2103 3651 5104 6820 8382 9860
0899 2125 3761 5107 6896 8587 9875
0970 2267 3762 5429 6956 8640 9882
0977 2341 3830 5532 7116 8720
1054 2423 3856 5584 7421 8899
1062 2522 3866 5703 7439 8936
1121 2542 3951 5846 7494 8978
1230 2614 4009 6019 7556 9098

## THANGAM VAIRAM LUCK MONDAY

DrawDate on:03/04/23

**DAY - THANGAM SERIES Dr No:181**

1st Prize Rs.100000/- 669147
2nd Prize Rs.7000/- 61386
3rd Prize Rs.3500/-
11128 14366 28323 60569 71518
72211 84288 92720 93856 94934
4th Prize Rs.200/-
0591 1675 3758 4117 5873 6286 8051
8555 9351 9405
5th Prize Rs.100/-
0228 0626 1254 2937 3145 4805 5391
6121 6134 8938
6th Prize Rs.50/-
0099 1727 3548 4852 6792 8291 9021
0405 1809 3587 5161 6927 8301 9024
0541 2065 3660 5357 7171 8303 9042
0549 2160 3775 5379 7263 8407 9377
0748 2167 3806 5590 7333 8487 9434
0959 2204 3858 5614 7534 8569 9605
1008 2435 3893 5651 7588 8663 9833
1135 2627 3966 5710 7690 8757 9910
1220 2743 4192 6078 7986 8815 9929
1263 2748 4399 6102 8172 8839 9992
1299 2853 4436 6219 8219 8867
1331 2884 4580 6254 8232 8882
1434 2895 4699 6579 8253 8944
1631 2956 4796 6648 8287 8975
1637 3075 4803 6697 8288 9010

**DAY - VAIRAM SERIES Dr No:40**

1st Prize Rs.50000/- 928973
2nd Prize Rs.7000/- 29302
3rd Prize Rs.3500/-
08363 20482 29397 42146 46073
53549 53764 65332 67519 79034
4th Prize Rs.200/-
1099 1852 2738 2762 3234 3358 6884
7709 9606 9728
5th Prize Rs.100/-
0245 0738 0816 2421 3437 4365 4519
5423 5743 6927
6th Prize Rs.50/-
0180 1853 3561 4904 6477 7482 8802
0208 2055 3853 5010 6513 7704 8956
0300 2157 3960 5378 6520 7722 9212
0350 2210 3963 5406 6546 7807 9311
0446 2213 3987 5418 6549 7909 9391
0552 2416 4017 5513 6589 7957 9492
0588 2481 4142 5518 6696 7963 9499
0641 2557 4180 5695 6738 8158 9544
0961 2760 4232 5739 6794 8297 9708
0982 2981 4398 5843 6971 8334 9981
1050 3198 4457 5910 7010 8457
1254 3233 4557 6158 7094 8515
1396 3257 4633 6242 7109 8610
1535 3370 4761 6262 7250 8677
1595 3405 4809 6433 7311 8696

## NALLANERAM MANI LUCK MONDAY

DrawDate on:03/04/23

**DAY - NALLANERAM SERIES Dr No:181**

1st Prize Rs.50000/- 236945
2nd Prize Rs.7000/- 36532
3rd Prize Rs.3500/-
11382 17165 19271 42558 46885
61144 69830 94768 96404 99170
4th Prize Rs.200/-
0606 0825 1851 2260 3144 5784 5981
9020 9674 9919
5th Prize Rs.100/-
0828 1839 3320 3419 4559 6585 7840
8676 9035 9572
6th Prize Rs.50/-
0053 1221 3307 4640 5993 7310 8596
0103 1389 3346 4727 6103 7362 8625
0206 1450 3362 4813 6173 7432 9003
0250 1524 3470 4957 6238 7439 9077
0348 1776 3496 5122 6254 7503 9083
0392 1936 3599 5296 6316 7597 9189
0588 1983 3620 5485 6463 7644 9758
0632 2125 3896 5627 6504 7645 9809
0674 2209 3961 5668 6563 7661 9874
0830 2761 4153 5723 6614 7965 9925
0883 2916 4158 5777 6652 8103
0890 2933 4182 5911 6850 8178
0932 3096 4327 5918 7062 8352
1012 3171 4388 5942 7090 8473
1170 3225 4472 5982 7106 8517

**DAY - MANI SERIES Dr No:40**

1st Prize Rs.50000/- 442387
2nd Prize Rs.7000/- 58383
3rd Prize Rs.3500/-
01485 11146 19766 34704 48485
71590 81389 85075 85139 99283
4th Prize Rs.200/-
0344 2717 2860 3381 4826 5932 7080
7102 8321 9869
5th Prize Rs.100/-
0436 1286 3205 3950 4754 4783 5033
5204 5874 9518
6th Prize Rs.50/-
0222 2127 3270 4546 7003 8236 9455
0654 2188 3286 5142 7227 8285 9528
0682 2347 3303 5602 7321 8472 9549
0811 2361 3392 5677 7419 8478 9559
0939 2422 3431 5706 7447 8626 9579
0969 2554 3559 5812 7530 8769 9627
1090 2631 3694 6058 7539 8949 9679
1347 2678 3739 6189 7698 9089 9683
1469 2753 3784 6602 7699 9117 9698
1537 2760 3936 6650 7920 9130 9806
1578 2984 4067 6734 7949 9135
1713 3006 4277 6794 8030 9183
1743 3041 4434 6865 8055 9223
1817 3060 4485 6875 8065 9394
1974 3177 4523 6973 8232 9409

## KUMARAN VISHNU SUN MONDAY

DrawDate on:03/04/23

**DAY - KUMARAN SERIES Dr No:181**

1st Prize Rs.50000/- 536123
2nd Prize Rs.7000/- 66742
3rd Prize Rs.3500/-
15958 19208 23957 27480 48388
48966 54670 60929 70442 85864
4th Prize Rs.200/-
0771 3751 3777 4799 6008 6058 6362
6819 7268 9235
5th Prize Rs.100/-
0325 0551 1199 2257 4814 4957 5619
7599 8381 8668
6th Prize Rs.50/-
0041 1268 2602 3903 5311 7342 9184
0194 1474 2614 3906 5569 7448 9201
0383 1539 2669 4023 5594 7667 9449
0423 1571 2703 4077 5809 7714 9555
0493 1575 2756 4294 5830 7794 9815
0494 1675 2779 4424 5882 7884 9819
0678 1679 2802 4553 5970 8067 9854
0741 1727 2827 4569 6113 8114 9888
0773 2064 2869 4642 6120 8146 9947
0827 2122 3232 4805 6192 8186 9978
0893 2345 3251 4807 6459 8198
1018 2376 3527 4813 6992 8330
1111 2394 3574 5134 7070 8846
1262 2469 3649 5164 7108 9045
1267 2475 3704 5195 7213 9048

**DAY - VISHNU SERIES Dr No:181**

1st Prize Rs.50000/- 334472
2nd Prize Rs.7000/- 48786
3rd Prize Rs.3500/-
06086 12027 21728 23297 26540
42268 51584 53504 88377 94508
4th Prize Rs.200/-
0232 3513 3590 4853 6390 7584 7585
8650 8965 9532
5th Prize Rs.100/-
2052 3353 3579 6334 6713 6920 7614
8792 9165 9588
6th Prize Rs.50/-
0035 1652 3423 4543 5465 7421 8868
0386 1926 3495 4591 5556 7453 9036
0396 2111 3517 4629 5598 7592 9081
0424 2453 3561 4661 6077 7795 9310
0490 2557 3704 4688 6101 7797 9325
0567 2595 3791 4825 6179 7859 9612
0690 2743 3818 4867 6562 7895 9690
0705 2818 3921 4914 6749 7974 9693
0823 2827 3992 4924 6794 8003 9833
0995 2892 4020 5068 6812 8037 9877
1015 2970 4066 5096 6930 8266
1098 2996 4119 5186 7050 8649
1168 3215 4262 5194 7334 8734
1235 3357 4396 5209 7345 8749
1258 3418 4408 5458 7355 8850

## SWARNALAXMI LION PEARL MONDAY

DrawDate on:03/04/23

**DAY - SWARNALAXMI SERIES Dr No:181**

1st Prize Rs.50000/- 929969
2nd Prize Rs.7000/- 53545
3rd Prize Rs.3500/-
19573 24784 35682 47952 54920
62413 74031 84538 85634 94536
4th Prize Rs.200/-
0304 2373 3401 4257 4670 7707 8277
8792 8812 9308
5th Prize Rs.100/-
0076 1424 2985 4079 4335 4469 4755
7356 7845 9551
6th Prize Rs.50/-
0217 1665 2895 4735 6037 7974 8809
0397 1684 2917 4804 6254 8103 8953
0427 1732 3293 4897 6420 8169 9095
0439 1792 3423 4956 6532 8232 9523
0699 1836 3428 5062 6727 8259 9688
0710 2205 3439 5137 6847 8334 9695
0974 2244 3466 5141 6956 8416 9745
1156 2257 3625 5190 7019 8425 9814
1420 2319 3751 5314 7268 8473 9838
1429 2421 4026 5383 7502 8479 9959
1437 2541 4039 5387 7647 8500
1442 2572 4078 5513 7660 8541
1579 2577 4302 5800 7673 8591
1580 2631 4532 5810 7798 8627
1623 2670 4539 5900 7911 8647

**DAY - LION SERIES Dr No:40**

1st Prize Rs.50000/- 139674
2nd Prize Rs.7000/- 96185
3rd Prize Rs.3500/-
15997 24967 34892 45834 57953
58989 64796 74584 89654 93278
4th Prize Rs.200/-
1549 1684 3300 5314 5447 7299 7499
7540 8405 8721
5th Prize Rs.100/-
1735 2093 2803 4986 5923 7400 8022
8454 9456 9522
6th Prize Rs.50/-
0072 1712 3387 5061 5933 7440 8840
0388 1740 3460 5065 5959 7486 8912
0451 1777 3499 5080 5996 7634 8957
0622 1993 3679 5174 6129 7754 9230
0655 2023 3711 5308 6184 7891 9233
0696 2239 3847 5321 6278 7899 9346
0755 2256 3893 5431 6320 7902 9366
1136 2652 3953 5485 6568 7982 9397
1225 2859 3955 5507 6610 8227 9398
1226 2987 4298 5519 6786 8232 9794
1328 3062 4507 5525 6811 8432
1348 3123 4508 5702 6844 8475
1466 3341 4546 5819 6973 8505
1477 3377 4618 5918 7162 8792
1494 3378 4735 5932 7328 8820

# 5న ఉద్యమం భవిష్యత్ కార్యాచరణ

## అమరావతి జెఎసి నేతలు బొప్పరాజు, వలిశెట్టి

**సచివాలయం. ఏప్రిల్ 3. ప్రభాతవార్త:** ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యధోరణి వల్లనే ఉద్యమం కొనసాగుతుందని ఏపిజెఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప ్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. సోమవారం ఏపిజెఏసి అమరావతి నాయకుల ఆధ్వర్యంలో శాఖధిపతుల కార్యాలయాలు, కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్‌లు, జిల్లా పరిషత్, పిఆర్ మరియు ఆర్‌డబ్ల్యు ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు, ఆగ్రికల్చర్, హార్టికల్చర్, మార్కెటింగ్ కమిషనర్ కార్యాలయాలు, ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కమిషనర్ ఆఫీసులను సందర్శించి ఉద్యోగులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర మరియు ప్రభుత్వం హామి ఇచ్చిన హామీలపై ఎలాంటి స్పష్టత లేనందున ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న ఉద్యోగుల అం దరి మద్దతుతో భవిష్యత్ ఉద్యమ కారా ్యచరణను ప్రకటిస్తామన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన వేల కోట్ల బకాయిలు, సిపియస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగుల జీతాల పెంపుదల, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుపై ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎటువంటి స్పష్టత లేనందున ఉద్యోగుల మద్దతుతో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ షెడ్యుల్‌ను ఏప్రిల్ 5న జరుగబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రకటిస్తామన్నారు.

# అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

## ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం నంద్యాల-ఒంగోలు రహదారిలోని గొట ్లగట్టు వద్ద అదుపు తపి కారు చెట్టును ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. గిద్దలూరు నుంచి కారులో ఒంగోలు వెళ్తుండగామార్గమధ్యంలోని గొట్లగట్టు సమీపంలో కారు అదుపు తప్పి పక్కన ఉన్న తాటిచెట్టును బలంగాఢీకొంది. ఈప్రమాదంలో కారులో ఉన్న ఎస్‌కే యూసఫ్(38), తక్కెళ్లపాటి శ్రీనివాస్ (50), బెజవాడ వెంకటేశ్వర్లు(53) అక్కడికక్కడే మృతిచెందారు. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. మృతులు అందరూ ఒంగోలుకు చెందిన వారే. వీరు ముగ్గురు కలిసి కారులో ఉదయం ఒంగోలు నుండి గిద్దలూరు వెళ్లి తిరిగి ఒంగోలు వస్తుండగా గొట్లగట్టు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సంఘటన తెలుసుకున్న పొదిలి సీఐ రాఘవేంద్ర, కొనకనమిట్ల ఎస్సై కే.దీపిక సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను ఆరాతీశారు. రాఘవేంద్రఆధ్వర్యంలో కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు

# బలమైన చట్టం తెస్తాం

≫ మాట్లాడుతూ.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ మద్యం నిషేదాన్ని దశల వారీగా అమలు చేస్తామని చెప్పి విషయం కంటే ప్రమాద కరమైన మందును తయారు చేసి అమ్ముతున్నాడు. మద్యం అమ్మకాలను ఆదాయంగా చూపించి 25 వేలకోట్లు అప్పు తెచ్చాడని ఆయన విమర్శించారు. దిశ చట్టం పేరుతో పోలీస్‌స్టేషన్లుప్రారంభించారే కానీ ఒక్క కేసులో కూడా నింధితులకు శిక్ష పడలేదన్నారు. ఆరు వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇచ్చే జాకీ పరిశ్రమ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి 15కోట్లు డిమాండ్ చేయడం వల్ల పక్క రాష్ట్రానికి తరలి పోయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెత్త పరిపాలన కారణంగా ఏపి ఇమేజ్ దెబ్బతినింది. రాప్తాడుకు జాకీ లాంటి మరో పెద్ద సంస్థను తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాప్తాడు, ధర్మవరంలో జరిగిన భూ కబ్జాలపై ప్రత్యేక సిట్ వేసి దర్యాప్తు చేస్తామని ఆయన విమర్శించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్ అని, మహిళల స్వయం ఉపాధికి డ్వాక్రా ఏర్పాటు చేసింది చంద్రబాబునాయుడని ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి పన్నులు తగ్గిస్తామని, ఫైన్లు, వేదింపులు లేకుండా చేస్తామని ఆయన వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హిజ్రాలకు మళ్లీ పెన్షన్ వచ్చేటట్లు చూస్తామని ఆయన వెల్లడించారు.

**పోరాడితే.. కేసులు పెట్టి వేదించారు : మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జాకీ సంస్థ కోసం పోరాడిన మహిళలపై కేసులు పెట్టి వేదించారని మహిళలని చూడకుండా అర్థరాత్రి పోలీస్‌స్టేషన్‌లో పెట్టారని, ఆమె విమర్శించారు. రాప్తాడులో వైఎస్సార్సీ ఎమ్మెల్యే కనుసన్నల్లో పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారన్నారు. కొంత మంది ఎస్సైలు, సీఐలు ఎమ్మెల్యేల తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత వెల్లడించారు.

## వారం - వర్జ్యం

**4-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
త్రయోదశి ఉ.07-36; పుబ్బ ఉ.09-21
వర్జ్యం సా.05-04 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** వృత్తి వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఆత్మీయులను కలుసుకుంటారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య విజయం లభిస్తుంది.

**తుల:** అధికారులతో మాట్లాడేటప్పుడు ఓర్పు అవసరం. వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన లాభం.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించడంలో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే అవకాశం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** స్త్రీల వల్ల ఇబ్బందులుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## భక్తి భావంతో వచ్చే వారిని
# మోసం చేయడం సరికాదు!

**సిఐ అంజూయాదవ్**

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తిభావంతో వచ్చే భక్తుల్ని మోసం చేయటం తప్పుదారి పట్టించటమే వ్యాపారమా?అని శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూ యాదవ్ కొందరు వ్యాపారులను నిలదీసారు. తిరుపతిజిల్లా ఎస్‌పికి కొందరు భక్తులు శ్రీకాళహస్తిలో జరుగుతున్న వ్యాపారుల నిలువు దోపిడికి సంబంధించి వీడియోల ద్వారా ఫిర్యాదు చేసారు.దాంతో ఆయన స్థానిక పోలీసుల పై శివమెత్తారు.దాంతో సోమవారం ఉదయం సిఐ అంజూ యాదవ్ తన సిబ్బందితో వ్యాపారులకు తమ విశ్వరూపం చూపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని తేరువీధి,సన్నిధివీధి పరిసరాల్లో కొందరు భక్తులకు వ్యాపారులు మభ్యపెట్టి వారి మనోభావాలతో వ్యాపారం చేయటం పరిపాటిగా మారింది.


తేరువీధిలోని వినాయక ఆలయం వద్ద రోడ్డు మీద నేతి దీపాలని వెలిగిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తిలో ఏం జరుగుతుందంటే:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి దూర ప్రాంతాల నుంచి ప్రతి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల్ని లాడ్జిల యజమానులు ఓ విధంగాదోపిడికి గురి చేస్తుండగా వ్యాపారులు మరో విధంగా దోచుకుంటున్నారు.ఈ నేపధ్యంలో భక్తులకు కొందరు బిల్వపత్రమంటూ మారెడు దళాలను ముట్టజెబుతున్నారు.ఇక సన్నిధివీధిలోని రామమందిరం వద్ద కొందరు వ్యాపారులు భక్తుల సమస్యలతో వ్యాపారం చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఈనేపథ్యంలో సన్నిధివీధిలోని రామమందిరం వద్ద ఓ బ్యాచ్ ఇక్కడ పసుపు దారాలు కట్టాలని దీపాల వెలిగించిన తరువాతనే రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకోవాలని నమ్మబలుకుతూ భక్తులను మోసం చేస్తున్నారు. అంతేకాక పసుపు దారాలను తలపై పెట్టి స్వర్ణముఃఖి నది నీటిలో మునిగితే ఆ దారాలు వీడిపోతేనే మీ దోషాలు నివృత్తి అయినట్లు అని మభ్యపెడుతూ వారి నుంచి సొమ్ములు గుంజుకుంటున్నారని ఫిర్యాదులు అందాయి. అంతేకాక తేరువీదిలోని ఓ వినాయక ఆలయం వద్ద, బిక్షాల గాలిగోపురం సమీపంలోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద రాత్రి 2గంటల నుంచి నేతి దీపాలని భక్తులు వెలిగించిన తరువాతనే ఆలయంలో ప్రవేశించాలని మభ్యపెట్టి వారి నుంచి వందలకు వందలు దోచుకుంటున్నారనే ఫిర్యాదులతో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి స్పందించారు.ఈ మేరకు స్థానిక పోలీసులకు సూచనలిచ్చారు.

పనికి మాలిన ఆకుల విక్రయాలెందుకు?
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు ఆలయంలో పూజా సామగ్రి అంతా ఇచ్చినపుడు బయట ఎందుకు ఆకులు అలుములు అమ్మటానికి అనుమతిస్తున్నారని ఎస్‌పి స్థానిక పోలీసులను ప్రశ్నించినట్లు సమాచారం.దాంతో సిఐ అంజూ యాదవ్, వారి సిబ్బంది సోమవారం ఉదయం నుంచి ఈ ప్రాంతాల్లో ఆకస్మిక తనిః చేసి వ్యాపారులను అదుపులో తీసుకున్నారు.వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళి బాగా చైతన్యం చేసారు. వారి నుంచి ఇకమీదట ఇలాంటి పూజలకు పనికి రాని వస్తువుల్ని విక్రయించమంటూ రాతమూలకంగా తీసుకున్నారు.

ఇక క్రమంగా దాడులే: న్యాయపరిధిలో చర్యలే: సిఐ
ఈ సంఘటనలకు సంబంధించి సిఐ అంజూ యాదవ్‌ను వివరణ కోరగా ఇక్కడకు వేసవి కాలంలో వేలాది మంది భక్తులు వస్తుంటారని అయితే వారు మోసాలకు గురై శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలకు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న వ్యాపారుల వల్ల నష్ట పోరాదనే భావంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి సారి సోమవారం వారికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. వారు రాతమూలకంగా భకక్తులను మోసం చేయమంటూ తమకు రాసిచ్చారని ఎవరైతే రాసిచ్చారో వారు గీతదాటితో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరణిచ్చారు. ఎవరైనా సరే న్యాయసమ్మతంగా వ్యాపారాలు చేసుకోవచ్చుకానీ భక్తుల మనోభావాలతో ఆటలాడితే శిక్షలు తప్పవన్నారు.

# వైభవంగా ఆరంభమైన వసంతోత్సవాలు

## -నేడు స్వర్ణరథం



**తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఎండవేడి నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఉపశమనం కల్పించడానికి మూడురోజులు నిర్వహించే వసంతోత్సవాలు సోమవారం మధ్యాహ్నం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయానికి పడమరవైపు వున్న వసంతోత్సవమండపంలో తొలిరోజు సోమవారం మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామిరికి స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖప్రక్షాళన, ధూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో స్నపనం నిర్వహించారు. వీటిలో శంఖదార,చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖానసాగమోక్తంగా అర్చకులు నిర్వహించారు. తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు ,దివ్యప్రబంధం లోని అభిషేక సమయంలో అనుసంధానం చేసి పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కోరకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామిఅమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత మలయప్పస్వామి,అమ్మవార్లు సాయంత్రం వసంతమండపం నుండి ఆలయమాఢవీధుల్లో ఆలయం లోపలకు చేరుకున్నారు. ఈవేదులకోసం వసంతమండపాన్ని పలురకాల పుష్పాలతో, మొక్కలతో, జంతువుల ప్రతిమలతో ఆకర్షణీయంగా రూపొందించారు. పలు రకాల పండ్లు అలంకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఒ అల్లం సురేంద్ర, అర్చకులు,గృహస్థభక్తులు పాల్గొన్నారు.

**-నేడు స్వర్ణరథం:** వసంతోత్సవాల్లో రెండవరోజు ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగడం పరిపాటి. మంగళవారం ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు ఊరేగుతారు.

## గన్‌లైసెన్సులపై అసత్య ప్రచారం చేస్తే చర్యలు

### జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బురాజన్ వెల్లడి

**కడప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** జిల్లాలో గన్ లైసెన్సులపై అవాస్తవాలు, అసత్య ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కె.కె.ఎన్. అన్బురాజన్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు జిల్లాలో 117 లైసెన్సులు మంజూరు చేయగా 2019 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు 159 లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 70 శాతం లైసెన్సులు ఏ.టి.ఎం.ల క్యాష్ లోడింగ్‌కు ఇండస్ట్రియల్ సెక్యూరిటీ, బ్యాంకుల భద్రతలో భాగంగా ట్రైన్డ్ సెక్యూరిటీ గార్డ్సకు ఇచ్చినవేనని జిల్లా ఎస్పీ తెలిపారు. గత పదేళ్లలో మొత్తం 276 లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై లీగల్ ఒపినియన్ తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కె.కె.ఎస్. అన్బురాజన్ హెచ్చరించారు.

## తనపై చేసిన ఆరోపణలు 24 గంటల్లోగా నిరూపించాలి

### లోకేష్‌ను సవాల్ చేసిన ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై ధర్మవరం వైకాం గ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విజయవాడలో లోకేష్ ఇంటి సమీపంలో కరకట్టపై సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.నారాలోకేష్ సత్యసాయి జిల్లాలో పాదయాత్ర సందర్భంగా కేతిరెడ్డిపై పలు ఆరోపణలు చేసారు.ఆయన యూట్యూబ్ ద్వారా గుడ్‌మార్నింగ్ కార్యక్రమాలతో గొప్పలకు పోతుంటారన్నారు. అయితే పలు భూదందాలు, ఇసుక అక్రమ రవాణాలు,అవినీతి కార్యక్రమాలకు కేతిరెడ్డి పాల్పడుతున్నారన్నారు.ఈ ఆరోపణలకు ఘాటుగా స్పందించిన కేతిరెడ్డి కరకట్టపై నుంచి లోకేష్‌పై ధ్వజమెత్తారు.24గంటల్లో నారా లోకేష్‌కు దమ్ముంటే తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ చేసారు.అలా చేస్తే తాను ఎంఎల్‌ఎ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఒక వేళ ఆరోపణలు నిరూపించలేకపోతే లోకేష్ పాదయాత్ర వదిలేసి వెళ్ళిపోతాడా? అని ప్రశ్నించారు, చంద్రబాబు,లోకేష్‌ల మాదిరిగా తనది అక్రమ నివాసం కాదన్నారు.రైతుల వద్ద నుంచి భూమి కొనుగోలు చేసి ఇళ్ళు నిర్మించురకునా న్నన్నారు.చంద్రబాబు మాదిరిగా నేను ఎవర్నీ బెదిరించలేదన్నారు.నా నివాసానికి అన్ని రాలు అనుమతులు చూపిస్తా, ఒంద్రబాబుది అక్రమ నివాసం కాదా?,వారింటికి సంబంధించి చంద్రబాబు, లోకేష్‌ల నివాసానికి డాక్యుమెంట్లు చూపిస్తారా !.ఇసుక లారీలు బెంగుళూరు వెళ్ళాయని నిరూపించండని సవాల్ చేసారు. లోకేష్‌కు దమ్ముంటే తన ఇంటికి వసే అన్ని ఆధారాలు చూపిస్తానన్నారు. లోకేష్‌వి, చంద్ర బాబువి ఆడవాళ్ళను అడ్డంపెట్టి రాజకీయాలు చేసే బతుకులన్నారు.పులకేసీ లోకేష్‌కి అందర్ని తిట్టి తిట్టించుకోవడం అలవాటైందన్నారు.తమ నాయ కుడి టార్గెట్ 175కి 175 అసెంబ్లీ సీట్లు సాధిస్తామన్నారు.

## నైవేద్య అన్నప్రసాదాలు

## సామాన్యభక్తులకు అందేదెప్పుడో!?



**తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు....కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి భక్తవల్లభుడే కాదు...అలంకారప్రియుడేననడం పొరబాటే. దేవదేవుడు భోజనప్రియుడుగా కూడా కోట్లాదిమంది భక్తులు విశ్వాసంతో కొలుస్తుంటారు. అందుకే ప్రతి శనివారం ఇప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో హిందు భక్తులు ఒంటిపొద్దు ఉండి మధ్యాహ్నం స్వామివారికి తళిగలు వేసి పూజ చేసి , ఆ తరువాత ఈ ప్రసాదాన్ని స్వీకరించడం అనాదిగా ఆచారంగా ఉంది. అంతేగాక ఏడాదిలో తమిళపెరటాసి మాసంలో ఐదు శనివారాలు ప్రత్యేకంగా పలురకాల పిండివంటలు చేసి ఏడుకొండలవానికి భక్తులు నివేదించి ఆ తరువాత స్వీకరిస్తారు. అలాంటిది తిరుమలదేవునికి ప్రతిరోజూ మూడుపూటలా ఎన్నోరకాల అన్నప్రసాదాలు రుచిగా శుచిగా అర్చకులు, పరిచారకులు తయారుచేసి భగవంతునికి సమర్పిస్తున్నారు. ఆ తరువాత ఈ ప్రసాదాలను స్వామివారి దర్శనానంతరం భక్తులకు పంపిణీ చేస్తారు. ప్రస్తుతం తిరుమలతిరుపతి దేవస్థానం రసాయనాలు వాడని, ఎరువులు వాడని గోఆధారిత ప్రకృతి సిద్ధంగా వ్యవసాయంతో పండించిన ఆహార పంటలతో ఉత్పత్తిచేసిన 12రకాల పదార్థాలను సేకరించి నైవేద్యం తయారుచేస్తున్నారు. వేంకటేశ్వరునికి నిత్యనైవేద్య సమర్పణ కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. ఆలయంలోపల కట్టెల పొయ్యి మీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారు చేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్ధోజనం, మిరియాల పొంగలి, చిన్నలడ్డులను అంది స్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ,దోస,జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్ధన్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది.ఈ అన్నప్రసాదాల్లో పులిహోర, చక్కెరపొంగలి, నెయ్యిపొంగలి,దోసలు తప్ప మరేవీ సామాన్యభక్తులకు అందించరు. తెల్లవారు జామున సుప్రభాతసేవనుంచి సర్వదర్శనం భక్తులకు చిన్నలడ్డూలు మాత్రమే అందిస్తారు. ఉదయం విఐపి బ్రేక్‌కు ముందు నైవేద్యసమర్పణ చేసిన అన్నప్రసాదాలను కూడా విఐపి భక్తులకే పంపిణీకి సరిపోతుందనేది టిటిడి వర్గాల సమాచారం. ఈ అన్నప్రసాదాలు చాలావరకు సామాన్య భక్తులకు అందడంలేదనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భగవంతునికి సమర్పించే ప్రసాదాలను ఎంతో భక్తి విశ్వాసాలతో వచ్చి మొక్కులు తీర్చుకుంటున్న సామాన్యభక్తులకు అందిస్తే ఎంతో పరమానందం చెందుతారు.

## బాలల హక్కుల పరిరక్షణా చర్యలు భేష్

### నేషనల్ ఛైల్డ్ రైట్స్ సంస్థ సభ్యులు డాక్టర్ ఆనంద్

**విజయనగరం, ఏప్రిల్3 (ప్రభాత వార్త) :** జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలు అభినందనీయమని, నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సభ్యులు డాక్టర్ ఆర్.జి.ఆనంద్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించి, జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి పెట్టామని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. బాల్యవివాహాలకు సిద్ధపడిన తల్లితండ్రులకు అవగాహన కల్పించి, వాటిని ఆపివేయిస్తున్నామన్నారు. ముఖ్యంగా బాలికా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, బాలురతో సమానంగా బాలికలు కూడా డిగ్రీ లేదా ఇతర ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వన్‌స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతోందని, చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని కలెక్టర్ అన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని వివరించారు. జిల్లాలో చేపట్టిన చర్యల పట్ల ఎన్‌సిపిసిఆర్ సభ్యులు ఆనంద్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణా సంస్థ ఛైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా ఛైర్మన్ హిమబిందు, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, సిపిఓ పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నిలయం, పరిశ్రమలకు ఆలవాలం

# దివ్యక్షేత్రం కీర్తి మహోన్నతం

### - శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెయస్ రామారావు

**- ప్రభాతవార్తతో ప్రత్యేక ఇంటర్వూ**

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని మరో మహోన్నత దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి అని ఆర్‌డిఓ కెయస్.రామారావు అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తిలో ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటు చేసి ఏడాది అయిన సందర్భంగా ఆయన్ను కలసిన ప్రభాతవార్త బృందంతో ఆయన దివ్యక్షేత్రంకు సంబంధించి మాట్లాడారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ రెండవ ఆర్డీవోగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమలదివ్యక్షేత్రం తరువాత అంతటి ప్రాధాన్యత కల్గిన ఆధ్మాత్మిక నిలయం శ్రీకాళహస్తి అన్నారు. ఇక్కడ పని చేయటం ఓ పూర్వజన్మసుకృతం, మధురానుభూతి అన్నారు.ఇక్కడ ఎన్నో ప్రపంచ,చారిత్రత్మకత కల్గిన ఆధ్యాత్మిక నిలయాలు వెలసి ఉన్నాయని పరిశ్రమలకు నెలవగా మారాయని, ఉన్నత చదువుల కొవెలగా ఉందన్నారు. ఇక్కడ జన్మించిన వారు ధన్యులన్నారు.ఆయనతో సాగిన ఇంటర్వ్యూ ఇలా ఉంది.

**ప్రభాతవార్త:-** ఈ దివ్యక్షేత్రంలో పని చేయటం మీకు ఏమనిపిస్తుంది?

**ఆర్‌డిఓ :-** ఏమని చెప్పాలి.మానవునికి గాలి ఎంత అవసరమో ఆ గాలి రూపంలో పరమేశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రంలో పని చేయటం పూర్వ జన్మ సుకృతం. నిత్యం పరమేశ్వరుని పాదాల చెంత ఉండటం ఓ తీయని అనుభూతిని కల్గిస్తుంది.

**ప్రభాతవార్త:-** ఇక్కడి భూసమస్యలను గుర్తించారా? పరిష్కారానికి మార్గమేది?

**ఆర్‌డిఓ:-** ఏ ప్రాంతంలో అయినా భూ సమస్యలు అనేది సాధారణం. అయితే ఈ డివిజన్‌లో భూ సమస్యలు అత్యధికంగానే ఉన్నాయి. ముఖ్యంగా ఆస్తి తగాదాలు అదికంగా ఉన్నాయి. భాగపరిష్కారాలు కాని ఆస్తులు.అన్నదమ్ముల మధ్య గొడవలు అత్యధికంగా ఉన్నాయి. ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటు సందర్భంగా తిరుపతి నుంచి 400 కేసులు బదిలి చేసారు. అయితే భూ సమస్యల పరిష్కారానికి తాను ప్రతి శనివారం వివాదాల పరిష్కారానికి కోర్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ చట్టంపై ప్రజలకు వివాదాస్పదులకు అవగాహన కల్పిస్తున్నాము.ఇక ఈ ప్రాంతంలో డూప్లికేట్ బదలాయింపులు అధికంగా ఉన్నాయి. వాటిని గుర్తించి పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నాము.

**ప్రభాతవార్త:-** రాజీవ్‌నగర్‌లో అనర్హులకుఇచ్చిన పట్టాలపై మీ అభిప్రాయం ఏమిటి.?

**ఆర్‌డిఓ:-** రాజీవ్‌నగర్ సమస్యలకు సంబందించి తనకు సమాచారం లేదు. అయితే ఇక్కడ వివాదం ఏమిటో తమ రెవెన్యూ అధికారులతో కలసి చర్చిస్తాము. ఏళ్ళ తరబడి రద్దు చేసిన పట్టాల పరిస్థితి ఏమిటో తెలుసు కుంటాను. ఎందుకు రద్దు చేయలేదో విచారించి చర్యలు తీసుకుంటాము.

**ప్రభాతవార్త :-** దేవస్థానం అమలు చేయాల్సిన మాస్టర్‌ప్లాన్ పరిస్థితిఏమిటి?

**ఆర్‌డిఓ:-** మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి ఒక్క బాధితుని సమస్య చోటు చేసుకుంది. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫైల్‌ను దేవస్థానంను కోరాను. దానిని పరిశీలించి చర్చల ద్వారా పరిష్కారమా? చర్యల ద్వారా పరిష్కారమా? అనేది నిర్ణయిస్తాం.

**ప్రభాతవార్త:-** మీ కార్యాలయం సమస్య ఏమిటి?వచ్చిన కక్షిదారుడు కూర్చొందుకు కనీసం కుర్చిల్లేవు?

**ఆర్‌డిఓ:** శ్రీకాళహస్తికి ప్రతిష్టాత్మకంగా ఆర్‌డిఓ కార్యాలయం గత ఏడాది వచ్చింది.అయితే ఇక్కడ కార్యాలయం సమస్య ఉంది. అయితే తాను గతంలో కళ్యాణ దుర్గంలో ఆర్‌డిఓ కార్యాలయానికి కృషి చేసాము.అయితే ఇక్కడ కూడా ఏర్పాటుకు పరిశీలిసున్నాము. ముఖ్యంగా తొట్టంబేడు మండల కేంద్రం, కాసాతోటల్లో పరిశీలించాము. సొంత ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన చేస్తున్నాము. తప్పక త్వరలోనే సొంత భవనాల నిర్మాణం చేపడతాము.


శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు

**ప్రభాతవార్త:-** కొత్త పరిశ్రమలు ఏమైనా వస్తాయా? భూములు కేటాయించారా?

**ఆర్‌డిఓ:-** శ్రీకాళహస్తి డివిజన్ భౌగోళికంగా, ఆధ్మాత్మికంగా పారిశ్రామికంగా, విద్యాపరంగా, సామాజిక పరంగా ఎంతో ప్రగతి సాధిస్తుంది. ఈ డివిజన్‌లో విమానాశ్రయం ఓ పట్టని గోడ.
ఇక చుట్టుపక్కల పరిశ్రమలు ఉపాధికల్పనకు నిలయం. ఈ ఆధ్మాత్మిక నిలయంలో గుడిమల్లం, నారాయణవనంలో వెంకటేశ్వరస్వామి ఆలయం, సురుటుపల్లిలో శయన శివుడు, శ్రీకాళహస్తిలో వాయులింగేశ్వరుడు, గుడిమల్లంలో పరశురామేశ్వరుడు, తొండమాన్‌పురంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, బొక్కసం పాలెంలో కొదండరామస్వామి, ఊరందూరులో నీలకంఠేశ్వరస్వామి ఆలయాలు వెలసి భక్తుల కొంగు బంగారంగా సాగుతుంది. ఇక పారిశ్రామిక కారిడార్‌గా ఇప్పటికే ఎన్నో అనుమతులు ఇచ్చాం. రెండు ఆశ్రమాలు వెలసి ఆధ్యాత్మిక సేవలందిస్తున్నాయి. ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మ సుకృతం.



## నవనీత కృష్ణ అలంకారంలో కోదండరాముని దర్శనం

**ఒంటిమిట్ట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో బాగంగా నాలుగవరోజు సోమవారం ఉదయ ం నవనీత కృష్ణాలంకారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీదుల్లో భక్తులకుముగ్ధమనోహరంగాధర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంట ల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభ జనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిసు ండగా మంగళవా యిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడుగడుగునా కర్పూర హారతులు సమర్పించిస్వామివారిని దర్శించు కున్నారు. పురాణాల ప్రాకారం కృష్ణుడు వెన్నదొంగ రేపల్లిలో బాలకృష్ణుడు,యశోదమ్మ ఇంట్లోనే గా క అందరిఇళ్ళలోని వెళ్ళి వెన్న ఆరగించేవారు. ఈ చిన్ని కృష్టుడు లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండ తో భక్తులకు దర్శనంమిచ్చారు. ఉదయ ం 7గంటలనుండి12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పేరుగు, తేనె, చందనం తో స్వామి ఆమ్మవార్లకు ఆభిషేకం చేశారు. సాయం త్రం 5గంటలనుండి 6 గంటలవరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు,ప్రత్కేక ఆదికారి విజయలక్ష్మి, ఏఈఓ గోపాలరావు, వెంకటేశ్వయ్య,


ఏఇ ని పట్టుకున్నా ఏసిబి అధికారులు

## ఎసిబి వలకు చిక్కిన విద్యుత్ శాఖ ఎఇ

**ఆత్మకూరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఆత్మకూరు విద్యుత్ ఆఫీస్ లో పట్టుబడిన పాములపాడు విద్యుత్‌శాఖ ఏఇ వేణుగోపాలరాజు పాములపాడు మండలం బానకచర్ల గ్రామానికి చెందిన భాలీశ్వర్ మరియు యం. వెంకటరాముడు అనే రైతులు పంటపొలానికి కొత్తగా విద్యుత్ కనెక్షన్ అడగగా పాములపాడు విద్యుత్‌శాఖ ఏఇ వేణుగోపాలరాజు 70 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా మొదట 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగినది.మిగిలిన 50 వేల రూపాయలు లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక ఏసిబి అధికారులకు పిర్యాదు చేయగా ఏసిబి డిఎస్‌పి అధికారి నారాయణస్వామి ఆద్వర్యంలో అధికారులు కేసు నమోదు చేసుకొని సోమవారం దాడికి దిగగా లంచం డబ్బులు భాలీశ్వరయ్య తీసుకొనిపోగా ఏఇకి మధ్యవర్తిగా ఉన్నా జంబులయ్య కు ఇవ్వమని చెప్పగా డబ్బులు ఇస్తుండగా విజులెన్స్ అధికారులకు చిక్కడం జరిగినది. పాములపాడు విద్యుత్‌శాఖ ఏఇ వేణుగోపాలరాజు పై మరియు జంభులయ్య పై కేసు నమోదు చేయడం జరిగినది. తదనంతరం విజులెన్స్ అధికారులు మాట్లాడుతు ఏ ప్రభుత్వ అధికారి వల్ల గాని ఎవ్వరి వలన గాని మీకు సమస్య వస్తే 14400 టోల్‌ప్రి నెంబర్ కు కాల్ చేసి మీ యొక్క పిర్యాదును నమోదు చేసుకోవచ్చని చెప్పడం జరిగినది.

## ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం - విద్యార్థుల పాలిట శాపం

# పదోతరగతి తెలుగు పరీక్షకు బదులు హిందీ, ఉర్దూ ప్రశ్న పత్రాలు


రాజవొమ్మంగి పరీక్షాకేంద్రం వద్ద విద్యార్థిని

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వల్ల ఇద్దరు పదోతరగతి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో సోమవారం జరిగిన పదోతరగతి తెలుగు పరీక్షకు బదులు హిందీ, ఉర్దూ ప్రశ్న పత్రాలు రావడంతో ఇద్దరు విద్యార్థులు కంగుతున్నారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులయిన నాగులపల్లి అంజిబాబు అదే స్కూల్ పరీక్షాకేంద్రంలో తెలుగుకు బదులు ఉర్దూ రావడంతో జిల్లా విద్యాధికారికి సమాచారం తెలిపి విద్యార్థి నుండి లెటరు తీసుకుని తెలుగు పరీక్షను వ్రాయించారు. ఇదే గ్రామంలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రంలో మజ్జి నూకరత్నం అనే విద్యార్థినికి తెలుగుకు బదులు హిందీ ప్రశ్నపత్రం వచ్చింది. పరీక్ష వ్రాసి ఆవిద్యార్థిని అయోమయంలో పడింది. ఈవిషయంపై చీఫ్ సూపరిండెంట్ యం.శ్రీనివాస్‌ను వివరణ కోరగా విద్యార్థి నుండి లెటరు తీసుకుని పరీక్ష వ్రాయించినప్పటికీ ఫలితం విత్‌హెల్డ్‌లో ఉంటుందన్నారు. ఈవిషయంపై అల్లూరి జిల్లా విద్యాధికారి సలీమ్ బాషాను ఫోన్‌లో వివరణ కోరగా విద్యార్థి నామినల్ రోల్ అప్లై సమయంలో సంబందిత ప్రధానోపాధ్యాయులు తనిఖీ చేసి ఆన్‌లైన్‌లో జిల్లాకు పంపాలన్నారు. రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తప్పిదమే అన్నారు. విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును ఫోన్‌లో వివరణ కోరగా ఎక్కువ మంది విద్యార్థులు వల్ల చిన్న పొరపాటు జరిగిందని, పరీక్షా కేంద్రంలో ఉండే చీఫ్ సూపరిండెంట్, జిల్లా విద్యాధికారి సరిచేయవచ్చునని సూత్రపాయంగా బదులు ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది. పరీక్షలను ఇన్‌స్టంట్‌లో వ్రాసుకునే వెసులుబాటు ఉందని జిల్లా విద్యాధికారి అన్నారు. సోమవారం జరిగిన నాలుగు పరీక్షాకేంద్రాల్లో 475 మందికి ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు.

## జీవితంపై విరక్తితో విద్యార్థిని ఆత్మహత్య

**తిరుపతి క్రైం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** జీవితం పై విరక్తి చెంది విద్యార్థిని ఆత్మహత్య పాల్పడిన సంఘటన తిరుపతి నగరంలో చోటుచేసుకుంది. ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రనాధ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగుంట మండలం, చిత్తమూరుకు చెందిన పి అనూష (21) పద్మావతి మహిళా యూనివర్సిటీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుంది. తల్లిదండ్రులు వెంకటయ్య, హైమావతి 10 సంవత్సరాల క్రితం మరణించారు. అప్పటి నుంచి అనూష తన సోదరుడు లీలాసాయి కృష్ణ, బాబాయ్ పెంచలయ్య బాగోగులు చూసుకుంటున్నారు. అనుష స్నేహితులతో కలిసి మహిళ యూనివర్సిటీ సమీపంలో శ్రీ కృష్ణ నగర్‌లో రూమ్ అద్దెకు తీసుకుని ఉంటుంది. ఆదివారం రాత్రి స్నేహితులందరూ సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని రూయ హాస్పిటల్‌కి తరలించారు. మృతురాలి అన్న లీలా సాయి కృష్ణ ఫిర్యాదుతో ఎస్ఐ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

వార్త

చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది.

-రోష్ ఫోకాల్డ్

# అన్నదాతకు అడుగడుగునా కష్టాలే!

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా ఇతరరంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచిన పరిస్థితులు నుంచి బయటపడలేకపోతున్నాడు. గత రెండు, మూడు వారాలుగా దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లు, వ్యవసాయరంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరంతో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు. అకాలంలో కురుస్తున్న ఈ వర్షాలు, ఈదురుగాలుల హోరుకు పిడుగుల శబ్దాలకు ప్రజలు గడగడలాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వేలాది చెట్లు నేలమట్టమయ్యాయి. ఉత్తరభారతదేశంలోని కొన్ని రాష్ట్రాలతోసహా తెలుగు రాష్ట్రాలపై ప్రకృతి కన్నెర్ర చేసిందని చెప్పొచ్చు. వ్యవసాయరంగానికి జరిగిన నష్టాన్ని ఇప్పటికీ స్పష్టంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పచ్చిపట్టి పంతంపూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. మార్చి నుండే వర్షాలు ఏమిటి?ఇప్పుడే కాదు జనవరి, ఫిబ్రవరిలో కురుస్తున్న వర్షాలతో కూడా పండ్ల తోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడే వర్షాలు రావడంతో చాలా వరకు రాలిపోయాయి. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడుపడితే అప్పుడు అకాల వర్షాలు రైతులపై ప్రతాపం చూపుతున్నాయి. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోనని పిస్తున్నది. రుతువులు,వాటిని బట్టి కాలాలు, వాటికను గుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని రైతులు విధివిధానాలు రూపొందించుకుంటారు. అటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్టుగా చేసేవి. రైతులు తమ అనుభవాలను బట్టి ఏ పంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫాన్లు ఏర్పడడం కొత్తకాదు.వాటివల్ల భారీ వర్షాలు కురవడం, జనజీవనం అతలాకుతలం అవడం రైతులకు అనుభవమే. కానీ ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో రోహిణికార్తె ముందోవెనుకో వడగండ్ల వానలు, గాలిదుమారాలు వచ్చి పంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి, రెండు వారం లోపుగా ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖ కానీ, ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తారు. కానీ ఇప్పుడు అకాల వర్షాలు మార్చి నుండే మొదలవుతున్నాయి. అసలు సాధారణ వర్షాల రాకపోకల గురించి ఖచ్చితమైన అంచనావేయలేని వాతావరణ పరిశోధన శాఖ ఈ అకాల వర్షాల గురించి కొద్దిరోజుల ముందు మాత్రమే హెచ్చరించగలుగుతున్నది. కానీ పంటలన్నీ పొలంలో ఉంటేరైతులు చేయగలిగిందేమీ ఉండదు. ఫలితంగా ఆకస్మికంగా వస్తున్న ఈ వర్షాలతో రైతులు కుదేలైపోతున్నారు. మరొకపక్క ఉష్ణోగ్రతలు పరాకాష్ఠకు చేరుకుంటున్న సమయంలో ఈ వర్షాలు సృష్టించిన బీభత్సానికి వేలాది ఎకరాల్లోనే పంటలు నీటిపాలైపోయాయి.ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి మరెన్నో ఆటుపోట్లు ఎదుర్కొని మరో ఐదారువారాల్లో పంట చేతికి వస్తుందనుకున్న ఈదశలో పంటలు నీటిపాలుకావడంతో రైతుల వేదన వర్ణనాతీతంగా ఉన్నది. ఒక్క వరి ధాన్యమే కాదు. మొక్కజొన్న, మిర్చిలాంటి పంటలతో పాటు మామిడి తోటలకు అపారనష్టం జరిగింది. అంచనావేసేందుకు అధికారవర్గాలు రంగంలోకి దిగాయి. మరో వారం రోజులు అయితే తప్పస్పష్టమైన అంచనాలు ఉండే అవకాశాలు లేవు. అయితే తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. ఇదికొంతలో కొంత ఊరటనే చెప్పొచ్చు. ఎన్నిరాయితీలు ప్రకటించినా, మరెంతో చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా దేశంలో రైతుల ఆర్థిక పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. పాలకుల వైఫల్యాలను, స్వామినాథన్ కమిషన్ ఎన్నడో ఎండగట్టింది. ఎన్నో సిఫారసులు చేసింది. అవి నేటికీ అమలుకాలేదు. అయ్యే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అరవైశాతంపైగా వ్యవసాయం పైనే ప్రజలు ఆధారపడి ఉంటే అందులో అధికశాతం పంటలు వర్షాధారంగానే పండుతున్నాయి. ఎన్నో దేశాల్లో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, యంత్రాలు, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చిసాగు పద్ధతులను మార్చి దిగుబడులను ఇబ్బడి ముబ్బడిగా పెంచుతుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో దశాబ్దాల నాటి పాత పుచ్చిపోయిన విధానాలతో కాలం గడుపుతున్నారు. దేశంలో పరిశోధన సంస్థల్లో వందలాది పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీచేయడం లేదు. అవసరం మేరకు నిధులు ఇవ్వడం లేదు. ప్రభుత్వాలకు నచ్చిన జనాకర్షణ పథకాలను మాత్రమే అమలుచేస్తూ నాణ్యమైన విత్తనాలు పంట సాగుకు ఖర్చు తగ్గించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వనంతకాలం వ్యవసాయంలో దిగుబడులు పెరిగే అవకాశమే లేదు. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను గ్రహించాలి. రైతులను ఆదుకునేందుకు నిర్మాణాత్మకమైన ఆచరణయోగ్య మైన పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయరంగంలో సమగ్ర మైన మార్పులు తీసుకురాకపోతే కష్టనష్టాలు భరించలేక రైతులు 'కాడి' కిందపెట్టే పరిస్థితులు ఇంకెంతో దూరం లేవు.

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

నియంతృత్వంతోసహా ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.



న్యూమాన్

# రాహుల్ అనర్హత ప్రజాస్వామ్య సమ్మతమేనా?

ప్రజాస్వామ్యంలో మంచిచెడుల తీర్పులు ప్రజలే నాడు ఇందిరాగాంధీ అనర్హతపై కోర్టులు చట్టసభల పరిధిపై వాటి అధికారాలపై చర్చ జరిగిన విధంగానే రాహుల్ గాంధీ అనర్హతపై కూడా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటు లోక్‌సభ సభ్యత్వ రద్దు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ పరిణామాలు భారతదేశ రాజకీయాలను కీలక మలుపు తిప్పే అవకాశం లేకపోలేదు.

**తిరునావారి శేషు**

ప్రజాస్వామిక దేశాలలో ప్రజలకు వారువేసే ఓటుకి ఎన్నికల వేళ అత్యంత విలువ ఉంటుంది. అలాగే పార్లమెంట్‌కి అది రూపొందించే చట్టాలకి పార్లమెంటు సభ్యులకు అత్యంత గౌరవం ఉంటుంది. కాబట్టే ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు సభ్యులపై చర్యలు చేపట్టే సమయంలో వారిపై అనర్హత వేటు వేసే విషయంలో వ్యవస్థలు నిబంధనలకు లోబడి ఆచితూచి అడుగులు వేసిన సందర్భాలను చూశాం. కొన్ని సందర్భాల్లో పార్టీ ఫిరాయించిన పార్లమెంటు సభ్యులపై చర్యలు చేపట్టని ఉదంతాలను కూడా చూస్తూనే ఉన్నాం.కానీ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పరువు నష్టం కేసుకు సంబంధించిన తీర్పు వెలువడడం రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాలు శిక్షపడటంతో రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం, దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. 2019 కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కోలార్ రాజకీయ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ దేశంలోని లలిత్ మోడీ, నీరవ్‌మోడీ, లాంటి ముగ్గురు దొంగలు దేశ సంపదను కొల్లగొడుతున్నారని మాట్లాడడం జరిగింది. ముగ్గురు మోడీలు దేశ సంపదను దోచుకుంటున్నారనే వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని తన ఇంటి పేరుని కులాన్ని కించపరిచే విధంగా రాహుల్‌గాంధీ మాట్లాడారనే అభియోగాలను మోపుతూ గుజరాత్ మాజీమంత్రి సూరత్ బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ సూరత్ కోర్టులో 2019లో పరువు నష్టం దావా వేయడం జరిగింది. నాలుగు సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత సూరత్ కోర్టు చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ తీర్పునిస్తూ ఈ కేసులో రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల శిక్షతోపాటు 15వేల రూపాయల జరిమానాన్ని కూడా విధించడం జరిగింది. మార్చి 23నాడు వచ్చిన తీర్పు నేపథ్యంలో మార్చి 24 నాడు లోక్‌సభ సెక్రటరీ 1051 ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 8ని అనుసరించి వయనాడ్ లోక్‌సభ సభ్యుడైన రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లుగా రాబోయే ఎనిమిది సంవత్సరాలలో ఏ ఎన్నికలలో పోటీ చేయరాదు అనే ప్రకటనను విడుదల చేశారు. 1951 ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారంగా చట్టసభలకి ప్రాతినిధ్యం వహించే ఏ సభ్యుడికైనా రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు శిక్షపడితే వారిపై అనర్హత వేటుపడటంతోపాటు చట్టసభలో తమకున్న సభ్యత్వం రద్దు అయిపోతుంది. భారతదేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించిన గాంధీ కుటుంబం నుండి ఇందిరాగాంధీ రాహుల్ గాంధీల లోక్‌సభ సభ్యత్వాలు రద్దు కావడం, వారిపై అనర్హత వేటుపడటం యాదృచ్ఛికంగానే కనపడుతుంది. 1971లో 5వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ



352 లోక్‌సభ స్థానాలు గెలిచి ఘనవిజయం సాధించింది. కానీ రాయబరేలి లోక్‌సభ స్థానం నుండి ఇందిరా గాంధీపై పోటీ చేసి లక్ష ఓట్లకుపైగా తేడాతో ఓడిపోయిన సంయుక్త సోషలిస్టు పార్టీ (రామ మనోహార్ లోహియా) అభ్యర్థి రాజ్ నారాయణ ఎన్నికలలో ఇందిరాగాంధీ అక్రమాలకు పాల్పడటం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం ఓటర్లను ప్రలోభ పెట్టడం ద్వారా గెలుపొందారు. కాబట్టి ఆమె ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ కేసును విచారించిన జస్టిస్ జగన్మోహన్‌సిన్హా 1975లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు తనపై వేసిన అనర్హత వేటు అనంతరం దేశంలో ఎమర్జెన్సీ విధింపునకు పరిస్థితులు దారితీశాయి. ప్రస్తుతం భారతదేశ రాజకీయాలలో పార్టీల మధ్య నాయకుల మధ్య అంశాల ప్రాతిపదికపైన సమస్యలను ఎత్తిచూపే విమర్శలు జరగడం లేదు. నాయకులు వ్యక్తిగత దూషణలు విమర్శలకే పరిమితం అవుతున్నారు. కులం, మతం, వర్గం ప్రాతిపదికగా సమాజాన్ని చీల్చి ఓట్లు పొందే రాజకీయ వ్యూహాలు రూపొందించుకుంటున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో మోడీలపై చేసిన వ్యాఖ్యలు కులం, వర్గపరంగా ఉద్దేశపూర్వకంగా చేశారా లేదా రాజకీయ విమర్శగానే చూడాలా అనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు తీర్పుని తప్పుపట్టలేం. కానీ కోర్టు తీర్పు మాత్రమే ఇవ్వలేదు. ఆ తీర్పుకి వ్యతిరేకంగా హైకోర్టులకు వెళ్లే అవకాశాన్ని కూడా రాహుల్ గాంధీకి కోర్టు ఇచ్చింది.అంతేకాదు రాహుల్‌కి విధించిన శిక్ష అమలులోకి రాలేదు. అరెస్టు కాలేదు. అయినా రాహుల్ గాంధీపై ఆగమేఘాలపై అనర్హత వేటు ఎందుకు వేశారనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. అదానీ విషయంలో సమాధానం చెప్పలేని స్థితిలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడంలో తాత్సారం చేస్తున్న వేళ బ్రిటన్ పార్లమెంట్‌లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో భారత ప్రజాస్వామ్యంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీని పార్లమెంట్‌లో మాట్లాడనివ్వకుండా అడ్డుపడటం రెండవ జోడోయాత్రకి సమాయత్తమవుతున్న తరుణంలో కోర్టు తీర్పుని అడ్డంపెట్టుకొని హడావిడిగా రాహుల్ గాంధీపైన అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యం హర్షిందచకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రజాస్వామ్యంలో మంచిచెడుల తీర్పులు ప్రజలే నాడు ఇందిరాగాంధీ అనర్హతపై కోర్టులు చట్టసభల పరిధిపై వాటి అధికారాలపై చర్చ జరిగిన విధంగానే రాహుల్ గాంధీ అనర్హతపై కూడా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటు లోక్‌సభ సభ్యత్వ రద్దు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ పరిణామాలు భారతదేశ రాజకీయాలను కీలక మలుపు తిప్పే అవకాశం లేకపోలేదు. ●

# ఇండో,చైనాల మధ్య అమెరికా దౌత్యం ఫలిస్తుందా?

**డాక్టర్ ఆసయ్య, ఐఐఎస్**

ఇండియా,చైనాలు సరిహద్దుల సమస్య మీద యుద్ధానికి కాలుదువ్వుతున్నాయి. ఈ రెండు దేశాలు ఆసియా ఖండం మీద ఆధిపత్యానికి పోటీ పడుతున్నాయి. చైనా ఐక్యరాజ్య సమితిలో రెండో అగ్రరాజ్య హోదాకు ప్రయత్నం చేస్తుంది. అందుకు ఇండియా అడ్డుపడుతుందని అనుమానిస్తుంది. ఎందువలనంటే అమెరికాకి ఆసియా ఖండంలో ఆధిపత్యం నెలకొల్పేందుకు సహాయపడుతుందని,రాబోయేరోజుల్లో ప్రపంచ వ్యవహారాలన్నీ ఆసియాఖండ దేశాలే నిర్ణయిస్తాయని హెన్స్ మార్గెండో అప్పట్లో చెప్పారు. ఆ రీతిలో ఆసియా ఖండ ఆధిపత్యం కొరకు చైనా, అమెరికాలు పోటీపడుతున్నాయి. చైనా తన ఆధిపత్యాన్ని తైవాన్, హాంకాంగ్, ఇండోపసిఫిక్ దేశాల మీద నెలకొల్పుకునేందుకు ప్రయత్నాన్ని జపాన్, ఆస్ట్రేలియా, అమెరికాలతోపాటు ఇండియాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇండియా ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కొరకు చేసే ప్రయత్నంలో అమెరికా, రష్యా, బ్రిటన్ ఫ్రాన్సులు అంగీకరించితే చైనా అందుకు విముఖతను తెలుపుతూ తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తుంది. ఈ మధ్య ఉక్రెయిన్‌పై రష్యాదాడులు, యుద్ధం గత 13 నెలలుగా కొనసాగుతుంది. దానితో పశ్చిమ తూర్పుదేశాలు అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇండియా ఉక్రెయిన్‌పై రష్యాయుద్ధంలో తటస్థ వైఖరి అవలంబిస్తున్నదనే పేరుతో రష్యా నుండి ఆయిల్, ఇతర ఉత్పత్తులను విస్తారంగా దిగుమతి చేసుకొంటుంది. దీనితో అమెరికా, ఐక్యరాజ్యసమితి విధించిన ఆంక్షలను రష్యా పట్ల అమలు చేస్తుంటే ఇండియా మాత్రం పాటించడం లేదు. అమెరికా ఇండియాను రక్షించేందుకు చైనాను అదుపులో ఉంచేందుకు క్వాడ్ దేశాల ఒప్పందాన్ని కుదుర్చి ఇండో, పసిఫిక్ ప్రాంతాన్ని అమెరికా కాపాడుతుంది. ఇండియా మాత్రం అమెరికాకు పూర్తిగా సహకరించకుండా మధ్యయమార్గాన్ని అవలంబిస్తూ ఇండియా రెండు పడవలపై స్వారీ చేసినట్లు అటు అమెరికా, ఇటు రష్యాల మధ్య లౌక్యంగా వ్యవహరిస్తుంది. ఇది అటు అమెరికాకు సంతృప్తిగా చేయడం లేదు. ఇటు పూర్తిగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఖండించడం లేదు. అమెరికా మాత్రం రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఇండియాతో వ్యాపార, వాణిజ్యం ఎగుమతులు, దిగుమతుల ద్వారానే రష్యా ఆర్థికంగా నిలదొక్కగలుగుతుందని అంటుంది. ఇండియాతోపాటు చైనా రష్యాకు యుద్ధానికి కావలసిన న్యూక్లియర్ ఆయుధాలు, డ్రోన్లు సరఫరా చేస్తుందని అమెరికా ఆరోపిస్తుంది. చైనా ఎగుమతులు ఐరోపా దేశాలకు నిలిచిపోయి వ్యాపారం నష్టపోతుంది. మరోవైపు అమెరికాను ఎదుర్కొని చైనా తన ఆధిపత్యాన్ని నిరూపించుకొనేందుకు ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో చైనా ఇండియాను నిలకడగా ఉండి తను అమెరికా కు మద్దతునీయకుండా ఇండియా సరిహద్దులలో అలజడులు సృష్టించుతూ ఇండియాను ఆర్థికంగా ఎదగకుండా చేస్తుంది. చైనా ఇండియాను కబళించేందుకు 1962లో ప్రయత్నించి విఫలమయింది. తరచూ ఇండియా సరిహద్దులలో అలజడి సృష్టించుతూ స్ట్రాటజిక్ ప్రాంతాలను ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తూనే ఉంది. ఇండియా చుట్టూ దేశాలన్నింటిని తన ఆధీనంలో పెట్టుకొంది.అంతేగాక చైనా ఉగ్రవాదులకు ఆర్థికంగా, ఆయుధాల సహాయాన్ని అందించుతూ ఇండియా సరిహద్దులలోఆజాద్ కాశ్మీర్ నుండి ఉగ్రవాదాన్ని ఇండియాకు వ్యతిరేకంగా ప్రోత్సహిస్తుంది. కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడదీయాలనే లడక్ కేంద్రపాలిత ప్రాంతంలో తూర్పున ఉన్న భూభాగాన్ని చైనా మాదేనని సైనిక దాడులను చేసింది. కాని ఇండియా వాటిని తిప్పికొట్టింది. అప్పటి నుండిచైనా ఇండియాను ఊపిరాడకుండా చేస్తూ తను ఆర్థికంగా పటిష్టంకాకుండా చూస్తుంది. ఇండియా, చైనా వ్యాపార ఎగుమతులు 2020 నుండి పడిపోయాయి.ఇండియా చైనా యాప్‌లను నిషేధించింది. చైనా ఎపిడమిక్ సృష్టించగా కరోనా-19ని చాకచక్యంగా భారత్ ఎదుర్కొంది.చైనా ఇండియా పాలకులతో అధికార పార్టీతో తగిన సంబంధాలు ఉండటం వలన ఇండియా చైనాను పూర్తిగా వదలి అమెరికాను సమర్థించడంలేదు.ఒకవేళ చైనా ఇండియాపై యుద్ధానికి దిగితే భారత్ సహాయంగా ఉండేది అమెరికానే కదా! ●

# ప్రజావాక్కు



## ఆందోళనలో వ్యవసాయం

డెబ్బై శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మన రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగువిస్తీర్ణం దిగుబడులు,గణనీయంగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికే పనుల్లేక, బతుకుతెరువు కోసం గ్రామాలకు గ్రామాలు వలసబాట పట్టాయి. మరోవైపు ఆశ చావక పొలాలను బీడు పెట్టడం ఇష్టం లేక సాగు చేసిన రైతులు దిగుబడులు తగ్గి, గిట్టుబాటు ధరలభించక రుణాల ఊబిలో కూరుకుపోయిబలవన్మరణాలకు పాల్పడుతున్నారు.ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడే లేడు. పరిస్థితి దయనీయంగా ఉన్నా పాలకులకు సమస్యలపై దృష్టి సారించడం లేదు. అధికారుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. పాలనపై, సమస్యలపై అవగాహన, బాధ్యలేని పాలకులకు తప్పుడు సమాచారం ఇస్తూ సమస్యలను మరింత జటిలం చేస్తున్నారు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

## ఇది మరీ విడ్డూరం

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల నుంచి పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులు రాకపార్టీ కార్యకర్తలు గగ్గోలు పెడుతుంటే మంత్రి సురేష్ 2024లో మనమే అధికారంలోకి వస్తాం, అప్పుడు మీ సమస్యలన్నీ పరిష్కారిస్తాం అని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. పాలకుల మాటల మీద నమ్మకం లేకే ప్రతి ఒక్కరూ బిల్లుల కోసం న్యాయస్థానాల నాశ్రయించడం రివాజు అయింది. ఇప్పుడు ప్రభుత్వ పనులు చేయడానికి ఎవరూ ముందుకు రాని దుస్థితి నెలకొంది. 2024లో వచ్చే బిల్లులకు ఇప్పుడుఎవరైనా ముందుకు వచ్చిపనులు చేస్తారా? నవ్విపోదు రుగాక, నాకేటిసిగ్గు అన్న చందంగా ఉంది మంత్రుల తీరు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించేషాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నా ఎనిమిది వందల గ్రామాలు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులోపడి వారిమీద చర్యలు తీసుకోవడంలేదు. తూనికలు, కొలతలశాఖ అధికారులు స్పందించి నిఘా వేయాలి.కేసులు

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రాజధానిపై సమీక్షించుకోవాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైకాపా నాయకులు ఓటమిపై సమీక్షించుకుంటామని ఒకరి తర్వాత మరొకరు ప్రకటనలు ఇస్తున్నారు. అయితే సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్షించుకుంటామంటూనే మూడు రాజధానులపై వెనుక్కు తగ్గేది లేదంటున్నారు. ఇదే సందర్భంలో ఇటీవలే పార్టీలో చేరి, ఎమ్మెల్సీగా గెలుపొందిన జయమంగళ వెంకటరమణ నిన్నటి వరకు అమరావతి ఉద్యమంలోనే ఉన్నానని, అమరావతే రాజధానిగా జగన్‌ను ఒప్పిస్తానని చెప్పారు. ఓటమిపై సమీక్షించుకుంటామంటున్న వైకాపా నేతలు ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందనినమ్మబలికి ఇప్పుడు మాటలుమార్చడం వలన ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న నిజాన్ని గుర్తెరిగి ముఖ్యమంత్రి ఒప్పిస్తే ఎంతో కొంత నష్ట నివారణకుఅవకాశంఉంటుంది.రానున్నఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

## మంత్రి వ్యాఖ్యలు సబబుకాదు!

ఆరు లక్షల కోట్లు తీసుకువచ్చి అమరావతి గోతుల్లో పోయాలా అని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించడం సరికాదు. నాలుగు సంవత్సరాలుగా అక్కడ గోతుల్లో కూర్చునే పాలన చేస్తున్నారా? రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా మంత్రి ఇలా బాధ్యతారాహిత వ్యాఖ్యలు చేయడం వారికి వ్యవస్థల పట్ల ఏ మాత్రం గౌరవం లేదన్నది స్పష్టం అవుతున్నది. లక్షల కోట్లరూపాయలు అప్పు తీసుకువచ్చి ఎవరి గోతుల్లో పోశారు మంత్రిగారు చెప్పాలి?ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాజయానికి ఈ రకమైన పెడసరి అహంకార ధోరణే ప్రధాన కారణం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## టెకీలకు నివాస భద్రత కల్పించాలి

ఆర్థిక మాంద్యం కారణంగా విదేశాలలో ఉద్యోగాలు కోల్పోయిన టెకీలను దేశం కూడా వదిలిపొమ్మని కంపెనీలు ఉత్తర్వులు ఇస్తున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబార కార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు. రేపనే రోజు ఎలా ఉండబోతోందన్న ఆందోళన వీరిలో నెలకొంది. వీరందరి జీవిత భద్రత దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలలో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఆయా దేశాధినేతలపై ఒత్తిడి తీసుకువచ్చి భారతీయులకు జీవిత భద్రత కల్పించాలి. వీరు కట్టే పన్నులతో ప్రభుత్వ ఆదాయం విశేషంగా పెరుగుతుందని తెలిసి అమెరికా వీరికి వీసాలు ఇస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగులకు న్యాయం చేయండి..

**కొర్ర ఈశ్వర్‌లాల్**

తెలంగాణ వస్తే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలను నాలెడ్జ్ హబ్‌గా చేస్తామన్నారు, అన్ని యూనివర్సిటీలకు వేలు, వందల కోట్ల నిధులను సమకూరుస్తామన్న మాటలు ఏమైనాయి. యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ కాక, విద్యాప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో మిలటరీ తరహాలో భోజనం, దేశంలోనే ఉన్నత విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతామనే మాటలు నీటి మీద రాతలేనా?కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నవనిర్మాణంలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలి. కేవలం రాజకీయ నాయకులతోనే మార్పు సాధ్యంకాదు. ఏ ప్రాంతం, ఏ దేశ అభివృద్ధి, ఉన్నత ప్రమాణాలతో, గౌరవంగా జీవించాలంటే మూలం అక్కడి విద్యా వసతులు, ప్రమాణాలపైనే ఆధారపడి భవిష్యత్ అభివృద్ధి, ప్రగతి నిర్మాణం అవుతుంది అనేది పచ్చి నిజం.వెళ్లగొట్టబడి, విడిపోయిన ఆంధ్రరాష్ట్రంలో గ్రూప్ 1,2,3,4, రెండు,మూడుసార్లు, డిఎస్సీ మూడుసార్లు, నాలుగు లక్షల మంది గ్రామ వలంటీర్స్, గ్రామ సచివాలయ పేరిట 1,50,000 మంది పంచాయతీ సెక్రెటరీ, ఇతర ఉద్యోగాల భర్తీతోపాటు జె.ఎల్.,డి.ఎల్ లెక్చరర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేకుండా సవ్యంగా సకాలంలో ఉద్యోగాల భర్తీ జరిగి ఉద్యోగాలు పొంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగలు జరుపుకుంటే దేశంలో ఏ నిరుద్యోగికి రాని,లేని కష్టాలు ఎవరు అనుభవించని బాధలు ఇక్కడ ఉన్నాయి. అప్పు చేసి మరి పప్పు కూడు తింటున్న చందంగా, దినదిన గండంగా ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో అన్ని రకాల పరీక్షలు, నిరీక్షణలతో తెలంగాణ నిరుద్యోగులు నిరాశా, నిస్పృహలకు గురవుతున్నారు. తెలంగాణలో నిరుద్యోగులు కడుపు మాడ్చుకొని, ఎక్కడ ఉపఎన్నికలు జరిగితే మొదటి వరుసలో ఉంటూ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి పోరాడి, లాఠీల దెబ్బలు, తూటాలు, కేసులు, టియర్ గ్యాస్ బాధలు, గాయాలు, రక్తపు చుక్కల ధారలు, పారించి ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను చాటి త్యాగాలకు ప్రతిరూపంగా నిలిచిన విద్యార్థి నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారి మానసికంగా, శారీరకంగా, మనోవేదన, తీవ్ర ఆవేదన, సంఘర్షణకుగురై నమ్మిన నాయకులు మాకు ఏదో చేస్తారని తలచి నిస్వార్థంగా ఉద్యమాలు, పోరాటాలు చేసిన నిరుద్యోగులను నట్టేట ముంచి,ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో త్యాగాల తెలంగాణలో నిరుద్యోగుల బాధలు వర్ణనాతీతం. 15సంవత్సరాల నుండి కష్టాలు, నష్టాలు, కన్నీళ్లు, చావులు, త్యాగాలు మాత్రమే నిరుద్యోగులకు మిగిలి రాజకీయ నాయకుల ఆస్తులు అంతస్తులు పెంచుకుంటూ సకల భోగాలు, దేశంలోనే అత్యధికంగా జీతాలు పొందుతున్న ప్రజాప్రతినిధులు దర్జాగా, ఆనందంగా, సుఖసంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడుపుతూ ఉంటే ఆస్తులు, పాస్తులు లేని రోజు కూలీనాలి చేసుకుని పస్తులతో బతికే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల విద్యార్థులు, నిరుద్యోగుల కుటుంబాలు హరిగోస ఎవరికి కనపడదు, వినపడదు. కనిపించినా కూడా ఓట్లు వేసేటప్పుడు మరీ మరీ గుర్తుతెచ్చుకొని ప్రలోభాలు పెట్టి గద్దెనెక్కడం,ఆతర్వాత మాత్రం నడిసముద్రంలో వదిలేసిన నావలా ఉంది పరిస్థితి. నిరుద్యోగుల జీవితాలకు గ్యారెంటీ లేకుండాపోయింది. ఇది న్యాయమా, ధర్మమా ఆలోచించండి. ప్రభుత్వం నమ్మి తాళాలు ఇచ్చిన టియస్‌పియస్సీ బోర్డు ఛైర్మన్, సభ్యులు, కార్యదర్శి, అధికారులు 30లక్షల నిరుద్యోగుల నమ్మకాన్ని నాశనం చేశారు. దండుపాళ్యం బ్యాచ్‌ల పేపర్లు అమ్ముకొని నిరుద్యోగులను



నట్టేటా ముంచారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నా పిల్లికి బిచ్చమేసినట్లుగా 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తాం, భర్తీ చేస్తామంటే పంటికింద బాధను దిగమింగి ఏజ్‌బార్ అవుతున్న నిరుద్యోగులు నమ్మకంతో చదువు మొదలెడితే ప్రభుత్వం నియమించి వాళ్ల సంతలో కూరగాయల అమ్మకం కన్న హీనంగా తెలంగాణ నిరుద్యోగుల నమ్మకానికి వెన్నుపోటు పొడవడం కాదా. ఇంకా ఎంతమంది బలిదానాలు కావాలి. తెలంగాణ నిరుద్యోగ బాధలు చూసి రాక్షసుల మనసు కరిగి మానవత్వంతో న్యాయం చేసే వారేమో. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో పాలకులు ఇవన్నీ మరిచిపోయినట్టు ఉన్నారు. ఆంధ్ర పాలకులే నయానో, భయానో ఉద్యోగాలు భర్తీచేసేవారు. స్వరాష్ట్రంలో నిరుద్యోగులు ఎవర్ని అడగాలో ఎక్కడ పోయి తమ గోడును చెప్పుకోవాలో అర్థంకాని వింత పరిస్థితి. తెలంగాణ వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయని, భర్తీ చేసుకుందామని నమ్మబలికి ఉద్యమం పతాక స్థాయిలో ఉన్నప్పుడు నోటిఫికేషన్లు ఇస్తామంటే నోటిఫికేషన్లను ఆపారు.రాష్ట్రంలో విలువలతో జీవించే విద్యావంతులు,ప్రొఫెసర్లు, నిజాయితీకి మారుపేరుగా నిలిచే వ్యక్తులు ఉన్నారు. వారితో కొత్త బోర్డును ఏర్పాటుచేసి మొదటగా నిరుద్యోగులకు నమ్మకం,భరోసా కల్పించాలి. నిరుద్యోగులకు ధైర్యం, భరోసా కల్పించే చర్యలు చేపట్టాలి. కానీ నిరుద్యోగుల ఆగ్రహానికి లోనుకాకండి.ఐదు రూపాయల భోజనం తింటూ, ఇరుకు గదుల్లో ఉంటూ, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ, పండగలు, పెళ్లిళ్లు చేసుకోకుండా ఎనిమిది సంవత్సరాలుగా వెయ్యికళ్లతో ఉద్యోగం కోసం లక్షలు పోసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టళ్లలోఉంటూ ఎచ్చిపచ్చిగా ఉండే భోజనాన్ని తింటూ, అరగక అర్థాకలితో పస్తులు ఉండి కంటినిండా నిద్ర కరవై, ఈ కష్టాలు కొన్ని రోజులే అని బాధలను దిగమింగి రాత్రనకా, పగలనకా కష్టపడుతూ సమస్యల సుడిగుండాన్ని అధిగమిస్తూ, ధైర్యంతో చదువుతూ ఎన్నో త్యాగాలుచేసి నేడు 80వేల ఉద్యోగాలలో ఏదో ఉద్యోగం సాధిస్తామనే నమ్మకంతో హైదరాబాద్ వచ్చిన నిరుద్యోగులకు అన్యాయం చేయకండి. నిరుద్యోగుల కడుపు కొట్టకండి. మళ్లీ కష్టాల పాలు చేయకండి. నిరుద్యోగుల తల్లిదండ్రుల నమ్మకాన్ని, గౌరవాన్ని, వారిని పోషించే ఆర్థిక శక్తిని, ఊరిలో గౌరవంగా జీవించే అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికే అలసిపోయారు,వారి సహనాన్ని పరీక్షించకండి.అలుసుగా తీసుకోకండి. నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీ సక్రమంగా, పారదర్శకతతో నిర్వహించే వరకు ఉద్యమాలు, పోరాటాలు ఆపరు. ఉద్యమాలు చేయడం తెలంగాణ బిడ్డలకు కొత్తకాదు. దొంగలు అని తేలిన బోర్డుతో పరీక్షలు నిర్వహించే కన్నాబహిరంగ వేలం పాట వేసి అన్నిరకాల పేపర్లను ఉద్యోగాలను అమ్మేయడం ఉత్తమం. టియస్‌పియస్సీ కార్యాలయాన్ని డబ్బున్నవారికి, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ అభ్యర్థులు ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్న వారికి అగ్రవర్ణాల నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలుఇచ్చే అడ్డాగా మార్చండి. తమ మీద పూర్తి నమ్మకంతో, నిజాయితీగా, విలువలకు కట్టుబడి, ధర్మబద్ధంగా, న్యాయంగా తనకు వచ్చే ఉద్యోగం చాలని, అడ్డదారులు తొక్కకుండా ఉన్నత శక్తిసామర్థ్యాలు, ఉన్నత విద్యార్హతలు కలిగి ప్రజాసేవ, రాష్ట్ర,దేశ సేవ చేయాలనుకునే వారిని పక్కన పడేయడం ఈ రాష్ట్ర నవనిర్మాణానికి,అభివృద్ధికి ఆటంకం అనే విషయం అర్థంకావడం లేదు. మంచివాళ్లని, ప్రగతిని ప్రోత్సహించండి. పారదర్శకతతో పాలించండి. దొంగలు ఎప్పుడూ దొంగదారులని, అడ్డదారులను వెతుకుంటూ అన్యాయాలకు పాల్పడుతూ అక్రమార్గంలో వక్రబుద్ధితో డబ్బు సంపాదనే యావగా జీవిస్తారనేది సత్యం. పరీక్షల నిర్వహణ ఆలస్యానికి,రిజిస్టర్ అయిన 30 లక్షల మంది నిరుద్యోగులందరికీ లక్షరూపాయల చొప్పున మొత్తం 30 వేల లక్షల కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. 2023 డిసెంబరు 31వరకు ఖాళీలుగా ఏర్పడే అన్నిరకాల పోస్టులను, ఇప్పటికే ఇచ్చిన, ఇవ్వబోయే నోటిఫికేషన్‌లతో కలిపి రీ నోటిఫికేషన్ ఇచ్చి అన్నిరకాల ఉద్యోగాలు భర్తీచేసి నిరుద్యోగులకున్యాయం చేయాలి. ఎన్నికల హామీ అయినా 3016 నిరుద్యోగుల భృతి తక్షణమే అమలు చేసి 2019 జనవరి నుండి బకాయిపడ్డ ప్రతి రూపాయి ప్రభుత్వం నిరుద్యోగులకు చెల్లించాలి. ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు నిరుద్యోగ బంధుపథకం ప్రారంభించి స్వయం ఉపాధికి 20 లక్షల ఆర్థిక సహాయం అందించాలి. రాష్ట్రంలో నిర్వహించే ప్రతి పరీక్ష ఫలితాలను అభ్యర్థుల పేర్లు, మార్కులతో సహా వెబ్‌సైట్‌లో పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో పదివేల మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలను, కంపెనీలు స్థాపించాలి. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

మంగళవారం 4 ఏప్రిల్ 2023




# కన్నుల పండువగా శివయ్య సదస్యం





8లో

# గోదావరి జలాలు కాలుష్యరహితం

### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గోదావరి నదీ జలాల్లో కాలుష్యం లేదని జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. దేశంలోని కలుషిత నదీ భాగాలను గుర్తిస్తూ 2018 సెప్టెంబర్‌లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబి) విడుదల చేసిన నివేదిక ప్రకారం రాయనపేట నుంచి రాజమండ్రి వరకు గోదావరి నదీ జాలాలు కలుషితం అయినట్టు గుర్తించినప్పటికి నవంబర్ 2022 సీపీపీబి నివేదికలో ఆ జాబితా నుంచి గోదావరి తొలగించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాజమండ్రి వద్ద గోదావరి జిల్లాల్లో కాలుష్య నిర్మూలన నదీ, జలాల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్లాన్ (ఎన్ఆర్సీపీ) పథకం కింద 110.22 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గోదావరి నదీ జలాల్లో కాలుష్య నిరూ ్మలన కోసం రాజమండ్రి సమీపంలో హుకుంపేట వద్ద రోజుకు 30 మిలియన్ లీటర్లు శుద్ధి చేసే సామర్థ్యంతో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణంతో పాటు ఇతర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 2022 మార్చిలో గోదావరి నదీజలాల సంరక్షణ, కాలుష్య నిర్మూలన కోసం ఎన్ఆర్సీపీ పథకం కింద హుకుంపేట వద్ద అదనంగా రోజుకు 50 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి 88.43 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దీని నిర్మాణం పూర్తి కావాల్సి ఉందని ఆయన అన్నారు. నేషనల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రోంగ్రాం (ఎన్‌డబ్ల్యూసీఎం) కింద సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల స్టేట్ పొల్యూషన్స్ కంట్రోల్ బోర్డు, పొల్యూషన్ కంట్రోల్ కమిటీలతో కలిసి మానిటరింగ్ స్టేషన్స్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న నదులు, నీటి వనరులలో నాణ్యతను నిరంతరాయంగా పర్యవేక్షిస్తుందని మంత్రి తెలిపారు. పర్యవేక్షణ ఫలితాల ఆధారంగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమయానుసారంగా నీటి నాణ్యతను మూల్యాం నిర్ధారణ చేస్తుందని అన్నారు. నమామి గంగే మాదిరగా నమామి గోదావరి ప్రాజెక్ట్ ప్రారంభించే యోచన ప్రస్తుతానికి లేదని మంత్రి స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేలతో సీఎం జగన్ కీలక సమావేశం

### -45మందిపై సీఎం అసంతృప్తి



విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో నాలుగు కేటగిరీలుగా శాసనసభ్యులను విభజించినట్టుగా పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఎమ్మెల్యేలతో సీఎం జగన్ సమావేశం నిర్వహిస్తున్నారు. తాజా రాజకీయ పరిస్థితులు, గడప గడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని తీరుపై చర్చించడంతో పాటు ఈ కార్యక్రమంలో అంతగా రెస్పాండ్ అవ్వని ఎమ్మెల్యేలు, కొంతమందికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్లాస్ తీసుకునే అవకాశం ఉందనే ప్రచారం ఉంది. అంతేకాదు మంత్రివర్గ మారు ్పలుపై కూడా చర్చించను న్నారు. వచ్చేవారం నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభించే అంశంపై ఊడా ఈ సమావేశంలో చర్చించనున్నారు.

### ఎమ్మెల్యేలు కేటగిరీలుగా :

పార్టీలోని శాసనసభ్యులను నాలుగు వర్గాలుగా విభించి వారిని ఆయా వర్గాల వారీగా ట్రీట్ చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి భావిస్తున్నారని పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇందులో మొదటి కేటగిరి సీట్ ఇస్తే గెలిచేవారు రెండో ది సీట్ ఇస్తే ఓడిపోయేవాళ్లు, మూడోది సీట్ ఇవ్వకపోతే వేరు పార్టీలో చేరేవారు. నాలుగోది పార్టీలోనే ఉండి నష్టం కలిగించేవారు. ఇలా నాలుగు రకాలుగా ఎమ్మెల్యేల విభజన చేపట్టి వారిని ఆయా పరిస్థితులకు అనుగుణంగా పనిచేయించుకోవడం లేదంటే ఎన్నికల సమయంలో పూర్తిగా పక్కన పెట్టడం వంటి పరిస్థితులపై జగన్ సమావేశంలో శాసనసభ్యులకు ప్రత్యక్షంగా పరోక్షంగా స్పష్టం చేయనున్నారని అంటున్నారు. తాజా సర్వేల ఆధారంగా ఎమ్మెల్యేలపై అంచనా చేసినట్టుగాచెబుతున్నారు. అందులో 45 మంది ఎమ్మెల్యేలపై జగన్మోహన్‌రెడ్డి అసంతృప్తిగా ఉన్నారని కూడా పార్టీలోని నాయకులు అంటున్నారు.

### సిట్టింగ్‌లలో మార్పులు:

ఈ సమావేశం తరువాత కొందరు సీనియర్ ఎమ్మెల్యేలకు సంబంధించిన సిట్టింగ్ స్థానాలపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వారి స్థానాల మార్పునకు జగన్ నిర్ణయంచారని అంటున్నారు. ఇందులో భాగంగా సీట్ మార్పు శాసనసభ్యులకు జూన్ వరకు మిగతా 7లో



# మంత్రి అమర్‌నాథ్‌ను కలిసిన జపాన్ బృందం



విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను జపాన్ ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సోమవారం కలుసుకుంది. జపాన్ కౌన్సిల్ జనరల్ తగు మసూయూకు నేతృత్వంలోని 15మంది జపాన్ ప్రతినిధుల బృందం మంత్రి అమర్నాథ్‌ను కలుసుకొని పలు అంశాలపై చర్చించింది.

ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెద్దఎత్తున పెట్టుబడులకు ప్రతిపాదనలు వచ్చిన నేపథ్యంలో జపాన్ ప్రతినిధి బృందం పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.







సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బారులు తీరిన విద్యార్థులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# మద్యం మత్తులో తమ్ముడును గొడ్డలితో నరికి చంపిన అన్న

### - పరారీలో నిందితుడు - మృతుడు సెల్ టవర్ల కార్మికుడిగా గుర్తింపు
### - సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించిన సిఐ అశోక్ కుమార్, ఎస్ఐ అప్పలకుమారి



గూడెం కొత్తవీధి ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలో చాపరాతిపాలెం గ్రామ సమీపంలో హత్య ఉదాంతం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌కు చెందిన తొమ్మిది మంది యువకులు సెల్ టవర్ల నిర్మాణ పనుల కోసం చాపరాతిపాలెం గ్రామానికి చేరుకొని గత కొన్ని రోజులుగా నిర్మాణ పనులు చేపట్టారు. ఆదివారం రాత్రి మద్యం సేవించి సంతోష్ కుమార్, రూపేష్‌బాబులు అను ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి గొడవ పడ్డారు. ఈ క్రమంలో వరుసకు అన్నయ్య అయినటువంటి రూపేష్ బాబులు అను వ్యక్తి సంతోష్ కుమార్‌కు గొడ్డలితో హత్యా ప్రయ్నాం చేయబోయాడు. అడ్డుకోబోయిన క్రమంలో కిందకు పడిపోవడంతో గొడ్డలితో మెడపైబలంగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హత్యా సమాచారం తెలుసుకున్న జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్ఐ అప్పల సూరి తమ సిబ్బందితో హాటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుని వివరాలు సేకరించి హత్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకొని మిగతా కూలీలకు



విచారించగా హత్య చేసిన నిందితుడు అప్పుడప్పుడు మతిస్థిమితం కోల్పోయి మానసిక ఇబ్బందికి గురుయ్యేవాడని తోటి కూలీలు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని నిందితుడు పరారీలో ఉన్నందున గాలింపు చర్యలు చేపడుతున్నామని నిందితుడిని పట్టుకొని మీడియా ముందు హాజరు పరుస్తామని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు డెడ్ బాడీని అందజేస్తామని సిఐ అశోక్ కుమార్ మీడియాకు తెలిపారు.

# అంధులకు పోటీ పరీక్షలకు 7 లక్షల రూపాయల విలువ చేసే ఆడియో స్టడీ మెటీరియల్ విడుదల

విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అంధ విద్యార్థులు, నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా గ్రూప్-1 గ్రూప్-3, గ్రూప్-4 మాత్రమే కాక సివిల్ సర్వీసెస్ యుజిసి నెట్ పరీక్షల నిమిత్తం వారు విని నేర్చుకునే విధంగా స్టడీ మెటీరియల్‌ను మెమొరీకార్డ్‌లో నిక్షిప్తం చేసి ఆడియో డివైస్‌లను సైతం సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ఆర్థిక సౌజన్యంతో రూపొందించి విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ఆంధ్రులకు స్టడీ మెటీరియల్ చక్కగా ఉపయోగపడి వారు వృద్ధిలోకి రావాలని జీవితాలలో స్థిరపడాలని ఆకాంక్షిస్తూ ఇటువంటి బ్రహత్తర కార్యక్రమాలకు సహకరించేందుకు ఎల్లవేళల ముందుంటామని తెలియజేశారు. మెటీరియల్ రూపొందించిన జగదీష్ బాబు మాట్లాడుతూ దీని జనోర్ధరణకై మావూరి వెంకటరమణ చేసే పలు కార్యక్రమాలలో ఇది ఉత్తమమైనదిగా రమణ అంధులపాలిట ఆశాజ్యోతి అని మెటీరియల్ రూపొందించుటలో 7 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న అంధులందరికీ ప్రసాదించారని కొనియాడారు.











ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌లో సోమవారం 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరాలను రైల్వే డిఆర్‌ఎం అనూప్ సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ బాక్సింగ్, బాస్కెట్‌బాల్, క్రికెట్, బాలబ్యాడ్మెంటెన్, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో చిన్నారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ క్యాంప్ మే 30వ తేదీ వరకు ఉంటుందని డిఆర్‌ఎం అనూప్ సత్పత్తి తెలిపారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా విశాఖలో అఖిలపక్ష భేటీ





8లో

## రాష్ట్రస్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో చోడవరం క్రీడాకారులు పతకాల పంట

చోడవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో చోడవరం క్రీడాకారులు పతకాలు పంట పండించారు. ఏప్రిల్ 1న సాయంత్రం వివేకానంద ఫంక్షన్ హాల్ సత్యం జంక్షన్ దగ్గర విశాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీలలో అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన కే.మణికంఠ 80కేజీల విభాగంలో మొదటిస్థానం మరియు జి.యుగంధర్ 60కేజీల విభాగంలో మూడోస్థానం సాధించారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి బాడీ లిఫ్టింగ్ విజేతలు విలేనని తెలియజేశారు. వీరికి ఏపీ బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కిలాని గణేష్, చొక్కాకుల వెంకటరావు వైసీపీ లీడర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వీరు పంజాబ్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఏపీ బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ తెలియజేసింది. విజేతలను అనకాపల్లి బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ ఇన్‌చార్జి పుల్లేటి గణేష్ మరియు చోడవరం ప్రజలు అభినందించారు.

## ఇంటిని ఢీకొట్టిన హెరిటేజ్ పాల వాహనం



చోడవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

చోడవరం కోఆపరేటివ్ కాలనీ బాలాజీ నగర్ మెయిన్ రోడ్డులో హెరిటేజ్ పాల వ్యాన్ తెల్లవారుజామున ఒక ఇంటిని, కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఇంటిలో నివాసము వుంటున్న వారు సత్యనారాయణ రాజు కుటుంబీకులకు భయబ్రాంతులకు గురై హుటాహుటీన బయటకు పరుగులెత్తారు. కరెంట్ స్తంభం వైర్లకు వేలాడుతూ కనిపించింది. వైర్లు తెగిపడి వుంటే ప్రాణనష్టం జరిగేది. తెల్లవారు జామున జరగడంతో ఎటువంటి హానీ జరగలేదు. ఇంటి ప్రహారి గోడ, మెట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. విద్యుత్ శాఖకు తెలియజేగా స్తంభాన్ని తొలగించి ఆ స్థానంలో కొత్త స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాయం లేకుండా చేశారు.

## నర్సీపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ గొలుసు రాజీనామా

### ఎమ్మెల్యేతో తనకు ఎటువంటి విభేదాలు లేవు

### వెల్లడించిన గొలుసు

నర్సీపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ పదవికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నాలుగో వార్డు కౌన్సిలర్ గొలుసు నరసింహ మూర్తి సోమవారం సాయంత్రం రాజీనామా చేశారు. వైసీపీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కనకారావుకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. రెండు సంవత్సరాల తర్వాత వైస్ చైర్మన్ పదవి మరొకరికి ఇవ్వడం జరుగుతుందని ఆరోజే ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చెప్పడం జరిగిందని, అప్పటి మాట ప్రకారం తాను రాజీనామా చేయడం జరిగిందని విలేకరులకు గొలుసు నరసింహమూర్తి తెలిపారు. మార్చి 18వ తేదీన రాజీనామా చేయాల్సి వున్నప్పటికీ ఈ నెల 29న మున్సిపల్ సమావేశం వున్నందున రాజీనామా చేయడంలో జాప్యం జరిగిందని అంతే తప్ప ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్‌తో కానీ, పార్టీతో కానీ తమకు ఎలాంటి విభేదాలు లేవని విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు గొలుసు బదులిచ్చారు. పార్టీ కోసం ఎమ్మెల్యే గణేష్ కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. కేవలసం తాను వైస్‌చైర్మన్ పదవికి మాత్రమే రాజీనామా చేయడం జరిగిందన్నారు. రాజీనామా సమయంలో ఆయన తో పాటు రెండో మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బోడపాటి సుబ్బలక్ష్మి, బయపురెడ్డి చినబాబు, మాకిరెడ్డి బుల్లిదొర వైసీపీ మున్సిపాల్టీ పాల్గొన్నారు.

## నేడు ఐదు గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం

గోపాలపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

సింహాచలం 132 కెవి విద్యుత్ సరఫరా కేంద్రంలో అత్యవసర పనుల నిర్వహణ కోసం విద్యుత్ సరఫరాను మంగళవారం నిలుపుదల చేస్తున్నట్టు జోన్ 3 ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గోపాలపట్నం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా వుండదని, వినియోగదారులు గుర్తించి విద్యుత్‌శాఖాధికారులకు సహకరించాలని ఆయన ప్రకటనలో కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 'పది' పరీక్షలు

### ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు - 639 మంది హాజరు



కొయ్యూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

సోమవారం మండలంలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొయ్యూరు గురుకుల పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1, ప్రభుత్వోన్నత పాఠశాల మూడు కేంద్రాలుగా పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 645 మంది విద్యార్థుల్లో ఒకరు ప్రైవేటు విద్యార్థిని మినహాయించగా మిగతా 644 మంది విద్యార్థులకుగాను గురుకుల పాఠశాలలో ఒకరు, ఆశ్రమ పాఠశాల బాలుర-1లో ఒకరు, ప్రభుత్వోన్నత పాఠశాలలో ముగ్గురు చొప్పున విద్యార్థులు పరీక్షకు గైర్హాజరవగా 639 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకేంద్రాల్లో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. డీఎంలతో పాటు, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమింపబడిన విజిలెన్స్ బృందాలు పరీక్ష జరుగుతున్నంత సేపు ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌గా నియమింపబడిన తహశీల్దార్ తిరుమలరావు పరీక్షాకేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షాకేంద్రాల బయట ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసులు పటిష్టభద్రతా చర్యలు చేపట్టారు. గతంలోలాగాకాక ఒక సబ్జెక్టుకు సంబంధించి ఒకపరీక్ష మాత్రమే రాయాల్సి ఉండటంతో విద్యార్థులు కూడా చాలా ఆహ్లాదకరంగా వ్యవహరిస్తున్నట్టు కనబడుతోంది.

## రోడ్డుప్రమాదంలో యువకునికి గాయాలు

కొయ్యూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త





సోమవారం మండ లంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం వెదుల్లగుబ్బవద్ద జరిగిన ఒకరోడ్డుప్రమాదంలో మర్రివాడ పంచాయితీ, పిచికమామిడి గ్రామానికిచెందిన సప్పిప్రసాద్(26) గాయాల పాలయ్యాడు. రోడ్డుపక్కగా బైక్‌పోల్‌కొట్టి పడిపోయి అపస్మారకస్థితిలో ఉన్న సప్పిప్రసాద్‌ను చూసిన వాహనచోదకులు 108 వాహనానికి సమాచారం అందించడంతో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించి చికిత్స అందించారు. అటుపై చికిత్సఅనంతరం కుటుంబ సభ్యులు బాధితుని ప్రసాద్‌ను స్వగ్రామం తీసుకెళ్లిపోయారు.

## మృతి చెందిన ఎంపిటిసి కుటుంబానికి రూ.10 లక్షలు

### మాటనిలబెట్టుకున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఆకస్మాత్తుగా మృతిచెందిన ఎంపిటిసి కుటుంబాన్ని ఆదుకుంటానని హామీఇచ్చిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి ఇచ్చినమాటను నిలబెట్టుకున్నారు. ఆ బాధితకుటుంబానికి సిఎం జగన్ ద్వారా రూ.10 లక్షల ఆర్థికసాయమందించేవిధంగా సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాలారంఎంపిటిసి శెట్టిరాంబాబు గతేడాది జనవరి 3న ఆకస్మాత్తుగా మరణించిన విషయం పాఠకులకు విదితమే. అప్పట్లో దిక్కుతోచని స్థితిలో ఉన్న మృతుడు ఎంపిటిసి శెట్టిరాంబాబు కుటుంబాన్ని ఎంపిపి బడుగు రమేష్‌బాబు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, జెడ్పీటిసి వారానూకరాజాబులతో కలిసి పరామర్శించడానికి వచ్చిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆ కుటుంబాన్ని ఓదార్చడంతో పాటు బాధితకుటుంబాన్ని తప్పక ఆదుకుంటానని భరోసానిచ్చిన ఎమ్మెల్యే, ఈ విషయమై సిఎం జగన్ దృష్టికితీసుకెళ్లి, బాధితకుటుంబం దీన స్థితిని వివరించి ఎట్టకేలకు సిఎం జగన్ ద్వారా రూ.10 లక్షలు ఆ కుటుంబానికి మంజూరు అయినందుకు కృతజ్ఞతలు. దీనితో పార్టీని నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్తకు, నేతకు అన్యాయం జరగదని, పార్టీ ఆదుకుంటుందని మరోసారి భరోసానిచ్చి నిరూపించుకున్నందుకు వైసిపిశ్రేణులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఇంటిపెద్దదిక్కును కోల్పోయిన ఇబ్బందుల్లో ఉన్న పార్టీ ఎంపిటిసి కుటుంబాన్ని ఆదుకోవడం ద్వారా పార్టీ అధినేత, సిఎంజగన్ మరోసారి తన విశ్వసనీయతను చాటుకున్నారని ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, జెడ్పీటిసి వారా నూకరాజు స్పష్టం చేశారు.

## టిడిపి నుంచి మాజీ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు సస్పెండ్

### పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు ఉత్తర్వులు జారీ

పాయకరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నుంచి పాయకరావుపేట పట్టణానికి చెందిన ఇద్దరు టిడిపి నాయకులను సస్పెండ్ చేస్తూ టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు నుండి సోమవారం సాయంత్రం ఉత్తర్వులు అందాయి. సస్పెండ్ అయిన వారిలో పట్టణానికి చెందిన మాజీమండల పార్టీ అధ్యక్షులు గొర్రెలనూకరాజు అదేవిధంగా మాజీపట్టణ పార్టీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు ఉన్నారు. వీరిద్దరూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున సస్పెండ్ చేస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు పంపిన లేఖలో పేర్కొన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు 2019 పాయకరావుపేట అసెంబ్లీ ఎన్నికలలో టికెట్‌రాకుండా చేయడంలో వీరిద్దరూ కూడా కీలకపాత్ర పోషించారన్న ఆరోపణకూడా ఉంది. తరువాత జరిగిన పరిణామాలలో టిడిపి అధిష్టానం మళ్ళీ వంగలపూడి అనితకు పాయకరావుపేట ఇంచార్జిగా భాధ్యతలు అప్పగించింది. అయినప్పటికీ ఈ ఇద్దరు నేతలతో పాటు మరికొంతమంది మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితతో సఖ్యత లేకుండా పోయింది. అంతేకాక పార్టీ కార్యక్రమాలలో వీరు పాల్గొనకుండా సెపరేట్‌గా చేస్తున్నట్లు పార్టీ ఇంచార్జి అనిత అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళినట్లు తెలిసింది. అంతేకాక ఇటీవల గొర్రెల నూకరాజు కొంతమంది కార్యకర్తలతో వెళ్ళి మాజీమంత్రి గంటాశ్రీనువాసరావును కూడా కలిశారు. మళ్ళీ మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత విషయంలో గ్రూపులు లేపి పార్టీ పరువుపోతుందనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి వీరిద్దరినీ సస్పెండ్ చేసినట్లు తెలిసింది. సస్పెండ్ అయిన వీరిద్దరి భవిష్యత్ కార్యాచరణ ఏవిధంగా ఉంటుందో మరి.

## సిఐగా బాధ్యతల స్వీకారం



గోపాలపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిది శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఈదుల నర్సింహారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిదిలో శాంతి భద్రతలతో పాటు పాటు పెండింగ్ కేసులు, స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చొరవ చూపుతానన్నారు. పోలీస్ కమీషనరు శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను పటిష్టం చేసి ప్రజల మన్ననలు పొందేలా అలాగే వారి ఫిర్యాదులను చట్ట పరిదిలో పరిగణించి బాధితులకు అండగా వుంటామన్నారు. గతంలో గోపాలపట్నం సర్కిల్ ఇన్స్పెక్టరుగా పనిచేసిన అనుభవంతో సింహాచలం దేవస్థానం చందనోత్సవాన్ని, రానున్న ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా పనిచేస్తామన్నారు.

## జంతర్‌మంతర్ వద్ద బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ మహిళల భారీ ధర్నా

### ఎపిసిసి అధికార ప్రతినిధి కిముడు దేవి

పాడేరు,ఏప్రిల్ 3,ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వం కుట్రపూర్వకంగానే రెండేళ్ల జైలు శిక్ష,ఎంపి అనర్హతవేటుకు నిరసనగా ఎఐసిసి పిలుపు మేరకు ఎఐసిసి జాతీయ మహిళా అధ్యక్షురాలు నట్టా డిసౌజా ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గరు సోమవారం దేశంలో ఉన్న కాంగ్రెస్ మహిళా నేతలు పెద్ద ఎత్తున చేరుకొని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించినట్టు ఎపిసిసి అధికార ప్రతినిధి కిముడు దేవి పేర్కొన్నారు.దేశంలో ఉన్న కాంగ్రెస్ మహిళా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని బిజెపి కక్షపూరిత రాజకీయలపై తీవ్ర స్థాయిలో నినాదాలు చేస్తూ బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేసామని కిముడు దేవి తెలిపారు. ఈ సమావేశంలో రాహుల్‌పై ఎంపి అనర్హత వేటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ ధర్నాలో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ మహిళా నాయకులు, కార్యకర్తలతో పాటు ఎపి నుంచి తాను భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నట్టు దేవి తెలియజేశారు.

## 10 పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు అస్కారం లేకుండా


## పరీక్షా కేంద్రాల్లో డిఇఒ, డిడి జిల్లా పరిశీలకుల విస్తృత తనిఖీలు

### తెలుగు పరీక్షలకు 10,938 మంది విద్యార్థులు హాజరు



పాడేరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా వివిద పరీక్షా కేంద్రాలను గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్‌భాషా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా ఎటువంటి అక్రమాలు, మాస్‌కాపీయింగ్ జరగకుండా సంబందిత పరీక్షా కేంద్రాల నిర్వాహకులు పలు సూచనలు ఆదేశాలను జారీ చేశారు. సోమవారం జరిగిన తెలుగు పరీక్షా కేంద్రాలను డిఇఒ,డిడి,జిల్లా పరిశీలకు మొత్తం 18 కేంద్రాలను తనిఖీలు చేశారు. జిల్లా పరిశీలకులు 6 కేంద్రాలను, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు 7 పరీక్షా కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారి 7 పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేసి విద్యార్థులు ఎటువంటి మాస్‌కాఫింగ్‌కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని పరీక్ష కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. తెలుగు పరీక్షలకు 11,053 మంది విద్యార్థులు



హాజరుకావలసి ఉండగా 10,938 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్టు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీమ్‌భాషా పేర్కొన్నారు. 10వ పరీక్షలకు సంబంధించి అల్లూరి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో హెల్ప్ డస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. పి.లింగన్న సెల్ 8688177011, డి.సాయిబాబా సెల్ 9492394348 నెంబర్లను విద్యార్థులు సంప్రదించాలని డిఇఒ సతీమ్ భాషా సూచించారు.

## ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం


### : ఇద్దరు పదోతరగతి విద్యార్థుల పాలిట శాపం

### - శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని డిఇఓ వెల్లడి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వల్ల ఇద్దరు పదోతరగతి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో సోమవారం జరిగిన పదోతరగతి తెలుగు పరీక్షకు బదులు హిందీ, ఉర్దూ ప్రశ్నపత్రాలు రావడంతో ఇద్దరు విద్యార్థులు కంగుతున్నారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులయిన నాగులపల్లి అంజిబాబు అదే స్కూల్ పరీక్షాకేంద్రంలో తెలుగుకు బదులు ఉర్దూ రావడంతో జిల్లా విద్యాధికారికి సమాచారం తెలిపి విద్యార్థి నుండి లెటరు తీసుకుని తెలుగు పరీక్షను వ్రాయించారు. ఇదే గ్రామంలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రంలో మజ్జి నూకరత్నం అనే విద్యార్థినికి తెలుగుకు బదులు హిందీ ప్రశ్నపత్రం వచ్చింది.



పరీక్ష వ్రాసి ఆవిద్యార్థిని అయోమయంలో పడింది. ఈవిషయంపై చీఫ్ సూపరిండెంట్ యం.శ్రీనివాస్‌ను వివరణ కోరగా విద్యార్థి నుండి లెటరు తీసుకుని పరీక్ష వ్రాయించినప్పటికీ ఫలితం విత్‌హెల్డ్‌లో ఉంటుందన్నారు. ఈ విషయంపై అల్లూరి జిల్లా విద్యాధికారి సలీమ్ బాషాను ఫోన్‌లో వివరణ కోరగా విద్యార్థి నామినల్ రోల్ అప్లై సమయంలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు తనిఖీ చేసి ఆన్‌లైన్‌లో జిల్లాకు పంపాలన్నారు. రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తప్పిదమే అన్నారు. విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును ఫోన్‌లో వివరణ కోరగా ఎక్కువ మంది విద్యార్థులు వల్ల చిన్న పొరపాటు జరిగిందని, పరీక్షా కేంద్రంలో ఉండే చీఫ్ సూపరిండెంట్, జిల్లా విద్యాధికారి సరిచేయవచ్చునని సూత్రపాయంగా బదులు ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది. పరీక్షలను ఇన్‌స్టంట్‌లో వ్రాసుకునే వెసులుబాటు ఉందని జిల్లా విద్యాధికారి అన్నారు. సోమవారం జరిగిన నాలుగు పరీక్షాకేంద్రాల్లో 475 మందికి ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు.

## జగతా శ్రీనివాస్ పుట్టినరోజు పురస్కరించుకుని చీరలు దుప్పట్లు పంపిణీ

పాయకరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ జగతా శ్రీనివాస్ సోమవారం పాయకరావుపేటలో పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కేక్‌కట్ చేశారు. నిరుపేదలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీనివాస్, మోర్త సింహాచలం, జగతా బ్రదర్సు, జగతా సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



గాజువాక, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు గాజువాక నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 15 సెంటర్లలో సుమారు 8వేల 2వందల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గాజువాక, అక్కిరెడ్డిపాలెం, గంగవరం, నడుపూరు వంటి





ప్రాంతాల్లో పరీక్షలు జరిగాయి. ప్రతీ సెంటర్ వద్ద ఒక ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లను బందోబస్తోగా నియమించారు. తొలిరోజు సిటింగ్ స్క్వాడ్ కూడా పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకొని తమ తమ తరగతి గదులను చూసుకున్నారు.

## సుబ్బారావు కుటుంభానికి ఏసీపీ త్రినాథ్ పరామర్శ

గాజువాక, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



కార్మిక నాయకులు సుబ్బారావు అనారోగ్యం కారణంగా శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం భారీ జనసందోహంతో ఆయన అంత్య క్రియలు జరిగాయి. ఈ నేపధ్యంలో సోమవారం సౌత్ ఏసీపీ త్రినాధ్‌రావు సుబ్బారావు కుటుంభాన్ని పరామర్శించారు. తొలుత సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన భార్య, బంధువలతో మాట్లాడి ఓదార్చారు. అటువంటి వ్యక్తిని మళ్లీ చూడలేమని ప్రజలకు కష్టమొస్తే ఆయనే ముందుండి పోరాడేవారని ఏసీపీ అన్నారు.

## అయ్యప్ప ఆలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



గాజువాక, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో ఈనెల 5వ తేదీ బుధవారం స్వామి జన్మదినంను పురస్కరించుకొని సోమవారం విద్యార్థులకు శ్రీమణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో సుమారు 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని ఇరు పోటీల్లో విజేతలైన వారికి బుధవారం బహుమతుల ప్రధానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చరపాక నాగార్జునరాజు, నంబారు రాజు, శీలంశెట్టి విశ్వేశ్వరరావు, బొడ్డు చినఅప్పలస్వామి, తుమ్మల చర్ల భద్రాచలం, మారాడని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ఆర్ఎంహెచ్‌పీ నూతన విభాగాధిపతికి సత్కారం

గాజువాక, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆర్ఎంహెచ్‌పీ నూతన విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన పరుచూరి శ్రీనివాసులను ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విభాగంలో కార్మిక సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, విభాగంలో ఉత్పత్తి పెంచేందుకు తీసుకునే చర్యలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. విభాగంలో కార్మికుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నీరుకొండ రామచంద్రరావు, బీఎన్‌రాజు, ఎ.రాజేశ్వరరావు, వై.గోవిందరాజు, బి.యల్లాజీ, కొండరాజు, వేమన రమేష్, సురేంద్రబాబు, కారి పెంటయ్య పాల్గొన్నారు.

## తప్పుడు ఆర్‌కార్డుపై చర్యలు తీసుకోండి

అగనంపూడి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

తప్పుడు ఆర్‌కార్డు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్‌కు సోమవారం ప్రజా వేగుపట్టారామ అప్పారావు ఫిర్యాదు చేశారు. జిల్లాకలెక్టర్‌కు గతంలో ఇచ్చానని, ఎటువంటి నష్టపరిహారం పొందకుండా పెళ్ళికాకుండా మేజర్ కాకుండా ఆర్.నెంబర్లు పొందిన వైనంపై ఐదు సంవత్సరాలుగా అన్ని ఆధారాలతో ఫిర్యాదులు చేయడం జరుగుతూనే ఉంది. ప్రతి ఫిర్యాదు కూడా దొడ్డిదారి ఆర్‌నెంబర్ పొందిన ఉక్కు అధికారి బాపునాయుడు కుటుంబం నుండి లక్షలలో లంచాలు తీసుకుని కేసు మూయించేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన స్పందనలో ఫిర్యాదుచేస్తే ఎటువంటి విచారణచేయకుండా సమస్య పరిష్కరించాం అని తప్పుడు నివేదికను భూసేకరణ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చాను అసలు దొడ్డిదారిలో ఆర్‌నెంబర్ పొందిన వారు ఏఏ పత్రాల ఆధారంగా పొందారు అన్నది ఏ మాత్రం పరిశీలించకుండా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని చేతిలో కీలుబొమ్మలై ఆమె ఆడమన్నట్టు ఆడుతున్నారని, ఈ విషయంలో వాస్తవాలు గుర్తించడానికి కావాలంటే మరణవాంగ్మూలం అయినా ఇస్తాను దానికి అనుమతి ఇవ్వమని లాండ్ పేపర్‌పై సోమవారం ఫిర్యాదులో పేర్కొన్నారు. దిబ్బపాలెం గ్రామం నుండి ఆర్‌నెం.68,69లపై విచారణ చేయమని కోరగా జిల్లాజాయింట్ కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధ తీసుకుని వారి డైరీలో నమోదు చేసుకుని తప్పకచర్యలు తీసుకుంటారని పట్టా రామప్పారావు ప్రజావేగు కోరారు.

## గడప గడపకు మన ప్రభుత్వం విస్తృతంగా చేపట్టేందుకు చర్యలు

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమం మళ్లీ విస్తృతంగా చేపడుతూ ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిశానిర్ధేశం చేశారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని సిఎం క్యాప్ కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయ కర్తలు, రీజనల్ ఇన్‌చార్జిలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్వహించిన సమావేశానికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణాలపై చర్చించడం జరిగిందన్నారు. ఆగస్టు నాటికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేయాలని సిఎం ఆదేశించినట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతీ లబ్దిదారుడ్ని మన ప్రచారకర్తగా తయారు చేసుకోవాలని అందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని గడప గడపకు మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కావున పాడేరు నియోజక వర్గంలో మిగిలి ఉన్న సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల్లో విస్తృతంగా గడపగడపకు మన ప్రభుత్వం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో చేపట్టనున్నామని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు.

# ఎమ్మెల్యేలతో సీఎం జగన్ కీలక సమావేశం

5వ పేజీ తరువాయి

కొంత టైం ఇచ్చే అవకాశం కూడా లేకపోలేదని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఉన్న సర్వేల ఆధారంగా సమాచారం తెప్పించుకున్న జగన్ 30 మంది ఎమ్మెల్యేకు తిరిగి టిక్కెట్ ఇచ్చే విషయంలో డౌట్గా ఉన్నారని పార్టీ వర్గాలు అంటున్నారు.

**ఏప్రిల్లో ముహూర్తం ఫిక్స్:**

ఏప్రిల్లో జరిగే సమావేశం ద్వారా నేతల పనితీరుపై ఒక నిర్ణయానికి వస్తానని గతంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చెప్పారు. దీంతో ఈసారి సమావేశంలో ఎవరి భవిష్యత్ ఏంటనే దానిపై సీఎం ఓ క్లారిటీ ఇచ్చేస్తారంటున్నారు. పార్టీ నేతలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల పనితీరు పైనా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందంటున్నారు.

**పార్టీ నేతలు ఢిల్లీ పర్యటన తరువాత సీఎం దూకుడు:**

సీఎం జగన్ ఢిల్లీ టూర్తో కేబినెట్లో మార్పులు తప్పవనే ప్రచారం తెర మీదకు వచ్చింది అదే సమయంలో శాసనసభ్యులతో సమావేశంలో జగన్మోహన్రెడ్డి దూకుడుగా నిర్ణయాలు ప్రకటించనున్నారు. ఇటీవల కాలంలో జగన్ గవర్నర్తో సమావేశం ఆ తరువాత వరుసగా రెండుసార్లు ఢిల్లీ పర్యటన తరువాత పరిస్థితుల్లో మార్పులు స్పష్టంగా ఉన్నాయని పార్టీ వర్గాలు స్పష్టంగా ఉన్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. మొదటి కేబినెట్లో పనిచేసిన ఇద్దరికి తిరిగి అవకాశం ఇవ్వటంతో పాటుగా కొత్తగా కొంతమందికి మంత్రి వర్గంలో చోటు ఇవ్వాల్సిన చర్చ జరుగుతుంది.

# శెట్టిపాలెం సచివాలయం చెందిన రూ. 16 లక్షల పింఛను సొమ్ము చోరీ

మాకవరపాలెం ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం శెట్టిపాలెం సచివాలయ పరిధిలోని ఫింఛన్ దారులకు చెందిన సొమ్ము రూ.16లక్షల15,750 గుర్తు తెలియని వ్యక్తులే చోరీ గుర్తింది. ఈమేరకు సోమవారం మండలంలోని దుంగలవానిపాలెం కూడలిలో జరిగిన సంఘటనపై సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.నవ్యశ్రీ పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. సోమవారం సాయింత్రం 5.30కు జరిగిన సంఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో శెట్టిపాలెం సచివాలయం చెందిన ఫింఛను డబ్బులు సోమవారం సాయింత్రం మాకవరపాలెంలో ఎస్బిఐ బ్యాంక్ నుంచి విత్డ్రా చేసుకొని నవ్యశ్రీ తన ద్విచక్రవాహనం అయిన స్కూటీపై డబ్బులు ఉన్న బ్యాంక్తో బయలు దేరింది. దుంగలవానిపాలెం జెంక్షన్ వద్దకు రాగానే ఎవరో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి తన బండిని అడ్డగించి నవ్యశ్రీ వద్ద డబ్బులతో ఉన్న బ్యాగ్ను బలవంతంగా లాక్కొని వేగంగా వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. చోరీకి పాల్పడిన వ్యక్తుల్లో ఒకరు హెల్మెట్ ధరించి ఉండగా మరొకరు మాస్కుపెట్టుకొని ఉన్నట్లు ఉద్యోగి చెబుతున్నారు. బ్యాగ్ లాక్కునే క్రమంలో తన స్కూటీపైనుంచి పడిపోయినట్లు చెబుతున్నారు. చోరిజరిగిన ప్రదేశం నుంచి కేకలు వేయడం స్థానికులు వచ్చి తనను లేపినట్లు తెలిపారు. చోరి చేయబడిన ఫింఛను నగదు శెట్టిపాలెం జెడ్,గంగవరం దుండలవానిపాలెం బీమబోయినపాలెం చింతలూరు గ్రామాల్లో ఫింఛను బట్వాడా చేయవలసి ఉంది. మండలంలో ఒక్కసారిగా ఇంత భారీగా సొమ్ము చోరీకి గురికాడం అందులోను ఫింఛను డబ్బులు కావడంతో ఒక్కసారిగా అధికారుల్లో గుబులు ప్రజల్లో అశ్చర్యానికి గురిచేసింది. ఇంత పెద్ద మొత్తంలో ఉన్న ఫింఛను సొమ్మును ఒక్క మహిళా అధికారి అదీ స్కూటీపై బా ్యగ్ తగిలించుకొని వెళ్లడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మాకవరపాలెం ఏప్రిల్ 3 ప్రభాతవార్త



శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెం సమీప ప్రధాన రహదారిలో జరిగిన ప్రమాధంలో ఒకరు మృతిచెందాడు. ఈమేరకు సోమవారం స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు అందించిన వివరాలు ప్రకారం ప్రధాన రహదారిలో తాళ్ళపాలెం నుంచి మాకవరపాలెం వైపు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని అదే మార్గంలో వస్తున్న లారీ వెనుకు నుంచి డీకొట్టడంతో ప్రమాధం జరిగింది. ఈ ప్రమాదంలో మేరపురెడ్డి సన్యాసిరావు(37) అక్కడ కక్కడే మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు కశింకోట మండలం తాళ్ళపాలెం చెందిన వాడని ఎస్సై తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా రావడంతోనే ప్రమాధం జరిగిఉంటుందని పోలీసులు ప్రాధమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన లారీ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సత్యగిరి ట్రావెల్స్ గా డ్రైవర్ ప్రతాఫ్కుమార్గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# విద్యుత్షార్ట్ సర్క్యూట్తో మూడుపూరిళ్లు దగ్ధం

## కాలిబూడిదైన రూ.16వేల నగదు, సామాగ్రి, జీడిమామిడి పిక్కలు

కొయ్యూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



సోమవారం సాయంత్రం మండలంలోని పెదమాకవరం పంచాయితీ, గానుగుల గ్రామంలో విద్యుత్షార్ట్సర్క్యూట్తో సంభవించిన అగ్నిప్రమాదంలో మూడుపూరిళ్లు దగ్ధమయ్యాయి. గ్రామానికిచెందిన దుచ్చరిసరస్వతి, దుచ్చరిబంగారయ్య, దుచ్చరిసింగారమ్మ కుటుంబాలకు చెందిన మూడుపూరిళ్లుతోపాటు రామాలయం కూడా కాలిపోయింది. దుచ్చరిసరస్వతి ఇంట్లోని రూ.16వేలనగదు, ఎనిమిది బస్తాల జీడిమామిడిపిక్కలు, 15బస్తాల ధాన్యంతోపాటు ఇంట్లోని గృహోపకరణసామాగ్రి కాలిపోయాయి. అలాగే దుచ్చరిబంగారయ్య, దుచ్చరిసింగారమ్మ ఇళ్లు, ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో వీరంతా కట్టుబట్టలతో మిగిలారు. ప్రభుత్వం తమకు ఆర్థికసాయంచేసి ఆదుకోవాలని బాధితకుటుంబాలు కోరుతున్నారు. కాగా ఈ అగ్నిప్రమాదానికి విద్యుత్షార్ట్సర్క్యూట్ కారణంగా ప్రాధమికఅంచనా ప్రకారం తెలుస్తోంది.

# మన్యంలో మరింతగా రామకృష్ణా మఠం సేవలు

రంపచోడవరం. ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రంపచోడవరం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కొత్త అధ్యక్షుడు పరిజ్ఞేయానందజీ. రంపచోదరం మన్యంలో రామకృష్ణామఠం సేవలను మరింతగా విస్తృతపరిచే చర్యలను తీసుకుంటామని రామకృష్ణామటఠం రాజమండ్రి శాఖ కొత్త అధ్యక్ష్యులు స్వామి పరిజ్ఞేయానంజీ అన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రంపచోడవరం రామకృష్ణామఠం ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మునపటి కార్యదర్శి స్వామి వినిశ్చాలనందతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఇరువురు స్వామీజీలు మాట్లాడారు. రంపచోడవరం కేంద్రాన్ని ఎంతో విలువైన కేంద్రంగా స్వామి వినిశ్చాలంద తీర్చిదిద్దారని ఆయన మార్గంలోనే మరింతగా ఈ కేంద్రాన్ని వృద్ధి చేస్తామని కొత్త అధ్యక్ష స్వామి స్పష్టం చేసారు. మన్యంలో తమ మఠం ద్వారా పలు ప్రాంతాలలో గిరిజనులు, పేదల కోసం వైద్యసేవలను సంచార వైద్య శాల ద్వార అందిస్తున్నామని తరచు ప్రత్యేక వైద్యులతో శిభిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి మజ్జ పురషానంద, రామకృష్ణా మఠం సేవల ప్రోత్సహకులు రిటైర్డ్ ప్రొఫెసర్ తెన్నేటి హేమవతి, తుని శర్మ, మఠం ప్రతినిధి శ్రీనివాస్, వాలంటీర్ భగీరథరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఒంటిపూట అంగన్వాడీ కేంద్రాలు సేవలు : సిడిపిఓ ఎల్ దేవామణి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఏప్రిల్ నాలుగో తేదీ నుండి మేనెల 31 తేదీ వరకూ అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 8గంటలు నుండి 12 గంటలు వరకూ మాత్రమే పనిచేస్తాయని అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి సిడిపిఓ ఎల్.దేవామణి తెలిపారు.

# 9న పాడేరులో గిరిజన సాంస్కృతి పరిరక్షణ ర్యాలీ

## మతం మారిన గిరిజనులను ఎస్టీ రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించాలి

## ఎపిజనజాతి సురక్ష మంచ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉబ్బేటి నాగేశ్వరరావు

పాడేరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త

మత ం మారిన గిరిజనులను ఎస్టీ రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన ఛలో పాడేరు పేరుతో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గిరిజన సాంస్కృతి పరిరక్షణ ర్యాలీ ఆధ్వర్యంలో ఛలో పాడేరు కార్యక్రమం నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ జనజాతి సురక్ష మంచ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉబ్బేటి నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ నలుమూలల నుంచి వేలాదిగా గిరిజనులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఉబ్బేటి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. 2ఎ నిబంధన 2లో ఏదైనా ఉన్నప్పటికీ గిరిజన,ఆదిమ విశ్వాసాలు మరియు విశ్వాసాలను త్యజించి క్రైస్తవ మతం లేదా ఇస్లాం మతంలోకి మారిన ఏ వ్యక్తి అయినా షెడ్యూల్డ్ తెగకు చెందిన సభ్యునిగా పరిగణించబడరని జూలై 10 తేదీ 1967న జాయింట్ పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసిందని నాగేశ్వరరావు స ్పష్టం చేసారు. కావునా మతం మారిన వారిని షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి తొలగించాలని డిమాండ్ తో ఛలో పాడేరు కార్యక్రమంతో గిరిజన సాంస్కృతి పరిరక్షణ ర్యాలీ పాడేరులో నిర్వహించనున్నామని కావునా అన్ని వర్గాల గిరిజనులు విధిగా హాజరై ఛలో పాడేరు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ జనజాతి సురక్ష మంచ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉబ్బేటి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేసారు.

# మండలపరిషత్ సమావేశాన్ని తాకిన ఆదివాసీయులు నిరసనసెగ

## బోయి వాల్మీకుల ఎస్టీలో చేర్చకుండా తీర్మానంతో బాటు మద్దత్తు ప్రకటించిన ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



బోయి వాల్మీకుల ఎస్టీలో చేర్చుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలంటూ అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం ముందు సోమవారం ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, సింగిరెడ్డి అచ్చారావు, తాము సూరిబాబు ఆధ్వర్యంలో ఆదివాసీయులు బైఠాయించారు. ఇదేరోజు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం కావడంతో నిరసనలు తీవ్రస్థాయికి చేరింది. మండలపరిషత్ సమావేశానికి హాజరైన గిరిజన సంఘ నేత, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని తీర్మానం చేసి పార్లమెంట్ పంపిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతికి అసెంబ్లీ తీర్మానం చేయించిందన్నారు. గిరిజన పరిశోధన చేయకుండా తెగకు ఎలా గుర్తిస్తారన్నారు. బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని తీర్మానం చేసి పంపాలని, బయట నిరసన చేస్తున్న వారికి సమాధానం చెప్పాలని రామారావు, సర్పంచులు జగన్నాధం, కోండ్ల సూరిబాబు పట్టుబట్టారు. అసెంబ్లీ తీర్మానానికి పంచాయతీ తీర్మానం ముఖ్యమని యంపిడిఓ కోసు బాపన్నదొర అన్నారు. పంచాయతీ తీర్మానాలు చేస్తే మండలపరిషత్ తీర్మానం చేస్తామని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మన హక్కులను కాపాడుకొందామని జెడ్పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. కలిసి పోరాడుదామని యంపిపి అన్నారు. నిరసన ప్రాంతానికి యంపిపి, జెడ్పిటిసి, ప్రజాప్రతినిధులు చేరుకున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే గిరిజన ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేయాలని ఆదివాసీ నేత వంతు బాలకృష్ణ, సింగిరెడ్డి అచ్చారావులు నిలదీశారు. తహాశీల్దారుకు అర్జీలు ఇచ్చినా స్పందన లేదని బాలకృష్ణ అన్నారు. గిరిజన హక్కులపై నష్టం జరుగుతుందని నిరసన చేస్తుంటే ఎమ్మెల్యే ధనలక్ష్మి కనీసం సమస్యపై ఆదివాసీయులను పలుకరించే తీరిక లేదని తాము సూరిబాబు అన్నారు. పంచాయతీ, మండల తీర్మానాలను చేస్తామని వారి చేస్తున్న నిరసనకు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలుపడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, వైస్ఎంపిపిలు జుర్రా రాజేశ్వరి, సప్పాన సత్యచంద్రరాణి, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, సింగిరెడ్డి అచ్చారావు, తెడ్ల రాంబాబు, కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, లోతా లక్ష్మణరావు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.



# 2024లో జగన్మోహన్రెడ్డిని మళ్లీ సిఎం చేయడమే లక్ష్యం

## - వైఎస్సార్సీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్రెడ్డి



**కోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** 2024లో జరిగే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్రెడ్డిని సీఎంగా చేయడమే లక్ష్యంగా మరింత కష్టపడి పనిచేస్తామని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్రెడ్డి స్పష్టం చేశారు. తాను లోకేష్తో రహస్యంగా కలిశానని ప్రచారం చేసిన సోషల్ మీడియాపై, మరో దినపత్రికపై కోట పోలీస్స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తనపై దుష్ప్రచారం చేసిన వారిపై రాష్ట్ర ఇంటలిజెన్స్ అడిషనల్ డిఐజికి, తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో తనపై అక్రమ కేసులు బనాయించారని, అయినా భయపడలేదన్నారు. జగన్మోహన్రెడ్డి మా కుటుంబానికి ఎన్నో పదవులిచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర వైసీపీ కార్యదర్శి హోదా కూడా ఇచ్చారని తెలిపారు. తన సతీమణి పేర్నాటి హిమసుష్మితకు ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పదవి ఇచ్చారని, ఇలాంటి పదవులిచ్చిన జగనన్నను వీడుతానని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి తన గెలుపునకు సహకరించకపోవడంతో ఓటమిపాలై మనస్తాపం చెంది టిడిపి నేత లోకేష్తో కలిసినట్లు కొంతమంది సోషల్ మీడియాలో, పలు పత్రికల్లో అసత్య కథనాలు రాయించారని ఆరోపించారు. తనపై రాజకీయంగా బురదచల్లాలని అనుకుంటే ఆ బురద వారిపైనే పడుతుందని చెప్పారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం తనకు చేత కాదన్నారు. సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్రెడ్డి గెలుపు కోసం మళ్లీ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ఆయన వెంట సిద్దవరం సొసైటీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, దువ్వూరు సాగర్రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్గౌడ్, చిల్లకూరు వెంకురెడ్డి, వేమారెడ్డి మల్లికార్జునరెడ్డి, విన్నమాల వెంకటాద్రి, ఉప్పల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# నందివాహనంపై స్వామి అమ్మవార్ల విహారం




**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 3, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 3వ రోజు సందర్భంగా మంగళవాయిద్యాలు కోలాటాలు మరియు టక్కు టమార గోకర్ణ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ నంది వాహనంపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు మల్లిఖార్జున మహా మండపం నుండి బయలుదేరి రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, శ్రీనివాస మహల్ కోమల విలస్ సెంటర్, సామారంగం చౌక్, మెయిన్ రోడ్డు, రథం సెంటర్ మీదుగా రథం ఊరేగింపు మహా మండపాన్ని చేరుకుంది. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఆలయ వైదిక మరియు అర్చక సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా, వారిని ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతించి, స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో, ఛైర్మన్ మంత్రికి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**- నిత్యాన్నదాన విరాళాలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు బాపట్ల జిల్లా, పివి పాలెం మండలం, ఖాజీపాలెం గ్రామానికి చెందిన మంతెన వెంకట కృష్ణంరాజు పేరు మీద మంతెన సుబ్బరాజు, సత్యవతి రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ'లకు అందచేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# వక్ఫ్బోర్డు ఆస్తుల ఆక్రమణలపై ఫిర్యాదు

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలోని ముస్లీం కమిటీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో రూ.55కోట్ల వక్ఫ్బోర్డు ఆస్తులు ఆక్రమణకు గురవుతున్నాయనీ జిల్లా జాయింట్ కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. పలమనేరు, రొంపిచెర్ల, నాగమంగళం, చిత్తూరు-ఇరువారం, హైరోడ్డు, కట్టమంచి పీర్లమన్యంలకు చెందిన 22 ఎకరాలు రూ.55కోట్ల విలువ కలిగిన భూములను రిటైర్డు ఎమ్మార్వో పేరుతో దొంగ సంతకాలు చేసి మార్కెట్లో అమ్ముతున్నారన్నారు. అలాగే మిగిలి వున్న ఆస్తిలో దుకాణాలు వున్నాయనీ దీనికి సంబంధించిన అద్దెలను ఆంధ్రప్రదేశ్ ముస్లీం వక్ఫ్భూముల పరిరక్షణ కమిటీ, మసీద్ కమిటీ పేరుతో పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నారనీ, అధికారులు విచారణ చేపడితే మరికొంత వివరాలు బయటకు వచ్చే అవకాశం వున్నాయనీ పేర్కొన్నారు.

# మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

## -ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన డిమాండ్



**గుంటూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** బిసి మండల్ కమిషన్ సిఫారుసు కమిషన్లను వెంటనే అమలు చేయాలని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేసన మీడియాతో మాట్లాడారు. ఎసీ ్స,ఎస్టీలకోసం రాజకీయ రిజర్వేషన్ల కల్పించటానికి అంబేద్కర్ రాజ్యాంగంలో 330 మరియు 332 అనే రెండు ఆర్టికల్స్ చేర్చారన్నారు.. అదే విధంగా విద్యా ఉగ్యోగాల్లో ఎస్సీ.ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ రెండు ఆర్టికల్చేర్చారన్నారు.. ఆతర్వాత బిసిలకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం ఒకప్రతిపాదన చేసి దాన్ని ఆమోదించటానికి రాజ్యంగ సభలో అంబేద్కర్ తీవ్ర పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు.. రాజ్యంగ సభలో మొత్తం 369 మంది సభ్యులు, ఉంటే ఒక బిసి సభ్యుడు కూడ లేకపోవటం గమనార్హమన్నారు.. ఫలితంగా బిసిల సమస్యలు చర్చకు రావటం లేదన్నారు. అంబేద్కర్ తయారుచేసిన బిసి గుర్తింపు ప్రతిని చూసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీలకు వెనుకబడిన వారిగా గుర్తిస్తున్నామని మరి మీరు రిజర్వేషన్లు ఇవ్వాలంటున్న ఈ బిసిలు ఎవరు? అని ప్రశ్నించారన్నారు.. పటేల్ ఒక సామాజికపరమైన విషయాన్ని లేవనెత్తారని గమనించి అంబేద్కర్ ఈ అంశాన్ని రాజ్యాంగంలో చేర్చి ఆయా కులాల అస్తిత్వాన్ని గుర్తించిన తర్వాత రిజర్వేషన్లు ఏర్పాటు చేయవచ్చన సూచించారని అన్నారు. అంతేకాకుండా కాలేల్కర్కమిషన్ సిఫార్సులు కాలగర్భంలో కలిసిపోయాయని అన్నారు.. అందుకుని బిసి మండల్ సిఫార్సు కమిషన్లు వెంటనే అమలుచేయాలని కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసన డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లె ఈశ్వర్రావు, బిసి రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ద్వారకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తాడేపల్లిలో నిరసన




**అద్దంకి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** అద్దంకి నియోజకవర్గ వైసిపిలో పరిరక్షణ సమితి పేరుతో అసమ్మతి నేతలు గత రెండేళ్ళుగా పార్టీ నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. నియోజకవర్గ ంలోని వైసిపి పార్టీ ఇన్చార్జి నిజమైన పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా గత ఎన్నికలలో తెలుగుదేశం విజయం కోసం పనిచేసిన వారిని పార్టీలోకి తెచ్చి వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నట్లు పరి రక్షణ సమితి నేతలు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పరి రక్షణ సమితి నేతలు తాడేపల్లిలో తమ నిరసన గళాన్ని విప్పారు. సి.ఎం. క్యాంపు కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా పరి రక్షణ సమితి నేతలు అటు పార్టీ కార్యాలయం వద్ద ఇటు సిఎం క్యాంపు కార్యాలయంలో తమన నిరసనను తెలియజేశారు. అద్దంకిని సేవ్ చేయండి సిఎం సార్ అంటూ ప్లాకార్డులను కూడ వీరు ప్రదర్శిస్తు నిరసన స్లోగన్స్ చేసారు. సిఎం క్యాంపు కార్యాలయం సమీపంలో మెడలో నల్ల రిబ్బన్లు వేసుకొని, నిరసన తెలియజేశారు. ముందుగా తాడేపల్లిలోని వైఎస్ఆర్ విగ్రహానికి వీరు పాలాభిషేకం చేసారు.

ఈ కార్యక్రమంలో కొరిశపాడు జడ్పిటిసి టి. వెంకటరమణమ్మ, సింగరకొండలోని అటు ప్రసన్నాంజనేయసా ్వమి ఇటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల మాజీ ఛైర్మన్లు కోట శ్రీనివాసకుమార్, జువ్వి రాము యాదవ్, వెన్నపూస జోసఫ్రెడ్డి, కరణం సుబ్బారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు జాగర్లమూడి యలమందరావు, కుందుర్తి రాఘవరెడ్డి, కొండమూరి కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, కల్లంవారిపాలెం శ్రీనివాసరెడ్డి, బ్రహ్మం, మస్తానవలి,తోపాటు పలువురు వున్నారు.

# 'శ్రీవాణి' బ్రేక్ దర్శన భక్తులకు వసతి సమస్య!

## రూ.10వేలు విరాళమిచ్చినా గదులివ్వని అధికారులు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎటువంటి సిఫార్సులు లేకుండా ఆన్లైన్లోగానీ, ఆఫ్లైన్లోగానీ శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు (10,500 రూపాయలు)బుక్చేసుకున్న భక్తులు, నేరుగా తిరుమలకు చేరుకుంటే వారికి వసతి సమస్య ఎదురవుతోంది. కనీసం ఉండేందుకు గదులు కేటాయించలేకపోతుండటంతో తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది. ఉన్నంతలో శ్రీవాణి ట్రస్ట్కు విరాళమిచ్చినా భక్తులకు కనీసం ఉండటానికి గదులు కేటాయించడం లేదంటే అతిశయోక్తిలేదు. తిరుమలలో ఇప్పుడు భక్తులు ఇదే సమస్యను లేవనెత్తుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రికగా అమలుచేసిన "శ్రీవాణి"ట్రస్ట్ క్రింద ఆన్లైన్లో ఈ టిక్కెట్లు బుక్చేసుకున్న భక్తులకు కూడా టిక్కెట్పై వసతి కల్పించే కనీస సమాచారం లేదని భక్తులు అసహనం చెందుతున్నారు. ఇంకా ఆఫ్లైన్లో(రోజుకు 400 టిక్కెట్లు) తిరుమల అదనపు ఇఒ కార్యాలయంతోబాటు రేణిగుంట విమానాశ్రయంలో (రోజుకు 100 టిక్కెట్లు)టిక్కెట్లు పొందిన భక్తులు తిరుమలకు వస్తే వసతి మాట దేవుడెరుగుఅన్నట్లు తంటాలు పడుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఏడుకొండలస్వామి దర్శనం కల్పించడంలో దళారులకు చెక్పెట్టే దిశగా అడుగులేస్తూ ఒక భక్తుడు 10వేల రూపాయలు విరాళమిస్తే ,500 రూపాయలు విఐపి బ్రేక్ టిక్కెట్కు నగదు చెల్లిస్తే వారికి ఆనందనిలయంలో కులశేఖరపడివరకు అనుమతించి దగ్గరగా దివ్యమంగళవిగ్రహరూపాన్ని దర్శించుకునేలా సౌకర్యం ఉంది. అందుకోసమే డబ్బున్న భక్తులకు శ్రీవాణి బ్రేక్ దర్శనం పేరుతో అటు ఆన్లైన్లో ఇటు ఆఫ్లైన్లో టిక్కెట్లు రోజుకు వెయ్యివరకు జారీచేస్తున్నారు. ఇందులో ఆఫ్లైన్లోనే రోజుకు 500టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ టిక్కెట్లు కోసం తిరుమలకు వస్తున్న భక్తులు బసచేయడానికి గదులు కేటాయింపులో తగిన సమాచారం ఉండటంలేదనే విమర్శలు భక్తులు వ్యక్తం చేస్తున్నారు. గదుల కొరతతోనే తిరుమలలో ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు తీసుకువచ్చిన టిటిడి అందుకు తగ్గట్లు ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిబ్రేక్ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుపతిలోనే బసచేసి మరుసటిరోజు ఉదయం 8గంటలకు తిరుమలకు చేరుకొంటే కేటాయించిన సమయానికి విఐపి బ్రేక్ దర్శనం చేసుకుని తిరుగుప్రయాణం కావచ్చనేది టిటిడి వర్గాల వాదన. అయితే భక్తులు మాత్రం ఇష్టదైవమ్ చెంత ఒకరోజురాత్రి నిద్రిస్తే తమ కష్టాలు స్వామివారికి విన్నవించుకుంటామనే విశ్వాసం కూడా ఉంది. గతంలో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు భక్తులకు సామాన్యభక్తులు బసచేసే నందకం, వకుళమాత, చివరకు ఏటిసి, ఎంబిసి వంటి గదులు కూడా కేటాయించేవారు. ఇప్పుడు ఏకంగా ఆ సౌకర్యం లేదనే టిటిడి వర్గాలు ఖరాఖండిగా చెబుతున్నారనేది శ్రీవాణి బ్రేక్ భక్తుల అసహనం. ఇప్పటికైనా టిటిడి అధికారులు శ్రీవాణి భక్తులకు వసతి కల్పనలో తగిన సానుకూలధోరణి అమలుచేస్తారనేది పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

## నర్సీపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి రాజీనామా



నర్సీపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి సోమవారం సాయంత్రం రాజీనామా చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కనకా రావుకు రాజీనామా లేఖను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కిందట పాలక వర్గం ఏర్పాటు సమయంలో ఎమ్మెల్యే గణేష్ ఆధ్వ ర్యంలో రెండేళ్ల పదవి ఒప్పంద నియామకం ప్రకారం రాజీనామా చేశానని పేర్కొన్నారు. వైసిపి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ ఆదేశానుసారం నడుచుకుని రాజీనామా చేశానని తెలిపారు. ఎమ్మెల్యే గణేష్ ఆదేశాల మేరకు పని చేస్తానన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పలనాయుడు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నర్సీపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రాంత ప్రజల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ మరిడి మాంబ ఆలయం వద్ద మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులు స్థాపించిన అన్నపూర్ణ అక్షయ పాత్ర ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ప్రాంగణం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అయ్యన్న సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి అన్నదాన కార్యక్రమం స్వయంగా పాల్గొని వడ్డించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణపై విద్యార్థినీలకు శిక్షణ



నర్సీపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యలకు సంబంధించి ఆర్ఎంఎస్ఎ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షణ అభియాన్ వారి అధ్వర్యంలో బండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ వారు థాయ్కండోలో శిక్షణ ఇస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం పెదబొడ్డేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ మెడలిస్టు అయిన వేపాడ ప్రియాంక, బొంతు మౌనికలు విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. స్కూల్ చైర్మన్ ఖేతిరెడ్డి విజయ్ మాట్లాడుతూ బాలి కలకు ఇది చక్కని అవకాశం అన్నారు. బాలికలకు ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. హెచ్ఎం వూడి అప్పారావు, ఫిజికల్ డైరెక్టర్ బుల్లబ్బాయి పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వద్దు : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వద్దని నర్సీపట్నం ఆర్డీ వో హెచ్‌వి జయరాం అధికారులకు సూచించారు. సోమ వారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ప్ర జల సమస్యలను తెలుసుకొని సావధానంగా ఆలకించి వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు సూచనలు ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల పరికరాలకు ప్రారంభిస్తున్న కలెక్టర్



పాడేరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేక చొరవతో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల పరిక రాలకు కొనుగోలు చేసి సోమ ప్రారంభించినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి. జమాల్ భాషా తెలిపారు. పరికరాలను కుటుంబ నియంత్ర ణ శస్త్ర చికిత్సలు జరిపే ఆసుపత్రులకు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధి పి.హెచ్.సిల ఔత్సాహిక వైద్యాధి కారులకు జిల్లా ఆసుపత్రి పాడేరు సూపరింటెండెంట్ డా.కె కృష్ణారావు ఆధ్వర్యంలో పాడేరులో ప్రతి బుధవారం వ్యాసెక్టామి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల ట్రెనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అల్లూరి జిల్లా పరిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వ హిస్తున్న వైద్యాధికారులు ఈ శిక్షణ ద్వారా తర్ఫీదుపొంది తమ పరిధి అర్హులైన వారికి కుటుంబ నియం త్రణ ఆపరేషన్లు జరుపవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి.జమాల్‌భాషా తెలిపారు.

## ఘనంగా పార్థసారథి స్వామి వారి తిరువీధి ఉత్సవం

మాడుగుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



శ్రీరామనవమి ఉత్సవంలో భాగంగా ఐదో రోజైనా సోమవారం శ్రీ పార్థసారథి స్వామి వారి తిరువీధి ఉత్సవం ఘనంగా జరిగిం ది. నెల రెండో తేదీ రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన తర్వాత సోమవారం కొండపై ప్రధాన ప్రవేశాది లజ హోమాలు పాలకుర్తి సుభాష్ సహకారంతో నిర్వహిం చారు. సాయంత్రం మామిడి శ్రీనివాసరావు దంగేటి మోహన్ ఆర్థిక సహకారంతో స్వామివారి తిరువీధి ఉత్సవాన్ని నిర్వహిం చారు. ఈనెల 4న స్వామి వారి సదస్య మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకుడు నున్న శ్రీనివాసచార్యులు తెలిపారు.

## ఘనంగా రెండేళ్ల వార్షికోత్సవ వేడుకలు



మాడుగుల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గ్రామపంచాయితీ పాలకవర్గాలు పగ్గాలు చేపట్టి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా సోమవారం సాయంత్రం మాడుగుల పంచా యితీ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వి.రామధర్మజాను గ్రామ సర్పంచ్ ఎడ్ల కళా వతి, ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్యాల నాయుడు సహకారంతో ఈ రెండేళ్ల కాలంలో పలు రహదారులు కాలువలు నిర్మించడం జరిగిందని రానున్న రోజుల్లో కూడా మంత్రి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టగలమని సర్పంచ్ ఉప సర్పంచ్ తెలిపారు. ఎందుకు సహకరిస్తున్న ఎంపీపీ రామధర్మజకు ఎంపీటీసీలకు, వార్డు సభ్యులకు సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎంపీటీసీలు వార్డు సభ్యులు కూడా సర్పంచి ఉప సర్పంచ్లను ఎంపీపీని సత్కరించారు. ఎంపీపీతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## కోర్టు భవన నిర్మాణాలు ప్రారంభించాలి

చోడవరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



నిర్మాణ దశలో ఉన్న చోడవరం కోర్టు సముదాయ భవ నాలను ఆగిన నేపథ్యంలో తిరిగి నిర్మాణ పనులు చేప ట్టాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధికారులకు విజ్ఞప్తి మేరకు సోమవారం విజయవాడలో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్యను కలిసి పత్రం అం దజేశారు. భవన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయి విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే డేవిడ్ పాల్గొన్నారు.

## ల్యాండ్ పూలింగ్‌పై విచారణ జరపాలి.. ఎంపీపీ కే రాంబాబుకు ఫిర్యాదు

పద్మనాభం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం గంధవ రం అలమండ నారాయణపురం గ్రామ రైతులు పద్మనాభ ఎంపీపీ కే.రాంబాబుకు ల్యాండ్ పూలింగ్ అవకతవకలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జరిగిన అవకతవకలపై విచా రణ చేపట్టి భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని వచ్చేటట్లు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోయిన రైతులు పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివయ్య సదస్యం

నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివాలయంలో శివ, పార్వతుల వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన సదస్యం (పండితసభ) కన్నుల పండువగా జరిగింది. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, వెలవలపల్లి మహేశ్, ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. కర్ణాటకు చెందిన వేదపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస కులకర్ణి, అమలాపురానికి చెందిన వేదపాఠశాల స్మార్త అధ్యాపకులు ఆకొండి సాయి శర్మ, యలమంచిలి వేదపాఠశాల విద్యార్థులు సదస్యం కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వ హించారు. వేదమంత్రోచ్ఛరణలతో నిర్వహించిన పండిత సభ ఆద్యంతం భక్తులను తన్మయత్వానికి గురి చేసింది. భక్తులకు వేదపండితుల బృందం ఏకకాలంలో ఆశీర్వచనం అందజేసింది. ఈ సంద ర్భంగా వేదపండితులను నక్కపల్లికి చెందిన శింగంశెట్టి బాపన్నశెట్టి కుటుంబసభ్యులు ఘనంగా సత్క రించారు. ఇందులో ఎంవీ రామకృష్ణ, డీవీఎస్ రావు, శింగంశెట్టి నానీ, ఉప సర్పంచ్ ప్రగడ వీరబాబు, గురుభవా నీ రాంబాబు, గోర్స అప్పలాచారి, కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.



### పిసిసి అధ్యక్షులను కలసిన
## కాంగ్రెస్ నాయకులు మేడేటి

నక్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి మేడేటి శంకర్ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీ నాయకత్వం మాకు కావాలంటూ రుద్రరాజును శంకర్ కోరారు. మీలాంటి నాయకుల వద్ద పనిచేయడం అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. మీతో నడవడానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని శంకర్ అన్నారు.

## పరీక్షలకు సహకరించండి

నక్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండలంలోని జరుగుతున్న పదో తరగతి పరీక్షలు ఉన్న కేంద్రాల సమీపంలో వ్యాపార సంస్థలను మూసివేయాలని అందుకు సహకరించాలని ఎస్సై జి.శిరీష కోరారు. మండలంలో జరుగుతున్న ఐదు కేంద్రాల్లో ఎంఈఓ డివిడి ప్రసాద్‌తో పాటు పరిశీ లించి 144 సెక్షన్ అమల్లో ఉందని వారికి తెలిపారు.

## ఆటో పల్టి.. మహిళ మృతి - 13 మందికి తీవ్ర గాయాలు



వి.ఆర్.పురం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి నుండి చింతూరు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారిపై అన్నవరం గ్రామం శివారులో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రేఖపల్లి నుండి గుర్రంపేట వైపు వెళ్తున్న ఏపి 31, టి కె0800 అనే నెంబర్ గల ఆటో అతి వేగంగా వెళ్తు మూల మలుపువద్ద పల్టీ కొట్టింది. ఈ దుర్ఘటనలో చిచ్చడి గౌరమ్మ (45) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మొట్టం సీతమ్మ, పాయం ప్రవీణ్ కుమార్ అనే ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా, పాయం ప్రవీణ్ కుమార్ పరిస్తితి విషమంగా ఉండటంతో, అక్కడి నుండి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు. మొట్టం సీతమ్మకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స కొన సాగుతుంది. ఈ ప్రమాదంలో గాయపడిన కె.మహాలక్ష్మి, పి.శిరీష, సి.హెచ్ సహదేవుడు, కె.అశ్విత, కె.వెంకమ్మ, పి.రాజేశ్వరి, ఎ.మీనాక్షి, ఎం.మల్లిక, ఎం.మధుశ్రీ, ఎన్.సుమలత, కె.సునీత, ఎన్.వినోద్ అనే క్షతగాత్రులకు రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. మృతురాలు గౌరమ్మకు భర్త సహదేవుడు, సారమ్మ, రాజు అనే అమ్మాయి, అబ్బాయి ఉన్నారు.

## ఫుట్‌పాత్ పలకలు బాగుచేయాలని వినతి

పీఎం పాలెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మధురవాడలో కొమ్మాది నుంచి క్రికెట్ స్టేడియం వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ పలకలు విరిగిపోయి కొన్ని చోట్ల ఫుట్‌పాత్ పలకలు లేక నడిచే వృద్ధులకు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమ స్యను పరిష్కరించాలని విశాఖ పార్లమెంట్ జిల్లా వైస్‌ప్రె సిడెంట్ టి.ప్రదీప్ కుమార్ జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని ఇచ్చారు. గతంలో పలుపార్లు ఈ సమస్యను పరిష్కరించాలని కోరామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు తాతపూడి ప్రదీప్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పోతిన పైడారాజు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా వాహనాల ఇ-వేలం

పీఎం పాలెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు విశాఖపట్నం జిల్లాకు సంబంధించి పనిచేయని 21 వాహనాలు కొనుగోలు పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా ఇ-వేలంలో విక్రయించుటకు నిర్ణయించారు. ఇందులో తొలి విడత వేలంలో 9 వాహనాలు అమ్మబడినవని మిగిలిన 12 వాహనాలను కొనుగోలు పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా ఇ-వేలం లో విక్రయించడానికి నిర్ణయించారని 12 ఏప్రిల్‌న ఉదయం 11 నుంచి సాయంత్రం 5గం. వరకు జరుగునని వివరాల కొరకు ఆంధ్రప్రదేశ‌ ప్రభుత్వం ఇ-వేలం పోర్టల్ కొనుగోలు.ఏపి. జివోవి.ఇన్ నందు పరిశీలించగలరని వేలం అన్ని నియమ నిబంధనలపై వెబ్‌సైట్‌లో లభించునని తెలిపారు.

## మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ ఆక్ట్ కమిటీ సమావేశం



పీఎం పాలెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన వారి సమావేశ మందిరంలో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ ఆక్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డా.పి. జగదీశ్వర రావు మాట్లాడుతూ 29 ప్రైవేటు హాస్పిటల్స్ వారు ఎంటిపి పర్మిషన్ కొరకు దర ఖాస్తు చేశారన్నారు. గైనకాలజీ టీం సభ్యులు ఈ ఆసు పత్రులను సందర్శించి ఎంటిపికి సంబంధించిన వైద్యుల అర్హతలను, దానికి సంబంధించిన పరికరాలు ఉన్నవో లేవో పరిశీలించి నివేదిక సమర్పించారన్నారు. ఈ నివేదిక ఈ సమావేశంనందు చర్చించి అనుమతులివ్వడం జరుగుతుందని ఈ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎంటిపిలు సాధ్యమైనంత వరకు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంనందు కేజీహెచ్ గైనకాలజిస్టు డా.ఐ.వాణి, డా.బి.ఉమాపతి, వుమెన్ హెల్త్ ఆఫీసర్ మురళీ, డా.టి.వి.శ్రీకృష్ణ, బి.నాగేశ్వరరావు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 19న రక్తదాన కార్యక్రమం

అరకులోయ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళా శాలల ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 19న రక్తదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులకు, సిబ్బందికి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ కో-ఎడ్యుకేషన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత ఆధ్వర్యంలో పంపిన ప్రశంసా పత్రాలను ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఎఎస్సార్ జిల్లా వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, కో- ఆర్డినేటర్ ఎన్.కోటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ కో-ఆర్డినేటర్ పి.సుందరీరాణి, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయ లక్ష్మి పాల్గొన్నారు. రక్తదానం చేసిన మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.చలపతిరావుకి, కళాశాల తెలుగు ఉపన్యాసకులు బి.గురవయ్యకి, రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పద్మనాభం తహశీల్దార్‌కు భూకబ్జాలపై
## అఖిలభారత మానవ హక్కుల సంఘం ఫిర్యాదు



పద్మనాభం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండల తహశీల్దారుగా ఇటీ వల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తోట శ్రీవల్లి ను అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరినాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఏఐహెచ్ఆర్ఏ జిల్లా ప్రతినిధి గౌరినాయుడు పద్మనాభం మండలంలో గల బాంధేవపు రం, రెడ్డిపల్లి తదితర గ్రామ రెవెన్యూ పరిధిలో గల కోట్లకు విలువ చేసే ప్రభుత్వ భూములను కొంతమంది భూకబ్జాదారులు రాజకీయ అండతో ఆక్రమిస్తూ, అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా అనుభవిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ శ్రీవల్లి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు మానవ హక్కుల సంఘం గౌరి నాయుడు తహశీల్దార్ శ్రీవల్లికి లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. తక్షణమే పద్మనాభం మండలం భాందేవపురం, రెడ్డిపల్లి తదితర గ్రామ రెవెన్యూ పరిధిలో ఆక్రమణకు గురవుతున్న, ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు తహశీల్దార్ శ్రీవల్లి సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.



రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప వాణిని మర్యాదపూర్వకంగా నక్కపల్లి వద్ద కొద్దిసేపు ఆగిన ఆమెను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ కలిసిన దృశ్యం (నక్కపల్లి,ప్రభాతవార్త)

## బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా విశాఖలో అఖిలపక్ష భేటీ

### తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో అఖిలపక్షాలు కుల సంఘాల నేతలతో సమావేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో బీసీల హక్కుల సాధన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో బీసీ నేతల కులసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా బీసీల హక్కుల హననం జరుగుతుంది. దశాబ్దాలుగా బీసీలు స్థానిక సంస్థల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు కోల్పోవడం ద్వారా సర్పంచులు, ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపాలిటీలో దాదా పు 17,000 మందికి రాజకీయ అవకాశాలు కోల్పోయారని దీనికి రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతే కారణమని సబ్ ప్లాన్ నిర్వీర్యమైందని కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాల తయారయ్యాయని 30కి పైగా సంక్షేమ పథకాలు, విద్యా పథకాలు రద్దు చేయడంతో విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలు అన్యాయం అవు తున్నారని పలువురు బీసీ నేతలు కుల సంఘ పెద్దలు ఆక్షేపించారు. కార్పొరేషన్లకు చైర్మన్లు డైరెక్టర్లను నియమించినట్లు పేర్కొన్న ప్రస్తుత ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ల ద్వారా ఎంత ఖర్చు చేసింది ఎంత మందికి స్వయం ఉపాధి కల్పించినది అనే విషయం ఎందుకు చెప్పడం లేదని 2023-24 ఆర్థిక సంవ త్సరంలో కార్పొరేషన్‌లకు మొత్తంగా కేటాయించింది 30 కోట్లు కూడా లేదని ఇదేనా బీసీలను ఉద్ధరిం చడం అని పలువురు కుల సంఘ నేతలు ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 25 కార్పొరే షన్‌లో ఉన్నప్పటికీ అప్పటి బడ్జెట్ మేరకు కార్పొరేషన్ రుణాలిచ్చి యువతను స్వయం ఉపాధి వైపు అడుగులు వేయించారు. జనగణన పేరుతో దేశం వ్యాప్తంగా డిమాండ్ వినిపిస్తోంది. జనగణన చేయాల ని ఆ మేరకు జనాభా దామాషా ప్రకారం సప్లై ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా గతంలో తీర్మానం చేసింది అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ తీర్మానం విషయంలో కేంద్రాన్ని ఒత్తిడి చేసి హక్కుగా సాధించా ల్సింది పోయి మరోసారి తీర్మానం చేసి బీసీలను మోసం చేసిందని మరోవైపు దేశవ్యాప్తంగా బీహార్ ఒడిశా సహా పలు రాష్ట్రాలు జనగణనకు సిద్ధమయ్యాయి కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇంకా తిరుమల పేరు తో కాలయాపన చేయడం బీసీలను అవమానించడమేనని రాష్ట్రంలో ఉన్న దాదాపు 142 కులాల్లో 90 కులాలకు పైగా ఇప్పటివరకు ఏ వర్గం వారు కూడా చట్టసభల్లో గాని, ఏ ఇతర రాజకీయ పదవుల్లో గాని కనీసం కూడా ప్రాధాన్యత పొందలేదని రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు దశాబ్దాలుగా వెనుకబడే ఉండడం ఓటర్లుగా మిగిలిపోవడం అత్యంత బాధాకరమని 75 సంవత్సరాలు స్వాతంత్ర ఉత్సవాలు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ బీసీల్లోని కోట్ల మంది జనం అసలు రాజకీయం అంటే కూడా తెలియని దుస్థితిలో ఉండడం ప్రజాస్వామ్య దేశంలో ఒక వర్గానికి జరుగుతున్న అన్యాయానికి అర్థం పడుతోందని ఈ గణాంకాలు సరిపోవా బీసీల జనగణన పూర్తి చేసి వారికి రాజకీయ ఆర్థిక సామాజిక తోడ్పాటు అందించడానికి, ఇప్పటివరకు బీసీల్లోని కులాలన్నీ విడివిడిగా ఉండటం, విడిపోయి బలహీన పడటంతోనే జనాభాలో సగం ఉన్నప్పటికీ రాజకీయంగా అవకాశాలను చేజిక్కించుకోలేకపోతున్నామని ఇప్పటికైనా అన్ని కులాలు ఏకమై బీసీలకు అండగా నిలిచే పార్టీలతో నడవడం ద్వారానే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని బీసీల భవిష్యత్తు బంగారమయం కావాలంటే రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు కల్పించే వ్యక్తులతోనే అడుగేయనున్నట్లు సమావేశంలో నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు 10 తీర్మానా లను ఆమోదించారు. వీటిలో సమగ్ర జనగణన జరగాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా తమాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని, గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన సబ్‌ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలని బీసీ కార్పొరేషన్లకు జనాభా తమాషా ప్రకారం నిధులు కేటాయించి స్వయం ఉపాధి కల్పించాలని రద్దు చేసిన 30 బీసీ పథకాలను పునరుద్ధరించాలని విదేశీ విద్య స్కిల్ డెవలప్‌మెంట్ స్టడీ సర్కిల్స్ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలను పునరుద్ధరించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీలపై దాడుల నియంత్రణకు అట్రాసిటీ చట్టం తీసుకురావాలని చట్టసభల్లో ఇప్పటివరకు ప్రాధాన్యం లభించని బీసీ కులాలన్నింటికీ రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ లాంటి పథకాలతో యాం త్రిక పరికరాలను సబ్సిడీతో అందించాలని వారిని ఆర్థికంగా పురభివృద్ధిలో నడిపించాలని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తొలిప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం జనసేన, విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు దువ్వవరపు రామారావు, డాక్టర్ వేపాడ చిరంజీవి రావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కొంద్రు మురళి, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జి, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు ద్వారపూడి జగదీశ్వరరావు, రాష్ట్ర బిసి నాయకులు, పూడి కోటేశ్వరరావు, రాజమండ్రి నారాయణ, తమ్మిన విజయ్ కుమార్, అనసూరి మధుసూదన్ రావు, గొల్లంగి ఆనంద్ బాబు, మొల్లి లక్ష్మణరావు, సిపిఐ ఎం.పైడ్రాజు, సిపిఎం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డులను పునరుద్ధరించాలి : ఎంపిడివో డి.సీతారామరాజు



నక్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విధిగా ఆయుష్మాన్ భారత్ కార్డుల పునరుద్ధరణ ప్రక్రి యను పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం ఆయన మండల పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి పి.వెంకట నారాయణ సహా పంచాయితీ కార్యదర్శులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులు తదితర కీలక అంశాల గురించి సమీక్షించారు. ప్రధానంగా అన్ని పంచా యితీల్లో ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పంచాయితీ గ్రామాల్లో శతశాతం పన్నుల వసూలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టడం ద్వారా అన్ని వీధులను పరిశుభ్రంగా తీర్చి దిద్దాలని సూచించారు. గ్రామస్తుల నుంచి స్పందనలో వచ్చిన విజ్ఞప్తులను పెండింగ్ అనే సమస్య రానీయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కార్యదర్శులను ఆదేశించారు.

## నక్కపల్లిలో ప్రశాంతంగా ఆరంభమైన టెన్త్ పరీక్షలు

### నాలుగు పరీక్ష కేంద్రాల్లో 1085 మంది విద్యార్థులు హాజరు -పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ -144 సెక్షన్ విధింపు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో పకడ్బంధీ ఏర్పాట్లు

నక్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా నాలుగు కేంద్రాల్లో నిర్వ హించిన 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని జెడ్పీహెచ్ఎస్ నక్కపల్లి, వేం పాడు, గోడిచెర్ల, మండల కేంద్రంలో గల ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో 1095 మంది విద్యార్థులకు గాను పదిమంది గైర్హాజరు కాగా 1085 మంది, 22 మంది ప్రైవేటు విద్యార్థులకు గాను 7 గైర్హాజరు కాగా 15 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు స్థానిక విద్యాశాఖ అధికారి డివిడి ప్రసాద్ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండగా స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శిరీక్ష పరిరక్షణలో అన్ని పోలింగ్ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో డి.సీతారామరాజు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఎంవిఎస్ నీర జ సహా మండలి విద్యాశాఖ డివిడి ప్రసాద్‌లు మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాలు సందర్శించి ఆయా కేంద్రాల్లో గల ఏర్పాట్లు పరీక్షలు జరుగుతున్న తీరు తెన్నులను పర్యవేక్షించారు. పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు వీలుగా అన్ని పరీక్ష కేంద్రాల్లో తాగునీరు సహా వైజాగ్ సిబ్బందిని సమాయత్తం చేసి ఉంచారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ మండల వ్యాప్తంగా జరుగుతున్న పరీక్ష కేంద్రాలకు తరలి ఆయా కేంద్రాలను తనిఖీ చేశారు.

## బెంచ్ సహకారంతో బార్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - జూనియర్ల సంక్షేమమే లక్ష్యం
### - బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో పలు సమస్యల పరిష్కారానికి బెంచ్ సహకారంతో అవిరళకృషి చేస్తానని గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,జిల్లా బార్ అసోసియేషన్ల ఫెడరేషన్ చైర్మన్ కె.వి.కె.సురేష్ పేర్కొన్నారు. 2023-24సంవత్సరానికి జరిగిన బార్ ఎన్నికల్లో విజయం సాధించిన సురేష్, ఆయన కార్యవర్గం సోమవారం సాయంత్రం బార్ అధ్యక్ష చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టులో నెలకొని ఉన్న పలు న్యాయవాద సమస్యలను పరిష్కరిస్తానని వందలాదిగా వచ్చే కక్షిదారులకు కూడా సౌకర్యవంతంగా ఉండే అంశాలను కోర్టుల పరిపాలన విభాగంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.జూనియర్ న్యాయవాదుల సంక్షేమానికి చట్టాలపై మరింత అవగాహనకు తరగతుల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.బాధ్యతల స్వీకరణ అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధిని మర్యాదపూర్వకంగా కలిశారు.బార్ ఉపాధ్యక్షుడు దాసరి ఉమామహేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.వంశీకృష్ణ, సంయుక్తకార్యదర్శి షేక్ నైనా,కోశాధికారి జి.విజయ రాజ్‌కుమార్, గ్రంథాలయ కార్యదర్శి గేరా శ్యామ్‌రత్నరాజ్,క్రీడా సాంస్కృతిక కార్యదర్శి గాలి అశోక్ ఆనంద్,మహిళా ప్రతినిధి మద్దుర్తి స్వాతి,సీనియర్ కార్యవర్గ సభ్యులు మాదాల ఆదిలక్ష్మి,గురజాల అనురాధ,జి. విజయకుమార్, పారి బాబురావు, జూనియర్ కార్యవర్గ సభ్యులు పూదోట రాజేష్‌లింగం, రాయపూడి శ్రీనివాసరావు, గౌరవనేని శ్రీలక్ష్మి, మహిళా కార్యవర్గ సభ్యురాలు పరుచూరి కుమారి నంద,తదితరులు పాల్గొన్నారు.



## పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**గరుగుబిల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. పదోతరగతి పరీక్షలు సోమ వారం నుండి ప్రారంభమైన సంగతి విదితమే. విద్యార్థుల ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 18వ తేదీ వరకు పదోతరగతి పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలు మొత్తం 8 రోజులు జరుగుతాయని, ప్రతి రోజూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టిసిలో ఉచిత ప్రయాణం ఉందని ఆయన పేర్కొన్నారు. అన్ని రూట్ లలో ఆర్.టి.సి బస్సులను విధిగా నడపాలని ప్రజా రవాణా అధికారిని ఆదేశించామన్నారు. జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 210 పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఆయన చెప్పారు. 5,272 మంది బాలురు, 5,442 మంది బాలికలు రెగ్యులర్ విద్యార్థులుగా, 70 మంది ప్రైవేట్ విద్యార్థులు వెరసి 10,784 మంది విద్యార్థులు జిల్లాలో పరీక్షలు రాస్తారన్నారు. ఏపి ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్షలకు 6 కేంద్రాలు, ఇంటర్ పరీక్షలకు 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 751 మంది పదవ తరగతి, 479 మంది ఇంటర్ పరీక్షలు రాస్తారని చెప్పారు. 650 మంది ఇన్విజిలేటర్లను, 12 మంది రూట్ అధికారులను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని వివరించారు. పరీక్షా కేంద్రాలకు కిలో మీటర్ దూరం పరిధిలో జెరాక్స్ దుకాణాలు మూసి వేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ అన్నారు.

## ఒరిస్సా సరిహద్దు తేల్చకుంటే జరిగేది కురుక్షేత్రమే

### – రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు



**సాలూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** అపర ఖనిజ సంపద గనులు ఉన్న ఒరిస్సా ఆంధ్ర సరిహద్దు కొటియా వివా దాస్పద ప్రాంత గ్రామాలను ఒరిస్సా యంత్రాంగం, అధికారులు దౌర్జన్యంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర రిపబ్లిక్ పార్టీ కార్యదర్శి గొంప. ప్రకాశరావు ఆరోపించారు. సోమవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి నరేంద్ర ప్రధాన్ ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల గ్రామాలలో ప్రవేశించి ఆంధ్రా అధికారులను గో బ్యాక్ ఆంధ్రా నినాదాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. సుప్రీంకోర్టులో స్టేటస్కో ఉండగా అంతే కాకుండా దశాబ్దాల పాటు కోర్టులో విచారణలో ఉండగా కేంద్రమం త్రి ఆంధ్ర అధికారులు ఆంధ్రా గో బ్యాక్ అని బెదిరించ డం సుప్రీంకోర్టు తీర్పును ఎదిరించినట్లేనని వెంటనే ప్ర ధానమంత్రి నరేంద్ర ప్రధాన్ ను కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఒడి స్సా, ఆంధ్ర సీఎంలు కొటియా వివాదంపై చర్చలు జరిపారని, చర్చిలు జరిగిన మూడు రోజుల్లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఒరిస్సా అధికారులు చెక్ ఫోస్ట్ పెట్టారని ముఖ్యమంత్రుల ఆంతర్యం ప్రజలకు తెలియా లన్నారు. కొటియా సరిహద్దు వివాదం వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, ఆంధ్రలో ఉన్న పార్టీలు డిప్యూటీ సీఎం పీడి. రాజన్నదొరకు మద్దతుగా నిలిచి ఈ వివా దం నాలుగు కోట్ల ఆంధ్రుల సంపదగా భావించి మరో కురుక్షేత్ర సంగ్రామానికి మద్దతు తెలపాలని కోరారు.


## పైపులైన్ల పనులకు శంకుస్థాపన



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నగరంలో 44వ డివిజన్ అయ్యన్న పేటలో 4 లక్షల రూపాయలతో చేపట్ట నున్న పైపులైన్లు ఏర్పాటు పనులకు మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపన చేశారు. అయ్యన్నపేటలోని రాజవీధి, కొత్త వీధి ప్రాంతాలలో పైప్ లైన్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గ హంగులు ఏర్పాటు చేసేందుకు నగరమంతా అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. ప్రధాన జంక్షన్ లను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయన్నారు. శంకుస్థాపన వారోత్సవాల పేరిట మూడున్నర కోట్ల రూపాయలతో 50 పనులు చేపడుతున్నట్లు చెప్పారు. త్వరలోనే ప్రారంభ వారోత్సవాలను కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. వార్డు పర్యటనలు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వారి అవసరాలను తీర్చుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించినట్లయితే నగరం మరింత సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతి దేవి,స్థానిక కార్పొరేటర్ సైలాడ ఈశ్వరమ్మ, జోనల్ ఇన్చార్జ్ లు దూబే, తమ్ము,కోఆప్షన్ సభ్యులు రహీం, వైసీపీ నాయకులు సైలాఢ సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీనీ ఢీ కొట్టిన మరో లారీ

### – డ్రైవర్ మృతి



**రామభద్రపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రామభద్రపురం పెట్రోల్ బంకు వద్ద ఈరోజు తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. డ్రైవరు నల్గొండ జిల్లా రాముల నాయక్ పోలీసులు గుర్తించారు. లారీ క్యాబ్లో ఇరుక్కున్న డ్రైవర్లు అతి కష్టం మీద జెసిబి సహాయంతో బయటకు ఎస్ఎస్ సురేందర్ నాయుడు పోలీస్ సిబ్బంది తీశారు.

## నేడు పెద్ద ఎత్తున శ్రమదానం




**పార్వతీపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద్దఎత్తున "శ్రమదానం" కార్యక్రమం చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో మాట్లాడుతూ పార్వతీపురం పట్టణానికి జిల్లా కేంద్రానికి ఉండాల్సిన హంగులు ఉండాలన్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకు 'శ్రమదానం' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణ, చుట్టుప్రక్కల, ఇతర జిల్లాల్లో శ్రమదానం జరుగుతుందని ఆయన అన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఉద్యోగులను బృందాలుగా విభజించి ఒక్కో బృందానికి ఒక్కో ప్రాంతాన్ని ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. బాగా చేసిన బృందానికి బహుమతులు యోచిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతివారం శ్రమదానం చేసి కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. పట్టణ పారిశుధ్యం, సుందరీకరణలో భాగంగా శ్రమదానం కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పట్టణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రహరీ, గేట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 5వ తేదీన ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నేడు మాంస విక్రయాలు చేపట్టరాదు

**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మహావీర్ జయంతి సందర్భంగా మంగళవారం నగరంలో ఎక్కడ మాంస విక్రయాలు చేపట్టరాదని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డా.సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. మాంసవిక్రయదారులపై సమాచారాన్ని గమనించి ఏ ఒక్కరు చికెన్, మటన్ వంటి మాంస విక్రయాలు చేపట్టకూడదని తెలిపారు. నిబంధనలకు అతిక్రమించి మాంసవిక్రయాలు జరిగినట్లు గమనిస్తే చట్ట పరకారం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మాంస విక్రయాలు ఎక్కడైనా జరిగినట్లు ప్రజలు గమనిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రకటనలో కోరారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే

## ఆయా, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి

### – ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కె.స్రవంతి



**విజయనగరంటౌన్, ఏప్రిల్3 (ప్రభాత వార్త) :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయా, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్స్ ఆయా, స్లీపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కె.స్రవంతి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్లో భాగంగా ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలో శుభ్రం చేయుటకు ఆయాలను నియమించడం జరిగిందని వీరికి కేవలం ప్రభుత్వం 6000 రూపాయలు వేతనం ఇవ్వడం అన్యాయమన్నారు. పారిశుధ్య కార్మికులుగా వీరిని గుర్తించి పారిశుధ్య కార్మికులకు వర్తించే జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న పాత వేతనాలు వెంటనే విడుదల చేయాలని, 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో అదనంగా మరో ఆయాను ఏర్పాటు చేయాలన్నారు. 108 జీవో ప్రకారం 11,500 వేతనం ఇవ్వాలని, ఆయాలపై విద్యా కమిటీ కమిటీ ప్రమేయం లేకుండా ఒక్కసారి నియమించిన ఆయాను 62 సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు తొలగించరాదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి గుర్తింపు కార్డు ఇవ్వాలని నాణ్యమైన యూనిఫామ్ అందించాలన్నారు. అమ్మఒడి నుండి కాకుండా ప్రత్యేకంగా టాయిలెట్ మెంటైనెన్స్ కింద బడ్జెట్ కేటాయించి నెలనెలా వేతనాలు చెల్లించాలన్నారు. వెంటనే ఆయాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంకి లక్ష్మి, ఎం.సరస్వతి పాల్గొన్నారు.

## వార్డు స్థాయిలో కూడా పక్కాగా పని చేయాలి

### టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్ఛార్జ్ కర్రోతు బంగారు రాజు, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్



**డెంకాడ, ఏప్రిల్3 (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు స్థాయిలో కూడా సమర్థవంతంగా పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్ ఛార్జ్ కర్రోతు బంగారు రాజు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల టిడిపి కార్యాలయంలో ఓటర్ల జాబితా పరిశీలన, హౌస్ మ్యాపింగ్పై మండల పార్టీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు అధ్యక్షతన నియోజకవర్గస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. వార్డు స్థాయిలో పార్టీ ఆదేశాల మేరకు ఎలా పని చేయాలి, వాటిని సాంకేతిక పరిజ్ఞానం జోడించి తిరిగి పార్టీకి ఎలా పంపాలని దానిపై వివరించారు. కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యం, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పాణిరాజు, పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాద్, పార్టీ నాయకులు బైరెడ్డి లీలావతి గేదెల రాజారావు, కడగల ఆనంద్, రాజప్పన్న, చీకటి సుహాసిని, విక్రమ జగన్నాథం, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ఛార్జులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

### గురుగుబిల్లిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి శ్రీకారం



**మెరకముడిదాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలో గరుగుబిల్లిలో సోమ వారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మకానికి, విశ్వసనీయతను నిలువుటద్దం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత బడుగు, బలహీనవర్గాలకు ప్రభుత్వంపై అపారమైన నమ్మకం ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి పార్టీలకతీతంగా, పారదర్శకంగా సంక్షేమ పథక ఫలాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరావు, శిరివూరి రమణరాజు, బూర్లె నరేష్‌కుమార్, కె.ఎస్.ఆర్.కె ప్రసాద్, గరుగుబిల్లి ఎంపిటిసి చందక చిరంజీవి నాయుడు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**దత్తిరాజేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోగల మానాపురం సంత సమీపంలో శ్రీ వాసవి కళ్యాణ మండపం వద్ద గుర్తు తెలియని వ్యక్తి నిన్న రాత్రి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. సోమవారం ఉదయం స్థానిక ప్రజలు ఆవ్యక్తిని చూసి 108 కాల్ చేసి ఆసుపత్రికి పంపగా వైద్యుడు అతను చనిపోయినట్లు నిర్ధారించారు. గ్రామ రెవెన్యూ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఇతను ఆచూకీ తెలిసిన వారికి మాకు వెంటనే తెలియ పరచాల్సిందిగా పోలీసులు అన్నారు.

## మహంకాళమ్మ హుండీ ఆదాయం 3 లక్షలు



**గజపతినగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని దావాలపేట పంచాయతీ పరిధిలోగల శ్రీ మహంకాళమ్మ దేవాలయం హుండీ ద్వారా సంవత్సర ఆదాయం మూడు లక్షల 1850 రూపాయలుగా చైర్మన్ కన్నం నాయుడు సోమవారం తెలిపారు. సోమవారం ఉదయం హుండీని తెరిచి గ్రామ పెద్దలు బూడి వెంకటరావు ,చైర్మన్ కన్నంనాయుడు, దేవస్థానం ఈవో, సిబ్బంది సమక్షంలో లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం లెక్కించిన ఆదాయాన్ని వెల్లడించారు.

## నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

**మక్కువ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మహిళా సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరుగనున్నట్లు ఎపిఎం సన్నిబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర చేతుల మీదుగా అందరికీ మహిళా సభ్యులందరికీ చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖాధికారులు మహిళా మండలి సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### – జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో ఎంపిపి



**బొబ్బిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలో ప్రచారం చేయడం మన కర్తవ్యమని ఎంపిపి లక్ష్మి అన్నారు. సోమవారం మండలంలో కారాడ, పిరిడి, అలజంగి, కమ్మవలస, శివడవలస గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసారు. ప్రజలకు అర్ధమైన రీతిలో తెలియజేసారు. మండల కన్వీనర్ తమ్మిరెడ్డి ధామోదరరావు, మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసి సంకిలి శాతంకుమారితో కలసి గృహ సారదులు, వాలంటీర్లు మమేకపై ఈనెల 7న నిర్వహించు జగనన్న మా భవిష్యత్ ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 04 ఏప్రిల్ 2023

## బాలల హక్కుల పరిరక్షణా చర్యలు భేష్

### – నేషనల్ చైల్డ్ రైట్స్ సంస్థ సభ్యులు డాక్టర్ ఆనంద్



**విజయనగరం, ఏప్రిల్3 (ప్రభాత వార్త) :** జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలు అభినందనీయమని, నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్సిపిసిఆర్) సభ్యులు డాక్టర్ ఆర్.జి.ఆనంద్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించి, జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి పెట్టామని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. బాల్యవివాహాలకు సిద్దపడిన తల్లితండ్రులకు అవగాహన కల్పించి, వాటిని ఆపివేయిస్తున్నామన్నారు. ముఖ్యంగా బాలికా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, బాలురతో సమానంగా బాలికలు కూడా డిగ్రీ లేదా ఇతర ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వన్‌స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతోందని, చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని కలెక్టర్ అన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని వివరించారు. జిల్లాలో చేపట్టిన చర్యల పట్ల ఎన్సిపిసిఆర్ సభ్యులు ఆనంద్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణా సంస్థ ఛైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా ఛైర్మన్ హిమబిందు, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, సిపిఓ పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు



**శృంగవరపుకోట, ఏప్రిల్3 (ప్రభాత వార్త) :** ఎస్.కోట పట్టణం పరిధిలో జలగల బంద వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మూల బొడ్డవర గ్రామానికి చెందిన కుంచు చిన్నయ్య, ఆయన కుమారుడు రవి ఇద్దరూ మొటారుసైకిల్‌పై ఎస్.కోట నుంచి తమ స్వగ్రామానికి మూలబొడ్డవర వెలుతుండగా అకస్మాత్తుగా జలగలబంద వద్ద రోడ్డు పక్కన ఉన్న సిమ్మెంటు పైపులను డీకొన్నారు. దీంతో తండ్రి కొడుకులు చిన్నయ్య, రవికి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల 108 వాహనానికి సమాచారం అందించడంతో 108 సిబ్బంది గాయపడిన ఇద్దరిని ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రికి తరలించారు. ఇద్దరిలో తండ్రి చిన్నయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా పదోతగతి పరీక్షలు ప్రారంభం



**శృంగవరపుకోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని మొత్తం 21 ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్‌కు సంబంధించి 916 మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొన్నారని ఎంఇఒ పి.సత్యనారాయణ తెలిపారు. ఇందులో17 స్కూల్స్‌కు చెందిన 845 మంది విద్యార్థులు ఎస్.కోటలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాశారన్నారు. ఇక మిగిలిన 171 మంది(వీరనారాయణం, తిమిడి, కొట్టాం, ఏపిఆర్ఎస్ తాటిపూడి బాలికల)స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు వేపాడ, జామి, గంట్యాడ మండలాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు.ఎస్.కోటలో నిర్వహించిన పరీక్షా కేంద్రాలను రాష్ట్ర, జిల్లా స్థాయి (ఫ్లయింగ్ స్క్వాడ్) అధికారులు పరిశీలించారని తెలిపారు. పరీక్షా కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ తారకేశ్వరరావు పర్యవేక్షణలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.దీంతో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.


## ప్రథమ చికిత్స శిబిరాలను పరిశీలించిన డిఐఓ



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పట్టణంలో పలు పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స శిబిరాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు పరిశీలించారు. పదోతరగతి పరీక్షలు నేటి నుండి జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు సూచనలు మేరకు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు డిఐఒ పట్టణంలో పలు ప్రథమ చికిత్స శిబిరాలను పర్యవేక్షించి మందులను పరిశీలించారు. ముఖ్యంగా డీ హైడ్రేషన్ , వికారం, గ్యాస్ట్రిక్ సమస్యలు, తలనొప్పి, జ్వరం తదితర సమస్యలకు ప్రాథమికంగా అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేశారని, పరీక్షలు ముగిసేంత వరకు శిబిరాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

### – డీసీసీబీ ఛైర్మన్ వి.వి.చినరామునాయుడు



**వేపాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలపై గృహ సారథలు, వాలంటీర్లు, ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని డీసీసీబీ ఛైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు కోరారు.మండలంలోని నీలకంఠరాజపురం సచివాలయ పరిధి లోని గృహసారదులు, వాలంటీర్లతో సోమవారం గ్రామంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీబీ ఛైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు.కుల మతాలకు, వర్గాలకు, రాజకీయాలకు అతీతంగా మంజూరు చేస్తున్న దృష్ట్యా వైస్ జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే భాద్యత మీరంతా తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వంపై టీడీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని వేచలపు పిలుపునిచ్చారు.కొత్తవలస మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ మూకల కస్తూరి మాట్లాడుతూ జగన్ వెంటే జనం ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు తథ్యమన్నారు. మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు మాట్లాడుతూ గృహ సారదులు, వాలంటీర్ల విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో చినగుడిపాల సర్పంచ్ భోజంకి రాము నాయుడు, ఎన్.కె.ఆర్. పురం సర్పంచ్ గొటివాడదేవి, ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, సచివాలయం కన్వీనర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ బోని బంగారునాయుడుకు ఘన సత్కారం

### – ఎంఎల్ఎ, ఎంఎల్సిల చేతుల మీదుగా పురస్కారం అందజేత

### – ఘనంగా 'ఉషోదయ' 35వ వార్షికోత్సవం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** గురువులను సత్కరించడం మంచి సాంప్రదాయమని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఆ గ్రామ ఉషోదయ యూత్ అసోసియేషన్ 35వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)తో కలిసి గ్రామానికి చెందిన రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ బోని బంగారు నాయుడు మాస్టారు, సత్యవతి దంపతులను ఘనంగా సత్కరించారు. దుశ్శాలువతో సత్కరించి ఉషోదయ తరపున జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బడ్డుకొండ మాట్లాడుతూ డాక్టర్ బంగారునాయుడు మాస్టారు చేసిన సేవలను ఉషోదయ యూత్ ప్రతినిధులు గుర్తుంచుకుని జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేయడం వారి విజ్ఞతకు, విధేయతకు నిదర్శనంగా నిలుస్తున్నదని అన్నారు. యువత గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఉషోదయ భవనానికి మరమ్మత్తుల కోసం 2 లక్షల రూపాయిల నిధులను మంజూరుచేస్తానని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ జరజాపుపేట ను తన స్వంత గ్రామంగా భావిస్తున్నానన్నారు. అన్ని కార్యక్రమాల్లో తనను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాలకు తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని అన్నారు. సత్కార గ్రహీత డాక్టర్ బంగారునాయుడు మాస్టారు మాట్లాడుతూ జరజాపుపేటతో పాటు ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు అందించిన మాజీ మంత్రి, స్వర్గీయ పెనుమత్స సాంబశివరాజు విగ్రహాన్ని నెల్లిమర్లలో ఏర్పాటు చేయాలని సూచించారు. కడలి ప్రకాశరావు, మిమ్స్ మెడికల్ కళాశాల హెచ్ఆర్ విభాగం జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ మద్దిల వాసు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తిలను, కౌన్సిలర్లు కింతాడ కళావతి, పాండ్రంకి సత్యవతి, అవనాపు సత్యనారాయణ, నల్లి కృష్ణవేణి, తుమ్ము భారతి, మాత సంధ్య, టిఎల్ఎఫ్ అద్యక్షురాలు కనకల హైమావతి, పోలిస్ కానిస్టేబుల్ ఎరుబోతు సురేష్‌కుమార్, కడలి వెంకటేశ్వరరావు, నామాల తిరుపతిరావులను ఎంఎల్సి సురేష్‌బాబు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఉషోదయ ప్రతినిధులు బొలే ఆదినారాయణ, మద్దిల ప్రసాదరావు, బొలే రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు స్వచ్ఛంద కార్యకర్తలకు సన్మానం



**బొబ్బిలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పలు స్వచ్ఛంద కార్యకర్తలకు జేడి లక్ష్మీనారాయణ చేతులు మీదుగా సన్మానం చేసామని జాయిన్ ఫర్ డెవలెప్‌మెంట్ ఫౌండేషన్ ఆద్వర్యంలో విజయనగరం జిల్లా లెండీ ఇంజనీరింగ్ కళాశాలలో వివి జేడీ లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని వివిఎన్ బ్లడ్‌బ్యాంకు నాగేశ్వరరావు చేతులు మీదుగా బొబ్బిలి అభ్యుదయ ప్రిన్సిపాల్, ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ చింతా శారదకి పురస్కారం అందజేసారు. జేడీ చేతులు మీదుగా ఈ పురస్కాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ రామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓ హరిబాబు, బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజాం జనసేన పార్టీలో రగడ?

### – అయోమయ స్థితిలో నాయకులు



**రాజాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాజాం నియోజకవర్గంలో జనసేన పార్టీలో రగడ మొదలైంది. ఈ నియోజకవర్గంలో 2019లో డాక్టర్ మచ్చ శ్రీనివాసరావు పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుండి పార్టీకీ దూరంగా ఉండటంతో ఇదే అదును చూసుకుని మాజీ జడ్పీటీసీ ఎన్ని రాజు, మరొక నాయకుడు యూపీ. రాజు, వీళ్లు ఇద్దరు కూడా జనసేన కండువా వేసుకొని ప్రచారాలు చేస్తున్నారు. పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేశారు. సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ మళ్లీ ఇప్పుడు శ్రీనివాసరావు తెరపైకి రావడంతో, జనసేన పార్టీ నాయకుల్లో గుబులు పుడుతుంది. కొందరు జనసేన నాయకులు శ్రీనివాసరావుకి మద్దతిస్తామంటూ చెబుతున్నారు. దీనికంతా కారణం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల్ని ఎంపిక చేయలేక పోవడంతో ఈ విధంగా ఎవరికి వారే యమునా తీరి అని మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్న రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

## తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి



**విజయనగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హిందూ సామ్రాజ్య సంస్థ వక్తలు ఛత్రపతి శివాజీ మహారాజ్ 243వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఛత్రపతి చిత్రపటానికి ముందుగా పూలతో నివాళులు అర్పించడమైనది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదాడ నాగరాజు, పిసిని సరస్వతి, రీసు రాజు, ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు. ఛత్రపతి సుల్తానులు, మొఘలాయులతో నిరంతరం పోరాడి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి, అఖండ భారతవానికి గౌరవం దక్కించారు. 17 ఏళ్ల వయసులో సింహాసనాన్ని అధిరోహించిన ఘనతను చాటి చెప్పారని ఫౌండేషన్ అధ్యక్షులు కొనియాడారు.

## ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు



**వేపాడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 206 మంది విద్యార్థులు, విక్టరీ హైస్కూల్లో 146 మంది, కొండగంగు బూడి ఆశ్రమ పాఠశాలలో 76 మంది తో కలిపి మొత్తం 428 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి తెలిపారు. కాగా కొండగంగుపూడి ఆశ్రమ పాఠశాలలోని ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని మండల తహసిల్దార్ ఎస్.కృష్ణంరాజు పరిశీలించి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## స్పందన కార్యక్రమానికి రెండు వినతులు



**గజపతినగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పప్పు సుదర్శనం అధ్యక్షతన సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి రెండు విడతలు వచ్చాయి. గ్రీన్ అంబాసిడర్లు సమస్యలను పరిష్కరించాలని ,వేతనాలు పెంచాలని సిఐటియు నాయకురాలు వి. లక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. అలాగే జిన్నాం దప్పు కళాకారునికి పింఛను అందజేయాలని మరో వినతి వచ్చింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మరడాన అరుణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు

### – ఎంపీపీ పొట్నూరు ప్రమీల



**గుర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జడ్పిటిసి శీర అప్పలనాయుడు వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, కె.వి.సూర్యనారాయణ రాజు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మండలానికి సంబంధించిన క్రాస్ ప్రోగ్రామ్ వాహనాన్ని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో తాగునీటి బోర్లకు మరమ్మతులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కళ్యాణి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రీమాపేటలో గడపగడపకు కార్యక్రమం



**విజయనగరం రూరల్, మార్చి 3 ప్రభాతవార్త :** విజయనగరం మండలం రీమాపేట పంచాయతీ లో సోమవారం గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కోరాడ రాకేష్ (మహేష్) ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి హయాంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తున్నట్లు నాయకులు తెలియజేశారు. ఏ ఇంటికి ఏఏ పథకాలు అందాయనే జాబితాలో కూడిన కరపత్రాలను అంద జేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చేసిన అభివృద్ధిని గడపగడపకు వెళ్లి తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మజ్జ అప్పారావు, కరుముజ్జి రాములప్పడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ చిట్టీలు ఎవరూ కట్టొద్దు : సిఐ



**రాజాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాజాంలో ఎవరైనా అనుమతులు లేకుండా చిట్టీలు నిర్వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని రాజాం టౌన్ సిఐ కె.రవికుమార్ తెలిపారు. చిట్టీలు కట్టి ఎవరైనా మోసపోయిన వారిపై ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవి సెలవుల దృష్ట్యా ఇంట్లో దొంగతనాలు జరుగుతాయి కాబట్టి, ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్లినచో పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంప్రదించాలని విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు



**గజపతినగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలో సోమవారం నుంచి నిర్వహించిన పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో నలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షల్లో 867 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 11 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 856 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గజపతినగరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 240 మంది, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 216 మంది హర్షవర్ధన హైస్కూల్ కేంద్రంలో 160 మంది, మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పరీక్షలు పకడ్బందీగా జరిగాయి.

## క్షేత్ర సహాయకురాలుకి నియామక పత్రం అందజేత



**దత్తిరాజేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని ఇంగిలాపల్లి గ్రామ ఉపాదిహామీ పథకం క్షేత్ర సహాయకురాలుగా మజ్జి శైలజాకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రప్పలనాయుడు వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం చేతుల మీదగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో విధులు సక్రమంగా నిర్వహించి ఉపాధి కూలీలకు శ్రమకు తగ్గ వేతనం వేతనాలను అందించాలన్నారు. గ్రామంలో నాయకులకు అన్ని విషయాలు తెలియపరచాలని ఎటువంటి మనస్పర్ధలు లేకుండా ఉద్యోగం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సుమళ శ్రీనివాసరావు. ఏపీవో వెంకటప్పలనాయుడు పాల్గొన్నారు.

## లేవిడి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కురుపాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కంటివైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు తనిఖీ చేయుంచుకుని సద్వినియోగం చేసుకోవాలని ఎల్విన్ పేట సర్కల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలో లేవిడి గ్రామంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశాఖపట్నానికి చెందిన శంకర్ ఫౌండేషన్ నకు చెందిన నేత్ర వైద్య నిపుణులు తనిఖీలు నిర్వహించారు. సుమారు200 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట ఎస్ఐ సన్ముకిరావును యూత్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉప అధ్యక్షుడు స్వరూప్, అమర్, యూత్ సభ్యులు, సల్మాన్ రాజ్ పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీడిఇవో



**వంగర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాని డిప్యూటీ డీఈవో తిరుపతి నాయుడు, తహాశీల్దార్ ఐజాక్ తెలియజేశారు. సోమవారం తిరుపతి నాయుడు, ఐజాక్‌లు 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో వంగర, ఎం.సీతారాంపురం, మడ్డువలస కేంద్రాలను సందర్శించారు. అనంతరం పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మూడు సెంటర్లో సక్రమంగా పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో స్టేట్ అబ్జర్వర్, ఫ్లైయింగ్ స్కాడ్ లీలావతి కూడా వచ్చారన్నారు. పరీక్షా కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించవచ్చుని ఆయన పేర్కొన్నారు. మొదటి రోజు ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి. ఉదయం 9.30 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. 12 పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. చీఫ్‌సూపరింటెండెంట్ తప్ప పరీక్షా కేంద్రంలోకి ఎవరినీ మొబైల్ ఫోన్లు అనుమతించలేదు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలుమేరకు, ఇక్కడ ఎస్.ఐ బి.లోకేశ్వరరావు బందోబస్తును ఏర్పాట్లును చేశారు. సమస్యాత్మక ప్రాంతంలో సిటింగ్‌స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులను కోవిడ్ నిబంధనలుపాటిస్తూ మాస్కులు ధరించాలని చెప్పామన్నారు. ఈ మూడు సెంటర్లలో 456 మంది విద్యార్థిని విద్యార్థులు వరకు హాజరు కావలసి ఉండగా, మూడు సెంటర్లలో నలుగురు విద్యార్థులు హాజరు కాలేదని సంబంధిత అధికారులు సమాచారం.

## చిరు ధాన్యాల సాగును పెంచాలి



**పాచిపెంట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** చిరుధాన్యాలు సాగుతో రైతులు సిరులు సంపాదించవచ్చని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో సోమవారం ఆయన ఆజూరు గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 పురస్కరించుకుని చిరుధాన్యాల సాగును పెంచాలని తక్కువ ఖర్చు అధిక దిగుబడి చిరుధాన్యాలతో సాధ్యమని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. అతి తక్కువ నీటితో అతి తక్కువ ఖర్చుతో వాతావరణ మార్పులను తట్టుకుంటూ అతి తక్కువ కాలంలో రైతులకు ఆదాయాన్ని ఇచ్చే ఏకైక మార్గం చిరుధాన్యాల సాగు అని రైతులకు తెలిపారు. గిరిజనుల సాంప్రదాయ పంటలుగా చిరుధాన్యాలను పిలవచ్చని అన్నారు చిరుధాన్యాలలో అనేక పోషకాలు ఉంటాయని రక్తహీనత మధుమేహం గుండె జబ్బులు వంటి వాటికి చిరుధాన్య ఆహారం ఎంతో మేలని తెలిపారు. అంతేకాకుండా ఒక ఎకరా వరి పండించడానికి కావలసిన నీటితో మూడు ఎకరాల వరకు చిరుధాన్యాల సాగును చేపట్టవచ్చని ఒక సంవత్సరంలో మూడు పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు.

**నేల తల్లికి నవధాన్యాలు:**

నేల బాగుంటే పంట బాగుంటుందని పంట బాగుంటే మనిషి బాగుంటాడని ఆరోగ్యవంతమైన నాణ్యమైన దిగుబడులు పొందాలంటే భూమిలో సేంద్రియ పదార్థం ఎక్కువగా ఉండాలని నవధాన్యాలను కలియ దున్నడం ద్వారా సేంద్రియ పదార్థాన్ని పెంచి భూమిలో జీవ వైవిధ్యం పెరిగి స్థిరమైన అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. కాబట్టి నేల తల్లికి నవధాన్యాలు మానవాళికి చిరుధాన్యాలు తప్పనిసరి అని తెలిపారు. అనంతరం చిరుధాన్యాలు, నవధాన్యాలు ఆవశ్యకతను తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో విఏఏ నాగమణి, ప్రకృతి సేద్య సిబ్బంది యశోదమ్మ, బాలకృష్ణ తిరుపతి నాయుడు, సురేష్ పలువు రైతులు పాల్గొన్నారు.

## పది పరీక్షకు 539 మంది హాజరు



**దత్తరాజేరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 541 మంది విద్యార్థులు హాజరు కావాలని. కాని ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని. మండల విద్యాధికారి వెంకట్రావు అన్నారు మరడాం. జడ్పీ హైస్కూల్ 249 మంది విద్యార్థులు. పరీక్షలు రాస్తున్నారని మానాపురం జడ్పీ హైస్కూల్.లో 152 మంది విద్యార్థులు హాజరయ్యారని దత్తిరాజేరు జడ్పీ హైస్కూల్. లో140 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని. తెలిపారు పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించమని తెలిపారు.

## హుదూద్ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలి

### ఎస్.కోట నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి దేగల అప్పలరాజు



**విజయనగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** జామి మండలం అలమండ గ్రామంలో ఉన్న హుదూద్ కాలనీ ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలమండ హుదూద్ కాలనీ పోరాట కమిటీ నాయకులు, సిపిఐ ఎస్.కోట నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు మాట్లాడుతూ హుదూద్ తుఫాను వల్ల నష్టపోయిన వారిని గుర్తించి ఇటీవల కాలంలో 160 మంది లబ్ధిదారుల్లో 135 మందికి లాటరీ ద్వారా అధికారులు ఇల్లు కేటాయించడం జరిగిందని, అయితే మిగిలి ఉన్న 25 మంది లబ్ధిదారులకు మరణించిన వారసులకు ఇల్లు కేటాయించాలన్నారు. వీరంతా విద్యుత్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కాబట్టి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. 1, 2,7,8 బ్లాక్ల మధ్య రోడ్డుపైన నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి హుదూద్ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో పి.లక్ష్మి తదితర బాధితులు పాల్గొన్నారు.

## గత పాలన కంటే మిన్నగా వైఎస్ఆర్ పార్టీ పాలన



**గుర్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గత పరిపాలనా కంటే మిన్నగా నేడు వైఎస్సార్ ప్రభుత్వం సుపరి పాలన అందిస్తుందని వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,పలాస నియోజకవర్గ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు) తెలిపారు. సోమవారం పాలవలస, గరికివలస గ్రామాల్లో గృహ సారథులకు జగనన్న మా భవిష్యత్ కిట్లను పులిరాజు, జెడ్పీటీసీ అప్పలనాయుడు, వైసీపి, నాయుకులు, పొట్నూరు సన్యాసినాయుడులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మంచి జరుగుతుందని కరపత్రాన్ని చదివి వివరించి దానిని ఇంటింటికి అందజేయాలన్నారు. గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి జగనన్న స్టిక్కర్ను అంటించాలని సూచించారు ఈ కార్యక్రమంలోమండల జేసీ ఎస్ కన్వీనర్ బెల్లాన బంగారు నాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, బోళ్ల మణి, గ్రామ సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### గ్రీన్ అంబాసిడర్ల డిమాండ్



**గజపతినగరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రీన్ అంబాసిడర్లు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి .లక్ష్మి మాట్లాడుతూ, గ్రీన్ అంబాసిడర్లకు పది నెలల జీతభకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 10000 గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించాలని, పంచాయతీలకు అప్పగించకుండా, ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని కోరారు. గ్రీన్ అంబాసిడర్లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో పప్పు సుదర్శనమునకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ నాయకులు రాము, అప్పారావు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు



**తెర్లాం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలో పెరుమాలిలో గల రెండు కేంద్రాలు, తెర్లాంలో జడ్పీ హైస్కూల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆయా పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు కలిపి 584 మంది పరీక్ష రాస్తున్నారు. తహసీల్దార్ డోల రాజేశ్వర రావు పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు కలిపి 584 మంది పరీక్ష రాస్తున్నారు. తహశీల్దార్ డోల రాజేశ్వరరావు పెరుమాలిలో గల పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎక్కడ మాస్ కాపింగ్ జరగకుండా చూడాలని చీఫ్ సూపరెండెంట్‌కు ఆదేశించారు. అత్యవసర సేవలను వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్‌ను ఎస్ఐ రమేష్ ఏర్పాటు చేయడం వల్ల ఎవరు గుంపుగా ఉండకూడదని తెలియచేసారు.

## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



స్థానిక డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్‌సిసి సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం గీతం దంత వైద్య కళాశాల బృందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.ఐ.విజయబాబు వైస్ ప్రిన్సిపల్ డా.పి జయ, జాతీయ సేవా పథకం అధికారులు, యన్‌సిసి ఆఫీసర్లు ప్రారంభించారు. అనంతరం కళాశాల సిబ్బందికి విద్యార్థిని విద్యార్థులకు గీతం కళాశాల దంత వైద్య నిపుణులు దంత పరీక్షలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంతాల సంరక్షణ కోసం సూచనలని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ గీతం కళాశాల సిబ్బందికి ఉచిత వైద్య శిబిర నిర్వహణ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.వి రత్నభారతి, డా.సిఉమామహేశ్వరరావు, డా. సుధీర్, ఎన్‌సిసి ఆఫీసర్‌భగవాన్ డా.నిఖిత, రెడ్‌రిబ్బన్ క్లబ్ కాఆర్డినేటర్ డా.నివేదిత, రవిబాబు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డా.సిహెచ్ ల్క్ష్మి డా.పద్మ డా.సిహెచ్ లక్ష్మి, పద్మ సిహెచ్ విష్ణుమూర్తి ఎకడమిక్ కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, డా.రాజకుమార్, ధనలక్ష్మి, డా.తేజస్విని, డా.లక్ష్మణ్‌రావు, తదితరులు విద్యార్థిని విద్యార్థులను శిబిరానికి హాజరయ్యేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి అనేక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం



**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

స్థానిక సిరిపురం వద్ద ఇండియన్ బ్యాంక్ వారి 47వ శాఖను కె ఎస్ సుధాకర్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్ ఎఫ్‌జిఎం హైదరాబాద్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిహెచ్ వెంకటరమణరావు, జోనల్ మేనేజర్, యువి సుబ్బారావు, ఖాతాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కెఎస్ సుధాకర్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్ శాఖను సిరిపురం ప్రాంతంలో ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు. తమ బ్యాంక్ రూ.10.00 లక్షకోట్ల వ్యాపారాన్ని అధిగమించినట్టు, ఎఫ్‌జిఎం హైదరాబాద్ బ్యాంక్ అన్ని ప్రామాణికాలంలోను నెంబరు-1 స్థానంలో నిలిచి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఖాతాదారులను ఇండియన్ బ్యాంక్ విశాఖ జోన్ సన్మానించటం జరిగింది. అలాగే మంజూరు చేసిన ఎంఎస్ఎంఈలను ఖాతాదారులకు అందజేయటం చేశారు. బ్యాంక్ ప్రారంభోత్సవ సందర్భంగా సిహెచ్ వెంకటరమణరావు జోనల్ మేనేజర్ మాట్లాడుతూ జోన్ పరిధిలోనికి అనకాపల్లి అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, మొత్తం ఆరు జిల్లాలు వస్తాయని తెలిపారు. మొత్తం 46 శాఖలతో సమారు రూ.6800 కోట్ల వ్యాపారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇండియన్ బ్యాంక్ విశాఖ జోన్ ఎంఎస్ఎంఈల పరిధిలో రూ. 200 కోట్లకు పైగా మంజూరు చేసి పంపిణీ చేశామని, వ్యవసాయ బంగారు రుణాలు వృద్ధి రూ.175 కోట్లకు మించినట్లు అలాగే ఎస్‌హెచ్‌జిలు సుమారు రూ. 150 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. మా విలువైన ఖాతాదారులకు ఉత్తమ సేవలను అందించుటకు నిరంతరం కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమాలను ముగిస్తూ ఇండియన్ బ్యాంక్ సిరిపురం శాఖ బ్రాంచి మేనేజర్ ప్రభంజన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వాలు నాణ్యతున్న ఉచిత విద్యను అన్ని సామాజిక వర్గాలకు అందించగలగాలి



**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

ప్రభుత్వాలు నాణ్యతున్న ఉచిత విద్యను అన్ని సమాజిక వర్గాలకు కేజీ నుంచి పీహెచ్డీ వరకు అందించగలిగితే ఈ సమాజంలో మరికొంత మంది జెడి లక్ష్మీ నారాయణలు తయారవుతారని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ అన్నారు. ఉత్తరాంధ్ర రాయలసీమలో వెనుకబడి ఉండడానికి కారణం ఆర్థిక ఇబ్బందులే కనీసం విద్య అయిన వ్యాపారం కాకుండా ఉంటే కొంతమందికి మేలు జరుగుతుంది. ఘనంగా జేడీ లక్ష్మీనారాయణ పుట్టిన రోజు వేడుకలు పాపాహోం పిల్లలతో పాటు కింద నేల పైన కూర్చుని అల్పాహారం సీబీఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ చేశారు. అనంతరం అక్కడి పిల్లలకు ఎగ్జామ్ కిట్లు అందజేశారు. ఆ తర్వాత ఇక్కడి ఎన్ఎంసీహెచ్ స్కూల్ వద్దకు వచ్చి పరీక్ష రాయనున్న పిల్లలకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. తల్లిదండ్రుల్ని పలకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారయణ మరిన్ని పదవులు అధిరోహించాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సువర్ణ, బుద్ధల ముఖేష్‌రాజ్ దేవి, లల్లీ శ్రీకృష్ణమోహన్, పి నాగేశ్వరరావు, బిశెట్టి నారాయణరావు రూప, దండి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి


### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

**అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



అర్జీదారులకు సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ప్రజా సమస్యల పరిస్కారం వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాలు నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవిపట్టన్ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకోని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరిస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. ఏపి సరైన కారణాలు తెలపాలన్నారు. ఎపి సేవ పోర్టల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో కూడా క్వాలిటీ డిస్పోజల్ పెరగాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరు నిర్లక్ష్య దోరణిని ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పరిష్కరించాలని ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా అన్ని జాగత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో 189 మంది అర్జీదారులు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్ ధరఖాస్తు అందజేశారు. సమస్యలను వెంటనే పరిస్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పందన శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 5న అయ్యప్పస్వామి జయంతి ఉత్సవం



**జగదాంబ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

డాబాగార్డెన్స్ దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీశివరామకృష్ణ దేవాలయంలో 5వ తేదీ బుధవారం అయ్యప్పస్వామి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ సందరభంగా అయ్యప్పస్వామి వారికి ఉదయం ఏడు గంటలకు పంచామృత అభిషేకం, అలంకారం ప్రత్యేక పూజలు అర్చన పేరు, గోత్రనామాలతో పూజలు నిర్వహించబడతాయి. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణసేవ, అన్నప్రసాద వితరణ జరుగు తుంది. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని మనవి. పై కార్యక్రమంలో పాల్గొనదలచినవారు ఆలయంలో అర్చకుని సంప్రదించాలని ఇఒ జి.రమాభాయి తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్

**ఆరిలోవ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



జగనన్నే మా భవిషత్యు అనే కార్యక్రమాన్ని వైఎస్సార్ పార్టీ ఆదేశాలు మేరకు స్థానిక 10వ వార్డులో వార్డు ఇంచార్జు జగుపిల్ల జయ అప్పలరాజు వార్డులో ఉన్నటువంటి సచివాలయాలను సోమవారం సందర్శించారు. అనంతరం గృహ సారథులు, వాలంటిర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వార్డులో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు రాసి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంట్రెడ్డి కన్నబాబు, గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గల కెడిపిఎం ప్రభుత్వ పాఠశాల కోటక్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల ఓఎంఆర్ షీట్, ప్రశ్నా పత్రాలను పరిశీలించారు. విద్యార్థులు పరీక్షా సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసు కోవాలన్నారు.



విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా మొబైల్ ఫోన్‌లను తీసుకొని రాకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ పరీక్షల సమయంలో తాగునీరు, విద్యుత్ అంతరాయ సమస్యలు లేకుండా చూసి విద్యార్థులకు అసౌకర్యాం కలుగకుండా చూడాలని సంబందిత ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఈఓ చంద్రకళ, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఒకే విధంగా న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలి

**నక్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**




అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఏర్పాటుచేసే పరిశ్రమలకు రోడ్డువేయడానికి సేకరిస్తున్న న్యాయంపూడి, కాగిత, వేంపాడు, (పాటిమీదగ్రామంభూములు) రైతులకు ఒకే విధంగా న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ సోమవారం రైతుసంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎంఅప్పలరాజు నక్కపల్లి తహశీల్ధార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నాకు మద్దతు ప్రకటించారు.

## మనప్రభుత్వం సమీక్షలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు




**నక్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

గడపగడపకు మనప్రభుత్వం సమీక్షలో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గసమన్వయకర్తలు, రీజినల్ ఇంచార్జులు, పేట నియోజకవర్గం ఎమ్మెల్యే గొల్లబాబూరావు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత గుండెపోటుతో మృతి

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ సీనియర్ నేత మనువర్తి రామకృష్ణచౌదరి (56) ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య శకుంతల, అశోక్, వినయ్‌ఇరువురు కుమారులు ఉన్నారు. కుమారులు ఇద్దరూ అమెరికాలో ప్రవేటు కంపెనీల్లో పనిచేస్తున్నారు. సోమవారం రామకృష్ణ చౌదరి మృతదేహానికి పలువురు టిడిపి, వైసిపి నేతలు నివాళులను అర్పించి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. రామకృష్ణ చౌదరి అకాల మరణం టిడిపి పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు దంతులూరి శివరామచంద్రరాజు, గొర్లె సునీత, గొల్లపూడి పెద్దిరాజు, మీనవల్లి సుబ్బారావు, ముప్పన మోహన్‌కుమార్, పెదిరెడ్ల సత్తిబాబు, వైసిపి నేతలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, వడుగుల జ్యోతి, అడపా కామేశ్వరరావు, శింగిరెడ్డి రవి, గణజాల తాతారావు, అంకం రవి, వీరమళ్ళ సత్యనారాయణ, కొప్పిలి సత్యనారాయణరెడ్డి, గంగిరెడ్ల నాగబాబు, మండలంలో నలుమూలలు నుండి అన్ని పార్టీలు వారు వచ్చారు.

## రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

### రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర

**జగదాంబ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి బిసిలంతా సమిష్టిగా కృషిచేసి 2024వ సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడును సిఎంగా చేయాలని టిడిపి రాష్ట్ర పార్టీ పొలిట్‌బ్యూరో మెంబర్, బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. టిడిపి విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్‌చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి విశాఖపట్నం జోన్1 బిసలు రౌండ్ టేబుల్ సమావేశం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సదస్సులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి, విల్లూరి చిన్నతల్లి చారిటబుల్‌ట్రస్టు మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను, అకృత్యాలను ప్రజల్లోకి వివరించాలిసన అవసరముందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం తథ్యమని, ఎటువంటి బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగకుండా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసిజోన్1 కన్వీనర్ పూతి కోటేశ్వరరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

**అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

మాదకద్రవ్యాలు సాగుచేయడం, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కు పాదం మోపాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్‌ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ గౌతమిశాలితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. గంజాయి వంటి పంటలు సాగుచేయడం, రవాణా చేయడం విచారణపై పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యారుధులకు అవగాహన కలిగించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలను అరికట్టేందుకు ప్రతి చోట్ల ముఖ్యంగా విద్యా సంస్థల గోడలపై టోల్‌ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు. దీనికోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలన్నారు. మత్తుకల్గించే పదార్థాలను రవాణా చేసి వారి మీద విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం,రవాణా జరుగుతున్నట్టు తెలిపిన వెంటనే 14,500 టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్‌చేయాలన్నారు. ఈ నెంబర్ అందరికి తెలిసేలా ప్రదర్శించేలా గతిన చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. రైలు,బస్సులలో మత్తుపదార్థాల రవాణా గుర్తించిన వెంటనే ఆర్టీసి, రైల్వే సిబ్బంది పోలీస్‌కు సమాచారం ఇవ్వాలని రైల్వే ప్రజారవాణా సంస్థల అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలను బానిసలైన వారిని గురించి రిహబలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో నిర్వహించే పౌరహక్కుల అవగాహన సదస్సుల్లో కూడా ఈ విషయాన్ని ప్రజలందరికి తెలియజేయాలన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ గౌతవిశాలి మాట్లాడుతూ మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల విక్రయాల నిఘాపై, రవాణా అకికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. మన జిల్లాలో గంజాయి పంటనుసమూలంగా నాశనం చేశామని తెలిపారు. పోలీసులు,ప్రత్యేక బృందాలు, ఇంటిలిజెన్స్ వర్గాలు నిరంతరం నిఘాలో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సీపట్నంగౌరిగొండ జెడిపేట మొదలైన చోట్లప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ్‌భాస్కర్, అనకాప్లి,నర్సీపట్నం, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారులు చిన్నికృష్ణ,జయరాం, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు,అదనపు ఎస్పీ(క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, డిఎస్పీలు మళ్ళ మహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.ప్రవీణ్‌కుమార్ జిల్లా సిఐలు, రైల్వే ఆర్టీసి, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 22 ఫిర్యాదులు

**అనకాపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 3న జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి, స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా భూతగాదాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

## విద్యుత్ సమస్యలపై హోరెత్తిన మండల పరిషత్ సమావేశం




**రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరిగింది. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు, వెలుగు రుణాల్లో డబ్బులు డిమాండ్లు చేస్తున్నారని ప్రజాప్రతినిధులు అధికారులు నిలదీసారు. చెరుకుంపాలెం పంచాయతీ వెలగలపాలెంలో చేతికి అందే ఎత్తులో విద్యుత్ వైర్లు ఉన్నాయని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అన్నారు. గ్రామ ప్రధాన విద్యుత్ లైన్ వైర్లు తెగిపడితే పట్టించుకోవడం లేదని సర్పంచ్ తొంటా ఆదిరాజు తెలిపారు. లబ్బర్తిలో విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని సర్పంచ్ సత్యవతి, విద్యుత్ స్థంబాలులేక విద్యుత్ వైర్లు చెట్లకు కట్టుకోవడం జరిగిందని సర్పంచ్ జగన్నాధం వెల్లడించారు. అమీనాబాద్‌కు విద్యుత్ స్థంబాలు కావాలని చాలా సార్లు చెప్పానని ఇంక చెప్పే పని లేదని సర్పంచ్ వెంకటలక్ష్మి అన్నారు. జెడ్డంగిలో లోఓల్టేజీ సమస్య ఉందని సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, రాజవొమ్మంగి శివాలయం వద్ద విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి అన్నారు. విద్యుత్ సమస్యలను జెఇ దృష్టికి తీసుకుని వెళ్తామని లైన్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు అన్నారు. ఎనర్జీ అసిస్టెంట్లు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని యంపిడిఓ బాపన్నదొర తెలిపారు. గడుఓకుర్తి పంచాయతీలో డ్వాక్రా రుణాలపై అవగాహన సదస్సులు లేవని, ప్రజాప్రతినిధులకు చెప్పడం లేదని సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. డ్వాక్రా రుణాల మంజూరైతే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపిటిసి నిర్మలాదేవి అన్నారు. సమస్యలు రాకుండా చూస్తానని ఏపియం ఆదినారాయణ తెలిపారు. వివిధ శాఖల అభివృద్ధి పనులను సంబందిత అధికారులు వివరించారు. ఈ సమావేశంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిడిఓ కోసు బాపన్నదొర, తహశీల్దారు వై.విసుబ్రమణ్యాచారి, వైస్ యంపిపిలు జుర్రా రాజేశ్వరి, సప్పా సత్య చంద్రరాణి, యంపిటిసిలు కోసూరి చిన్నాలమ్మ, కానెం అచ్చియ్యమ్మ, ఆవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, నల్లా సత్యనారాయణ, సుంద్రు లోవలక్ష్మి, సర్పంచులు దాసరి నాగేశ్వరరావు, గొల్లపూడి రమణి, ఆగూరి శుభలక్ష్మి, మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, లోతా రాజ్యలక్ష్మి, సవిరాల చంద్రుడు, బూసరి సత్యనారాయణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం, లోతా రామారావు వివిధశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.







ఇండియన్ బ్యాంక్
విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2) & 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.20-04-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు బకాయి మొత్తం ది.28-03-2023 నాటికి రూ.58,60,578/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల అరవై వేల ఐదు వందల డెబ్భై ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది.28.03.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత: శ్రీ పెంటకోట వేధ,** తండ్రి : అప్పారావు, డి.నెం.53-23-26, చైతన్య నగర్, ఆర్‌టిసి డిపో దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం. **హామీదారు: శ్రీమతి ఎమ్.అమలెందు,** భర్త : జె. రమేష్, ఎమ్ఐజి - 161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం.

రిజర్వుధర మరియు ధరావత్తు ఈ క్రింద ఇవ్వబడినది : అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| తనఖావుంచబడిన / తనఖా చేయబడిన ఆస్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది సమయం & ఆవరణ | పూర్వపు ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1000 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.201 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 13.76 లక్షలు (అక్షరాల పదమూడు లక్షల డెబ్భై ఆరు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.38 లక్షలు (అక్షరాల ఒక లక్షా ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | 20-04-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG30 | | | | |
| ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 218.75 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1093.75 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 14.60 లక్షలు (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.46 లక్షలు (అక్షరాల ఒక లక్షా నలభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | 20-04-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG31 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.19.04.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-22901004 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 03-04-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం

## మోదకొండమ్మ ఆలయ కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం



మాడుగుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మోదకొండమ్మ అమ్మవారి ఆలయ నూతన కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారం చేపట్టింది. ఆలయ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొత్తం 16 మంది సభ్యులు బాధ్యతలు స్వీకరించగా వారిని సత్కరించి అమ్మవారి ప్రతిమలను అందజేశారు. ఆలయ అభివృద్ధిలోనూ సేవలు అందించడంలోనూ నూతన కమిటీ తమ సహకారం అందించాలని ప్రధాని కమిటీ సభ్యులు కోరారు. ఈ కమిటీ గతనెల 6న ఎన్నికయ్యిందని ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు డి.సూర్యారావు బీహెచ్ పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఉపాధి హామీ పనులు



మాడుగుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మాడుగుల మండలంలో సోమవారం నుంచి జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. మాడుగుల పదాల చెరువు వద్ద ఈ పనులను ఎంపీపీ వి.రామధర్మజ ప్రారంభించారు. ఏపీవో వరహాల బాబు ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. మాడుగుల మండలంలో గల అన్ని పంచాయితీల్లోను కోటి రూపాయలు పైగా నిధులతో 34 పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిక మాట్లాడుతూ ఉపాధి పనులు 2023-24 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ప్రారంభమయ్యాయి. ఇందువల్ల ప్రతి గ్రామంలో వందలాది మంది కూలీలకు ఉపాధి అవకాశాలు లభించగలవన్నారు. ఒక మాడుగులలోనే సుమారు 500 మంది కూలీలకు ఉపాధి పనిలో అవకాశం కలిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాలిమేర చిన్నారావు పాల్గొన్నారు.

## జూలై 31 వరకు పశువులకు ఉచితంగా కృత్రిమంగా గర్భధారణ ఇంజక్షన్లు

మాడుగుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మాడుగుల మండలం కె.జె.పురం గ్రామంలో మాడుగుల ప్రాంతీయ పశు వైద్య సహాయ సంచాలకులు డా.చిట్టినాయుడు, పశువైద్యాధికారి డా.మణిలక్ష్మణ్ ఆధ్వర్యంలో పాడి రైతులతో సోమవారం పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుండి జులై 31 వరకు పాడి రైతుల వద్ద నున్న ఎదకు వచ్చిన పశువులకు ఉచితంగా ఒక కృత్రిమ గర్భ దారణ ఇంజక్షను చేయబడునని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రతీ పాడి రైతు దగ్గరలోని రైతు భరోసా కేంద్రంలోని పశు వైద్య సిబ్బంది వద్ద, గోపాలమిత్రల వద్ద, ప్రతీ పశు వైద్యశాలలోను వినియోగించుకోవలసినదిగా తెలిపారు. అలాగే పశు సంచార ఆరోగ్య సేవలు గురించి వివరించి రైతులకు అత్యవసరమైనచో 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తమ పాడిపశువులు అనారోగ్యంగా ఉంటే తెలియజేయాలని సూచించారు. అనంతరం అంబులెన్సులో ఉన్న హైడ్రాలిక్ లిఫ్ట్ సహాయంతో పశువుల ట్రెవిస్‌ను వినియోగించి 16 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



చోడవరం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

చోడవరం మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో మొత్తం ఆర్ కేంద్రాల ద్వారా 1217 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా తొలిరోజు ఐదుగురు విద్యార్థుల మినహా మిగిలిన 1212 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో చోడవరం బాలికోన్నత పాఠశాలలో 220 మంది, జడ్పీ హైస్కూల్లో 220 మంది, మహతి స్కూల్లో 192 మంది, ఆడమ్స్ స్కూల్లో 250 మంది, గోవాడ హైస్కూల్లో 225 మంది, లక్కవరంలో హైస్కూల్లో 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్టు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద మూడు 144వ సెక్షన్ అమలు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు పరీక్ష కేంద్రాల వద్దకు మొబైల్ కానీ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ అనుమతించలేదని చెప్పారు. ముందు జాగ్రత్తగా దృష్ట్యా అన్ని కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

## విధులు లేని పాలన.. ఉత్సవ విగ్రహాలుగా సర్పంచులు



మాడుగుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పంచాయితీ సర్పంచులుగా బాధ్యతలు చేపట్టి సోమవారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన గ్రామంలో సర్పంచ్‌గా మారేరని నిధులు కాని విధులు కానీ లేవని తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చేసిన పనులకు రెండు సంవత్సరాలుగా బిల్లుల కోసం ఎదురు చూడటం, పంచాయితీలో పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి వైఎస్సార్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సర్పంచ్ విధులు, నిధులు లేకుండా ప్రజాప్రతినిధులను నిమిత్తమాత్రులుగా చేశారని మండిపడ్డారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు పూర్తిగా పంచాయితీలకు అందకుండా చేసిన ప్రభుత్వం ఇదేనన్నారు. గత రెండు సం.లుగా ఏ పని చేయలేదని, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని సర్పంచులుగా సిగ్గుపడుతున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన గుణపాఠమే మరల వచ్చే ఎన్నికల్లో జరిపిస్తామని చెపుతూ పంచాయితీల నిధులు విధులు బాధ్యతలు పూర్తిగా తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరుదేవుడు, ఒమ్మలి సర్పంచ్ సుంకర మహాలక్ష్మి నాయుడు, విజే పురం సర్పంచ్ చామంతుల జయరాం, సత్యవరం సర్పంచ్ జర్రిపోతుల రామారావు, పుప్పాల క్లస్టర్ ఇన్‌చార్జ్ పుప్పాల రమేష్, మండల యువత అధ్యక్షులు వద్దే రాజ్‌కుమార్, లెక్కల జిల్లా బీసీ సెల్ కార్యదర్శి లెక్కల కాశీబాబు మండల కోశాధికారి మజ్జిబాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



మాడుగుల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మాడుగుల మండలంలో ఐదు పరీక్షా కేంద్రాల ద్వారా పరీక్షలు నిర్వహించారు. మొత్తం 734 మంది విద్యార్థులు హాజరు కావాల్సిందిగా తొలిరోజు ఏడుగురు మినహా 727 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఈఓ బి.దేవుడమ్మ చెప్పారు. ఈ పరీక్షల్లో భాగంగా మాడుగుల ఆర్పిఎం బాలికోన్నత పాఠశాలలో 127 మంది, మాడుగుల జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 140 మంది, కేజేపురం ఉన్నత పాఠశాలలో 131 మంది, ఒమ్మలి హైస్కూల్లో 164 మంది, తాటిపర్తి ఆశ్రమ పాఠశాలలో 165 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని చెప్పారు. విద్యార్థులు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామని, సెల్ ఫోన్లు కానీ ఎలక్ట్రానిక్ పరికరాలు గాని అనుమతించలేదని, మంచినీరు విద్యుత్తు వైద్యం వంటి సౌకర్యాలు కల్పించమన్నారు. ఈ పరీక్షలు సందర్భంగా మండలంలో మొత్తం 53 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లగా విధులు నిర్వహించారని, అలాగే ఐదుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, మరో ఐదుగురు డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇంకో ముగ్గురు సెంటర్ కస్టోడన్స్‌గా విధులు నిర్వహించారని చెప్పారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



నక్కపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

పదవతరగతి పరీక్షలు మండలంలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఎనిమిదిన్నర నుండి పరీక్షాకేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలలో పద కొండు వందల పదిహేడు మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన దార్ల పూడి, ధర్మవరం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు అవసరమైన మౌళికవసతుల కల్పన చేపట్టగా, ప్రభుత్వ నిబంధనల మేరకు కట్టుదిట్టమైన చర్యల మధ్య పది పరీక్షలు ప్రారంభమయ్యాయి.

## టైప్ పరీక్షా పేపర్ల స్పాట్ వాల్యూషన్ కేంద్రంగా భీమునిపట్నం



భీమునిపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ వారు 2023 మార్చి నెల 4,5 తేదీలలో జరిపిన టైప్ రైటింగ్ పరీక్షా పేపర్లకు భీమునిపట్నం గవర్నమెంట్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ వాల్యూషన్ కేంద్రంగా గత వారం రోజులుగా డా.జి.రాజేశ్వరి, సీసీపీ హెడ్, చీఫ్ ఎగ్జామినర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల నుంచి 13 మంది ఎగ్జామినర్లు ఈ స్పాట్ వాల్యూషన్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 స్పాట్ వాల్యూషన్ కేంద్రాలలో భీమునిపట్నం ఒకటి. పూర్వం ఈ టైప్ పేపర్ల స్పాట్ వాల్యూషన్‌కు, హైదరా బాద్, విజయవాడ సెక్రటేరియట్, ప్రభుత్వ సాంకేతిక శాఖల ఆఫీస్ బిల్డింగ్‌లో జరుపబడేవి. కాలేజ్ ప్రిన్సిపాల్, చీఫ్ ఎగ్జామినర్, స్టాఫ్ విశాఖపట్నం జిల్లా టైప్ అండ్ షార్ట్ హ్యాండ్ అధ్యక్షులు పి.వెంకట రావు సహకారంతో వాల్యూషన్ వేగవంతంగా పూర్తి అవ్వడంతో ఫలితాలు ఈ నెలలో విడుదలకా నున్నాయని చిట్టివలస శ్రీ లక్ష్మి టైపు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ బి.వెంకటరావు తెలిపారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధి పనులు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతీ గిరిజన కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అల్లూరి జిల్లాలోని ఉన్న ఎంపిడిఓలు, తహశీల్దారులు, ఉపాధి హామీ ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, డి-పట్టాలు పంపిణీ, మనబడి నాడు నేడు పనులు పురోగతి, భూములు రీసర్వే, పన్నులు వసూళ్లు, ఆధార్ నవీకరణ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పై కలెక్టర్ సమిక్షించారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ నెలలో ఉపాధి హామీ పనులు పెద్ద ఎత్తున చేయాలని సూచించారు.

**నిధులు దుర్వినియోగం జరిగితే చర్యలు**

మన బడి నాడు నేడు పనులో పటిష్టమైన నాణ్యతలు పాటించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, తాగు నీటి సదుపాయాలు, విద్యుత్తు పరికరాలు, తాగునీటి పైపులు, నిర్మాణ సామాగ్రి నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నాసిరకం వస్తువులు కొనుగోలు చేసి నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహన్‌రావు, ద్వామా పిడి రమేష్ రామన్, డిపి ఓ.కొండలరావు, డివిజినల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, ఎపిడి జె.గిరిబాబు, పిఏంయు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, 22 మండలాల్లో తహశీల్దారులు, ఎంపిడిఓలు, ఉపాధి హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌లో 39 అంగన్వాడీ పోస్టులకు 90 మందికి పాడేరులో ఇంటర్వ్యూలు



పాడేరు, ఏప్రిల్3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌లో 4 అంగన్వాడీ వర్కర్, 22 హెల్పర్, 12 మినీ అంగన్వాడీ వర్కర్స్ ఇంటర్వ్యూలను పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ ఆధ్వర్యంలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా సంబంధిత అధికారులతో కలిసి సోమవారం నిర్వహించారు. 39 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన 90 మందికి ఇంటర్వ్యూ నిర్వహించినట్లు సబ్ కలెక్టర్ అభిషేక్ తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి ముందుగా ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటర్వ్యూలు సందర్భంగా సబ్ కలెక్టర్ అభ్యర్థుల కనీస పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ఇంటర్వ్యూల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి. సంబంధిత సిడిపిఒలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

### ఆర్టీసి బస్సు టైంకు రాక మండుటెండలో విద్యార్థులు

### -పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా



పాడేరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలు ప్రారంభం అవ్వగా, పరీక్ష ముగిసిన అనంతరం గిరిజన సంక్షేమ వసతి గృహాలకు వెళ్ళవలసిన విద్యార్థులు బస్సు రాకపోవడంతో మండుటెండలో తీవ్ర ఇక్కట్లకు గురైన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అల్లూరి జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పది వేల 975 మంది విద్యార్థులకు 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం జరిగిన 10వ తరగతి పరీక్షలు వ్రాసి 12.45 నిమిషాలకు బయటకు వచ్చిన పాడేరు గురుకుల పాఠశాల విద్యార్థినిలు మధ్యాహ్నం ఒంటి గంట 57 నిమిషాలు వరకూ ఆర్టీసీ బస్సు కోసం మండుటెండలో వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థినిలకు 1.20ని.కు బస్సు వచ్చింది. జిల్లా కేంద్రంలో సీఏహెచ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం ఓపెన్ ఇంటర్, టెన్త్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి పగడ్బంధీగా ఏర్పాటు చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్. కె.సలీమ్‌బాషా తెలిపారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం హేయమైన చర్య

### యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు



చింతపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం హేయమైన చర్య అని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సూరిబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీపై, ఆయన ఎంపీ పదవిపై కక్షపూరితమైన అనర్హత వేటు వేయడం, అధికార నివాస గృహాన్ని కాళీ చేయించడాన్ని నిరసిస్తూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డుల ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ ఉద్యమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 2024లో రాహుల్ గాంధీ ఖచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని, ఈ దేశానికి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే దేశంలో ఉన్న పేద ప్రజలకు కష్టాల నుంచి విముక్తి ఉంటుంది కాబట్టి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

### గిరిజన పక్షపాతి అంటూనే..

## గిరిజనులకు నష్టం కలిగిస్తున్న వైకాపా

### తెదేపా నాయకులు ఎంవివి ప్రసాద్, దుచ్చరి చిట్టిబాబు



చింతపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గిరిజన పక్షపాతి అని గొప్పలు చెప్పుకునే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ గిరిజనులకే అన్యాయం చేసేందుకు బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన తెగల జాబితాలో చేర్చేందుకు సిద్ధపడడం దుర్మార్గమైన చర్య అని తెలుగుదేశం పార్టీ నాయకుడు, గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివిఎస్ ప్రసాద్ అన్నారు. చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబుతో కలిసి మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో బాక్సైట్ అనుమతులు ఇచ్చారన్నారు. ఆ అనుమతుల జీవో 97ను తెలుగుదేశం పార్టీకి ఆపాదించి దాన్ని తొలగించి గిరిజనుల పక్షాన నిలుస్తానన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. జీవో నెంబర్ 97ను తొలగించిన వైకాపా ప్రభుత్వం బాక్సైట్ అనుమతులు ఎందుకు రద్దు చేయలేదని వారు ప్రశ్నించారు. ఈ నిర్ణయం కారణంగా ఆ ప్రాంత విశ్రాంత ఉద్యోగి మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందిన సంఘటనలు జరిగాయన్నారు. ప్రస్తుతం బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చేందుకు శాసనసభ సాక్షిగా తీర్మానం చేయడం, దానికి గిరిజన ఎమ్మెల్యేలు వంత పాడడం గిరిజనులకు నష్టం కలిగించడానికే అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గిరిజన శాసనసభ్యులు బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చే తీర్మానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి బయటకు రావాలని లేని పక్షంలో వారిని గిరిజన ద్రోహులుగా పరిగణించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో బీసీ నాయకులు ప్రమాణ స్వీకారం



మాధవధార, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 51వ వార్డు వైస్ ప్రెసిడెంట్‌గా మూల అప్పారావుని నియమించడం జరిగిందని ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా కొల్లు రవీంద్ర 51వ వార్డు సనపల కీర్తి జిల్లా జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత వార్డు మహిళా ప్రెసిడెంట్ దవల కుమారి నియోజవర్గ సెక్రటరీ పేడాడ లలిత మధుసూదన్ రావు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్‌వి నగర్ అక్రమ బస్ షెల్టర్ నిర్మాణాన్ని తొలగించిన రెవెన్యూ అధికారులు

### -కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో రంగంలో రెవెన్యూ సిబ్బంది

**వార్త ప్రభావం**



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో ఆర్‌వి నగర్ బస్సుషెల్టర్ అక్రమణకు గురవడంతో వార్తా పత్రికలో నిన్నటి రోజున ప్రచురితమైన ఆర్‌వి నగర్ బస్ షెల్టర్ స్థలం అక్రమణ శీర్షిక స్పందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గూడెంకొత్తవీధి తహశీల్దార్ రాజ్‌కుమార్‌కు అక్రమ నిర్మాణం తొలగింపుకు ఆదేశాలు జారీ చేయడంతో తహశీల్దార్ రెవెన్యూ సిబ్బంది అక్కడికి పంపించి షెడ్డును తొలగించి ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించి మీడియా మిత్రులు రాసిన కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు గూడెంకొత్తవీధి రెవెన్యూ సిబ్బందికి ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఐ మహాదేవ్, వీఆర్వో పద్మ, వీఆర్ఏ సూర్యనారాయణ, వాలంటీర్లు సేవ సతీష్, ప్రేమ్ కుమార్, మిగతా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందనలో 7 అర్జీలు



భీమునిపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 7 అర్జీలు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగం-2, ఇంజనీరింగ్ విభాగానికి-3, రెవెన్యూ విభాగం-1, ప్రజారోగ్యం విభాగం-1 వచ్చాయి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు పంపిణీ



భీమునిపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

సీనియర్ నాయకులు పల్లంటి శ్యామ్ సుందర్ మాతృమూర్తి మాజీ సర్పంచ్ పల్లంటి రాజేశ్వరి సోమవారం పదవ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమైన విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్‌లు పరీక్ష అట్టలు తన సొంత నిధులతో అందించి పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత పొందాలని దీవించి శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు ఆయన అనుచరులు కూడా హెల్పింగ్ హ్యాండ్స్ అనే ఆర్గనైజేషన్ పెట్టి ఎంతో మందికి సమాజ సేవలు అందించడం గమనార్హం. తండ్రి అడుగు జాడల్లో నడవటం శ్యామ్ సుందర్‌కి తండ్రి ఇచ్చిన స్ఫూర్తి అన్నారు.

## 7 నుంచి జగనన్న నీవే మా నమ్మకం జగనన్న నీవే మా భవిష్యత్తు కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న జగనన్న నీవే మా నమ్మకం జగనన్న నీవే మా భవిష్యత్తు అనే కార్యక్రమం 7 ఏప్రిల్ శుక్రవారం నుంచి ప్రచార కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్యంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కావున భీమిలి నియోజకవర్గంలో గల జీవిఎంసి ఏ వార్డుల ఆ సచివాలయంలో మండలాలలో గల పంచాయితీ (గ్రామ) సచివాలయంలలో వార్డు అధ్యక్షులు, వార్డు ప్రెసిడెంట్‌లు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపి, సర్పంచ్‌లు పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులతో సచివాలయ కన్వీనర్‌ల ఇన్‌చార్జ్‌లు 7వ తేదీ లోపు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసుకుని దశ దిశ నిర్దేశనకు చర్చించుకోవాలని జగనన్న నీవే ప్లెక్సీ నమూనా సోషల్ మీడియాలో పంపడం జరిగింది. ప్రతీ సచివాలయంలో ఒక్కో ప్లెక్సీ వేసి కార్యక్రమం చేపట్టాలన్నారు.

## స్ప్రింగ్ ఫీల్డ్ విద్యార్థినిల సహకారంతో ఓపెన్ స్కూల్ పరీక్షలు రాసిన అంధ విద్యార్థులు



పద్మనాభం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ విద్యార్థినులు బి.భువనేశ్వరి, కే.రమ్య కే.నీలిమ సహకారంతో పయనీర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్లో శిక్షణ పొందిన 3 గురు అంధ విద్యార్థులు విశాఖపట్నంలో ఉన్న ఎంజీఎంసి హైస్కూల్లో ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలను రాశారు. ఈ అంధ విద్యార్థులకు వీళ్ళు సహాయకులుగా ఉన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి సహాయకులకు పంపినందుకు స్ప్రింగ్ ఫీల్డ్ వ్యవస్థాపకులు ఆర్‌డి రత్నరాజుకు పద్మనాభం ఎంపీపీ కే రాంబాబుకు ఎన్జీవో ఆర్గనైజర్ మొకర వినయ్ కుమార్‌కు కేజీబీవీ స్కూల్ కమిటీ చైర్మన్ సురాల విష్ణు ప్రసాద్‌కు సహాయకులుగా వచ్చిన విద్యార్థినుల తల్లిదండ్రులకు ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలు రాసిన అంధ విద్యార్థులు పాదాభివందనాలు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకొన్న మాజీ మంత్రి అవంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

విజయవాడలో ప్రసిద్ధి గాంచిన ఇంద్రకీలాద్రి పర్వతం మీద కొలువైన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకొని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందుకున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆయనతో పాటు నెల్లిమర్ల నియోజకవర్గం శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు దర్శించుకున్నారు.

## ప్రజాసంక్షేమంగా సాగుతున్న ప్రభుత్వ తీరుపై వివరించాలి : సచివాలయ కన్వీనర్ పాణి



గొలుగొండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ప్రజల సంక్షేమం కోసం పాటుబడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతారాం అన్నారు. జగన్ననే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా లింగంపేట, చోద్యం, కొత్త మల్లం పేట, గొలుగొండ పంచాయితీల్లో నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు అందిస్తున్న సంక్షేమంపై ఇంటికి వివరిస్తూ ఈనెల ఏడో తారీఖు నుంచి జగనన్న నీవే నా నమ్మకం ప్లాస్టిక్ కవర్లను ఇంటికి అందించాలని అన్నారు. జెడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, మండల అధ్యక్షులు ఎంపీపీ గజ్జెలపు మణికుమారి, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ మండల కన్వీనర్ పాణి శాంతారాం, పాల్గొని సచివాల యం కన్వీనర్స్ గృహ సారథులకి వాలంటీర్స్‌కి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని 7 నుంచి 18 ఏప్రిల్ వరకు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు వివరించి గత ప్రభుత్వంలో ప్రజలకి ఏమైనా మంచి జరిగిందా ఈ ప్రభుత్వంలో పార్టీలు అతీతంగా గాని వర్గాలు గాని కులాలు చూడకుం డా జగనన్న ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందాలని మండల నాయకులు తెలిపారు. సర్పంచులు తోకల సంతోష్ కుమార్, పోలిరెడ్డి రాజబాబు, కసిపిల్ల అప్పారావు, వైస్ ఎంపీపీ సొల్ల ఆదినారాయణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పొంగల్ రాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతన సత్యనారాయణ పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



గొలుగొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

రాష్ట్రంలో అరాచకమైన పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి కొన సాగుతుందని మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం లింగంపేట, లింగం ధరపాలెం, గింజర్తి పంచాయితీల్లో నిర్వహించారు. గ్రామాల్లో వీధుల వెంట అయ్యన్నకు హారతులు పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రస్తుత పాలన తీరు, అభివృద్ధి కుంటుపడిన విధానంపై వివరిస్తూ ముందుకు సాగారు. యువత పూర్తిగా ఉపాధి కోల్పోయిందని పంచాయితీ నిధులు దోపిడి గురయ్యాయని, పంచాయితీలు పూర్తిగా నిర్వీర్యం దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాజీమంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ బట్ అన్న పదం తప్ప ప్రజా శ్రేయస్సు, భావితరాల భవిష్యత్తుకు ఎక్కడ కనిపించకుండా పోయిం దని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో ఇదేమి ఖర్మ స్టిక్కర్‌లను ఆవిష్కరించారు. పంచాయితీల్లో ప్రభుత్వ పాలన తీరును ఎండగడుతూ కరపత్రాలను అందజేసి ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. మండల పార్టీ అధ్య క్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పోషణ పక్వాడ కార్యక్రమం

### పోషక విలువలతో కూడిన ఆహారం పిల్లలకు ఆరోగ్యం: సిడిపిఓ లక్ష్మీదేవి



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం కొత్తగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి సారాధ్యంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వలసమ్మ, రామలక్ష్మి పర్యవేక్షణలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల వల్ల కలిగే పోషక విలువలను గురించి వివరించారు. పిల్లలకు అందించాల్సిన అనుబంధ ఆహారం గురించి తెలిపారు. బాలామృతం పిల్లలకు ఏ విధంగా అందించాలో బాలింతలకు, గర్భిణులకు వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో తండ్రికి తగ్గ తనయుడుగా చెట్టి వినయ్



అరకులోయ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలో నిరంతరం గిరిజన సమస్యలపై విస్తృత పర్యటనలు జరుపుతూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించికున్న వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, నేడు 32వ సంవత్సరంలో అడుగు పెడుతూ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారు. రాజకీయ రంగంలో ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు రహదారులు లేని గ్రామాలను సైతం సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారానికి తనవంతు కృషి అందరి మన్ననలు అందుకుంటున్నారు. అంతేకాకుండా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పదవికి న్యాయం చేస్తూ ప్రజలు, యువత గుండెల్లో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటూ, తండ్రి అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణను ఆదర్శంగా తీసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల దరి చేర్చడంలో తన వంతు కృషి జరుపుతున్నారు. దీంతో వినయ్‌ను ముఖ్యంగా యువత ఎంతగానో ఇష్టపడుతున్నారు. ఏది ఏమైనా ప్పటికీ వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ బలోపేతంతో పాటు సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదని చెప్పవచ్చు. కాగా పుట్టినరోజు వేడుక జరుపుకున్న చెట్టి వినయ్‌కు నియోజకవర్గం ప్రజలు ముందుగా తమ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

04-04Pg5:Layout 1 4/4/23 12:31 AM Page 1



# మూడున్నర దశాబ్దాల కిందటి ఊచకోత కేసు కొట్టివేత

## మీరట్‌జిల్లా మాల్యానా ఘర్షణల కేసులో 39మంది విడుదల

**మీరట్(యుపి), ఏప్రిల్ 3:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ జిల్లా మాల్యానాలో 36 యేళ్లకిందట 72 మంది ముస్లింల ఊచకోత కేసులో మొత్తం 39 మంది నిందితులను స్థానిక కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో 900 విచారణలు జరిపిన న్యాయస్థానం నిందితులే హత్యకుపాల్పడినట్లు సరైన ఆధారాలు ప్రాసిక్యూషన్ అందించలేదని పేర్కొంటూ తీర్పుచెప్పింది. మీరట్ అదనపు జిల్లా కౌన్సెల్ సచిన్‌మోహన్ మాట్లాడుతూ 39మంది నిందితులకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ అవసరమైన సాక్ష్యాలు అందించలేక పోయినందున వారందరినీ అదనపు జిల్లా న్యాయమూర్తి లఖ్వీందర్‌సింగ్ సూద్ నిర్దోషులుగా ప్రకటించినట్లు తెలిపారు. 36 యేళ్లకిందటికేసులో మొత్తం 93 మంది నిందితుల్లో 23మంది చనిపోయారు. మరో 31 మందిని ఇప్పటివరకూ గుర్తించ లేకపోయారు. మీరట్‌జిల్లా మాల్యానాలో 1987 మే 23న మారణహోమం జరిగింది. ప్రొవిన్షియల్ సాయుధ కాన్‌స్టబులరీ భారీ బృందంతోపాటు వందలాదిమంది స్థానికులు తుపాకులు, కత్తులతో మాల్యానాలోకి ప్రవేశించారు. లోపల ఉన్నవారు ఎవరూ బయటకు పోకుండా ఆప్రాంతంలోని



మొత్తం ఐదు ఎంట్రీపాయింట్లను బ్లాక్‌చేసి ఊచకోతకు తెగబడ్డారు. ఈ ఘటనలో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రత్యక్ష సాక్షులప్రకారం మరణం అన్ని వైపులా ఉప్పెనలా తరుముకొచ్చింది. పిల్లలు, మహిళలతో సహా ఎవరినీ విడిచిపెట్టలేదు. కాలిపోతున్న ఓచిన్నారిని రిక్షా మీద విసిరివేయగా తన ఇద్దరుపిల్లల్ని పట్టుకుని ఉన్న యువతి కాలిపోయిన మృతదేహం ఓ ఇంటిలో గుర్తిం చారు. ఒకే కుటుంబానికి చెందిన 11 మందిని కాల్చి బావిలో పడేసినట్లు తెలిపారు. ఈ తీర్పుపై బాధితుల తరపున న్యాయవాది అల్లాద్దీన్‌సిద్దికీ విచారం వ్యక్తం చేసారు. విచారణలు కొనసాగుతున్న తరుణంలో ఇది ఆకస్మిక నిర్ణయం. 34 పోస్టుమార్టమ్‌లపై విచారణ జరగలేదు. నిందితుడిని క్రిమినల్‌ప్రొసీజర్‌కోడ్ 313 కింద విచారించలేదని మేం హైకోర్టులో అప్పీలు చేస్తా మని తెలిపారు. అదనపు జిల్లా న్యాయవాది ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. నిందితులను నిర్దోషులుగా విడుదలచేయడానికి అనేకకారణాలుం టాయని, మొదట పోలీసులు నిందితుల గుర్తింపుపరేడ్‌నిర్వహించలేదని, రెండోదిపోలీసులు ఓటరుజాబితానుంచి యాధృచ్ఛికంగా 93పేర్లను ఉంచారని ఆరోపించారు. మారణహోమానికి ముందే చనిపోయినవారు ఇందులో ఉన్నారని, తర్వాత ఆప్రదేశంలో ఎలాంటి ఆయుధాలులేవన్నారు. అటుకోర్టు తీర్పు తమను షాక్‌కు గురి చేసిందని బాధితులు వాపోయారు. 1987లో జరిగిన ఊచకోతలో మొత్తం 39 మంది నిందితులను నిర్దోషులుగాప్రకటిస్తూ మీరట్‌లోని స్థానికకోర్టు ఇచ్చిన తీర్పును మాల్యానా నివాసితులు పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించారు. ఈ తీర్పు విన్న తర్వాత రాత్రంతా నిద్రపట్టలేదని, పోరాటం సాగించాలనే సంకల్పం విచ్ఛిన్నచేసిందని, యాకూబ్ అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కేసులో ఆయన కూడా ఒక పిటిషనర్‌గా ఉన్నాడు. మాల్యానా మారణ కాండ జరగడానికి కొన్ని వారాలముందునుంచీ ఆ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితులున్నాయని స్థానికులు చెప్పారు. 1987 ఏప్రిల్ 14వ తేదీ స్థానిక నౌచండి జాతర సందర్భంగా బాణాసంచాకాల్చడంలో డ్యూటీలో ఉన్న ఒక పోలీసు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు ముస్లింలు మరణించారు. మీరట్‌లోని హాషింపురా క్రాసింగ్ సమీపంలో జరిగిన మరో సంఘటన ఆగ్నికి ఆజ్యంపోసింది. ఒక మతపరమైన కార్యక్రమంలో సినిమాపాటలు ప్లేచేయడంపై హిందూ ముస్లింల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం ఘర్షణకు దారితీసి చివరకు దహనం, దోపిడీ, అల్లర్లకు కారణమైంది.

## మతఘర్షణలపై మోడీ, షా మౌనమెందుకు?

### కపిల్ సిబల్ సూటి ప్రశ్న



**పాట్నా, ఏప్రిల్ 3:** శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో పశ్చిమబెంగాల్, బీహార్‌లో తాజాగా చోటు చేసుకున్న ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. వీటిని పూర్తి స్థాయిలో నియంత్రించడంలో అక్కడి ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దీనిపై కేంద్రం కూడా మౌనం వహిస్తోందని సోమవారం రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ఆరోపించారు. ఈ వ్యవ హారంపై ప్రధాని మోడీ, అమిత్ షాపై ఆయన విమర్శలు గుప్పించారు. పశ్చి మబెంగాల్, బీహార్‌లో మత ఘర్షణలపై ప్రధాని మోడీ మౌనంగా ఉండిపోవడాన్ని ఎంపీ కపిల్ సిబల్ ఆక్షేపించారు. ఈ ఘర్షణలు 2024 సార్వత్రిక ఎన్నికలకు కారణం కాకూడదన్నారు. హింస, దహనాలు, విద్వేష బీజాలు, రాజకీయ నాయ కులకు, రాజకీయ సిద్ధాంతాలకు మాత్రమే మేలు చేకూరుస్తాయని కపిల్ సిబల్ దేశ ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ద్వేషానికి సామాన్యుడు బలి అవుతా దన్నారు. రెండు రాష్ట్రాల్లో హింసపై ఇప్పటికైనా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడాలని, హింసను అరికట్టాలని కపిల్ సిబల్ కోరారు. ఈ హింసపై వారిద్దరూ మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. వారిద్దరూ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధమైన పాలన సాగనివ్వాలని కోరారు. బీహార్‌లో మత ఘర్షణల ఘటనలపై హోంమంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారని, పరిస్థితిని సమీక్షించేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో మాట్లాడారని కానీ, దీనిపై ఆందోళనవ్యక్తం చేస్తే సరిపోదని కపిల్ సిబల్ అన్నారు. రామనవమి ఉత్సవాల సందర్భంగా బీహార్‌లోని ససారంచ బీహార్ షరీఫ్ పట్ట ణాల్లో మతపరమైన హింస చెలరేగింది. ససారం, బీహార్ షరీఫ్‌లలో జరిగిన మత ఘర్షణలకు సంబంధించి పోలీసులు 45 మందిని అరెస్టు చేశారు.

## ప్రపంచదేశాల్లో 68.40 కోట్ల మందికి వైరస్

### 68.32 లక్షలమందిని కబళించిన కరోనా

**జెనీవా, ఏప్రిల్ 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ ఏదో ఒకచోట వైరస్ ఉనికిని చాటుకుంటున్నది. సోమవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.41 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటి వరకూ 68.32 లక్షలమందిచనిపోయినట్లు తేలింది. మరో 39,912 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.31 లక్షలమందిచనిపోయారు. మరో 6432 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.22 లక్షలమంది చనిపోయారు. మరో 7148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,551 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,71,363 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 2,58,663 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,449 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికికరోనాసోకి వారిలో 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,656 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## ఫిన్నిస్ ప్రధాని సన్నామారిన్‌కు ఉద్వాసన

### కన్సర్వేటివ్ పార్టీ ఆధ్వర్యంలో సంకీర్ణ కూటమి

**హెల్సింకి, ఏప్రిల్ 3:** ఫిన్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాన మంత్రి సన్నా మారిన్‌ను ప్రజలు సాగనంపారు. పోటా పోటీగా జరిగిన ఎన్నికల్లో కన్స ర్వేటివ్‌లు గెలిచినట్లు ప్రకటించారు. మొదటి మూడు స్థానాల్లో ఉన్న పార్టీలు 20శాతం ఓట్లు సాధించారు. ఒకేపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పరిస్థితి ఇపుడు లేదు. దీనితో ఫిన్‌ల్యాండ్‌లోకూడా సంకీర్ణ కూటమి తప్పదన్న అంచనాలు వెలువడ్డాయి. సన్నామారిన్ సోషల్ డెమొక్రటిక్‌పార్టీ మూడోస్థానంలో నిలిచింది. మళ్లీ ఎన్నికవడం దాదాపుగా లేనట్లేనని తెలుస్తోంది. నేషనల్ కోయెలిషన్ పార్టీ (ఎన్‌సిపి) ఆదివారం తాము విజయం సాధించామని, 20.8శాతం ఓట్లు వచ్చినట్లుప్రకటించింది. ఆ తర్వాత మరో పార్టీ ఫిన్నిస్‌కు 20.1శాతం ఓట్లు పోల్‌కాగా సోషల్‌డెమొక్రాట్స్ 19.9శాతం ఓట్లు సాధించారు. మూడు పార్టీలకు 20శాతానికి మించి ఓట్లు రాకపోవడంతో ఏపార్టీ కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేపరిస్థితిలేదు. 2400 మంది అభ్యర్థులు మొత్తం 22 పార్టీలనుంచి పోటీచేసారు. నార్డిక్ దేశానికి చెందిన పార్లమెంటులో ఉన్న 200 స్థానాలకు ఈసారి పోటాపోటీ ఎన్నికలుజరిగాయి. ఇపుడు నేషనల్ కోయెలిషన్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుదిశగా పావులు దుపుతోంది. పార్టీ నాయకుడు పిట్టెరీ ఓర్పో తాము విజయం సాధించామని, ఇతరుల మద్దతుతో తాము



ప్రభుత్వం ఏర్పాటుచేస్తామన్నారు. ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆదిశగా మద్దతు కూడగట్టడంలో ఆమెకీలకంగా వ్యవహరించిన సన్నామారిన్ 37 ఏళ్లకే ఫిన్లాండ్ ప్రధానమంత్రి అయ్యారు. ఆదేశ అధ్యక్షుడు సౌతీ నీనిస్టోతోపాటు నాటోలోచేరేందుకు కీలకపాత్రపోషించారు. ఇపుడు ఎన్నికైన ఎన్‌సిపినేత 53 ఏళ్ల ఓర్పో ఫిన్‌ల్యాండ్‌కు మాజీ ఆర్థికమంత్రిగా కూడాపనిచేసారు. ఇపుడు ఆయనే కొత్తప్రధాని అవుతారన్న అంచనాలున్నాయి. తన హయాంలో ఉక్రెయిన్‌కు తమ సంపూర్ణ మద్దతును అలాగే కొనసాగిస్తామని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించబోమని ఉక్రెయిన్‌కు చివరివరకూ మద్దతుగా నిలుస్తామని ఓర్పో ప్రకటించారు. రష్యాసేనలు ఉక్రెయిన్ నుంచి వెంటనే తరలివెళ్లిపోవాలని లేనిపక్షంలో రష్యాకు మరింత నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా నాటోలో చేరేందుకు ఎదురయిన అన్ని అడ్డంకులను అధిగమించిన ఫిన్‌ల్యాండ్‌కు నాటోలో చేరేందుకు టర్కీ, హంగరీ దేశాలు రెండూ కూడా సంతకాలుచేసాయి. ఫిన్‌ల్యాండ్‌పార్లమెంటు ఎడుస్కుంట'లో 48 స్థానాలు గెలుచుకన్న ఎన్‌సిపితర్వాత ఫిన్నిస్‌పార్టీయాంటి యూరోపియన్ యూనియన్ అజెండాతోను, వలసలకు వ్యతిరేక నినాదంతోను ఏర్పాటయిన ఈ పార్టీకి 46 స్థానాలు గెలుచుకుంది. ఇక సన్నా మారిన్ సోషల్ డెమొక్రాట్లు 43 స్థానాలు గెలుచుకున్నారు. దీనితో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అనివార్యం అవుతున్నట్లు ఎన్సీపీ నేత ఓర్పో తెలిపారు.

## సిరియా విమానాన్ని కూల్చేసిన ఇజ్రాయెల్



**జెరూసలేమ్, ఏప్రిల్ 3:** ఇజ్రాయెల్, సిరియా మధ్య ఇటీవల తీవ్ర ఉద్రిక్తతలు నెల కొన్నాయి. సిరియాకు చెందిన ఓ విమానం ఇజ్రాయెల్ గగనతలంలో తిరుగు తుండగా, సైన్యం దాన్ని కూల్చివేసినట్లు ప్రకటించింది. అయితే ఈ విమానంతో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ పేర్కొంది. కొన్నేళ్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య వైరం నడుస్తోంది. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని సిరియా కేంద్రంగా ఇరాన్ తమ కార్యకలాపాలు కొనసాగిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో గత కొన్నేళ్లుగా సిరియాపై ఇజ్రాయెల్ వరుస దాడులు నిర్వహిస్తోంది. మార్చిలోనే ఆరు సార్లు దాడుల చేసినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది. హామ్స్ ప్రావిన్స్‌లోని అవుట్‌పోస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని సిరియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని మధ్యప్రాంతంలోని వైమానిక స్థావరాలపై దాడులు జరిపినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ రెండు దేశాల మధ్య జరిగిన కాల్పులపై సిరియా నివేదిక తయారు చేసింది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్‌లో ఒక అధికారిని ఇజ్రాయెల్ సైన్యం చంపేసిందని పేర్కొంది. ఇది నిజం కాదంటూ ఇజ్రాయెల్ మిలటరీ కొట్టిపారేసింది.

## దేశంలో ఏడు ఐఐటిలు, 22 ఎన్ఐటిలో చైర్మన్ పోస్టులు ఖాళీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** దేశంలోని ఏడు ఐఐటిలు, 22 ఎన్ఐటిల్లో ఛైర్మన్‌పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యామంత్రిత్వశాఖప్రకటించింది. ఐఐటిలు, ఎన్ఐటిలలో ఛైర్‌పర్సన్ల పదవులు గౌరవహోదాగానే ఉంటాయి. ఈ ఛైర్‌పర్సన్లు సంబంధిత సంస్థల్లో బోర్డ్‌ఆఫ్ గవర్నర్లను పర్యవేక్షిస్తుంటారు. ఈ సంస్థల డైరెక్టర్లు ప్రిన్సిపల్ అకడిమిక్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా ఉంటారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ ఖాళీల విషయాన్ని లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలిపారు. ఛైర్‌పర్సన్లు, బోర్డ్ ఆఫ్‌గవర్నర్ల పదవులు ఏడు ఐఐటిల్లోనే ఖాళీలున్నాయని, అదేవిధంగా 22 ఎన్ఐటిల్లో కూడా ఛైర్‌పర్సన్లు, బోర్డ్ ఆఫ్ గవర్నర్ల పదవులు ఖాళీగా ఉన్నాయన్నారు. వాస్తవానికి ఎన్ఐటి డైరెక్టర్ సంస్థ బోర్డ్ ఆఫ్ గవర్నర్లను పర్యవేక్షిస్తారు. ఈ నియామకాలు జరిగేంతవరకూ ఆయనే పర్యవేక్షణాధికారిగా ఉంటారని మంత్రి వివరించారు. 11 ఐఐటిల్లో వివిధ రంగాలకు చెందిన సభ్యుల పదవులు ఖాళీగా ఉంటే 30 ఎన్ఐటిల్లో ఇద్దరు బోర్డ్ ఆఫ్‌గవర్నర్ల నామినిలు ఖాళీగా ఉన్నాయి. మరో 14 ఎన్ఐటిల్లో నామినేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. సంబంధిత రాష్ట్రాలనుంచి ఆమోదం రాలేదని మంత్రి వివరించారు. ఇదొక నిరంతరప్రక్రియ అని చట్టంలోని వివిధ అంశాలప్రాతిపదికగా వీటిని భర్తీచేయడం జరుగుతుందని, ఖాళీ పదవులకు నామినేషన్లు మంత్రిత్వశాఖపరిధిలో ఉంటుందని, ఇప్పటికే వీటిని పరిశీలన చేస్తున్నట్లు మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెల్లడించారు.

## నిరసనలతో ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** రాజ్యసభలో మరోసారి ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై విపక్షాలు దుమారం రేపాయి. అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు జాయింట్ పార్లమెంటరీ పార్టీ కమిటీతో దర్యాప్తుచేయించాలని, ఆదాని గ్రూప్ లోపాలను వెలికితీయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపిలు నల్లదుస్తుల్లో సభకు హాజరుకాగా టిఎంసి సభ్యులు నల్లటి ఫేస్‌మాస్క్‌లు ధరించి సభకు హాజరయ్యారు. వారితోపాటు ఇతర విపక్ష ఎంపిలు ఛైర్మన్ జగదీప్‌ధంకర్ సభలో ప్రవేశపెట్టిన పత్రాలను చదువుతుండగానే లేచి నిలబడి నిరసన నినాదాలుచేయడంప్రారంభించారు. చేసేదిలేక సభా ఛైర్మన్‌సభనను మధ్యాహ్నం వరకూ వాయిదా వేసారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని అనర్హుడిగా ప్రకటించడంపై నిరసన వ్యక్తంచేస్తూ ఎంపిలు నల్లదుస్తులు, నల్లబ్యాడ్జీలు ధరించి వచ్చినట్లు తెలిపారు. మోదీ ఆదాని భాయీభాయీ అని వారునినాదాలుచేసారు. జెపిసిని వెంటనే



నియమించి హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని వారుపట్టు బట్టారు. లోక్‌సభకూడా మధ్యాహ్నం రెండు గంటల వరకూ వాయిదా పడింది. ప్రస్తుత ఎంపి గిరిష్‌బాపట్, మాజీ ఎంపి ఇన్నోసెంట్‌ల మృతి పట్ల సభ సంతాపం ప్రకటించిన తర్వాత సభను వాయిదా వేసారు. పూణె సిట్టింగ్ ఎంపి బాపట్ కాగా ఇన్నోసెంట్ మాజీ ఎంపి చాలకుడి నియోజకవర్గంనుంచి స్వతంత్ర ఎంపిగా గెలిచారు.

## సరిహద్దుల్లో డ్రోన్ల ద్వారా పేలుడు సామాగ్రి

**జమ్ము, ఏప్రిల్ 3:** జమ్ముపోలీసులు పాక్‌వైపునుంచి వచ్చిన డ్రోన్ జారవిడిచిన మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సాంబా సెక్టార్‌లో ఒక అనుమానిత ప్యాకెట్‌ను డ్రోన్ కిందకు జారవిడవడం గమనించిన గస్తీ బృందం వెంటనే ఆప్రాంతానికి చేరుకుని స్వాధీనంచేసుకున్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలుచేసారు. మూడు పిస్టోళ్లు, నాలుగు గ్రేనేడ్లు, ఆరు మ్యాగజైన్లు 48 రౌండ్ల బుల్లెట్లను రికవర్ చేసుకున్నట్లు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించినట్లు సాంబా ఎస్ఎస్‌పి బేనామ్ తోష్ తెలిపారు. రఖ్‌బరోతియా ప్రాంతంలోని



రైల్వేలైన్‌వద్ద సోమవారం ఉదయం ఈ ప్యాకెట్‌ను గుర్తించారు. మూడు చైనా తయారీ పిస్తోళ్లు, గ్రేనేడ్లుఉన్నట్లు ఎస్ఎస్‌పి తెలిపారు. అదనపు ఎస్‌పి సురీందర్‌చౌదరి మాట్లాడుతూ సమాచారం అందుకోగానే తాము వెంటనే ఆప్రాంతానికి వెళ్లామని, బాంబు డిస్పోజల్‌స్క్వాడ్; ఎఫ్ఎస్ఎల్ బృందాలను కూడా వెంట తీసుకెళ్లినట్లు తెలిపారు. అధునాతన పేలుడుసామగ్రితో ఉందని ముందు అనుమానించామని, ఆ తర్వాత వాటిని నిర్వీర్యంచేసే స్క్వాడ్ తెరిచిచూస్తే మూడు ఇవిలభించినట్లు తెలిపారు. సరిహద్దువెంబడి ఈ ప్యాకెట్‌ను ఒక డ్రోన్ జారవిడిచినట్లు అనుమానిస్తున్నామన్నారు. బాక్సుతోపాటు 50 మీటర్ల ప్లాస్టిక్ తాడు కూడా ఉంది. దీన్నిబట్టిచూస్తే గగనతలంనుంచే డ్రాప్‌చేసారని ఆయన అన్నారు. మరింత సమాచారం కోసం సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు.

## మెట్లబావి ఘటనతో అక్రమ నిర్మాణాలపై దృష్టి



**ఇండోర్, ఏప్రిల్ 3:** మధ్యప్రదేశ్‌లో శ్రీరామనవమి వేడుక పెను విషాదాన్ని మిగిల్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. దుర్ఘటన జరిగిన ఆలయంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు ఐదుకుపైగా బుల్డోజర్లను పురమాయించింది. ఈ తొలగింపు ప్రక్రియ సరిగా సాగుతుందా? లేదా? పరిశీలించేందుకు భారీగా మున్సిపల్, పోలీసు అధికారులు సోమవారం ఉదయం అక్కడికి చేరుకున్నారు. ఇండోర్‌లోని బేలేశ్వర్ మహదేవ్ ఝూలేలాల్ ఆలయంలో గత గురువారం శ్రీరామనవమి వేడుకల్లో ఈ ప్రమాదం చేటు చేసుకున్న విషయం విదితమే. పటేల్ నగర్ ప్రాంతంలో ఉన్న ఈ పురాతన ఆలయంలో రామనవమి ఉత్సవాలకు పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో రద్దీ పెరిగింది. స్థలాభావం కారణంగా వేడుకలను చూసేందుకు కొందరు భక్తులు ఆలయ ప్రాంగణలో ఉన్న మెట్లబావి కప్పుపై కూర్చున్నారు. దీంతో బావి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయి 50 మందికిపైగా బావిలో పడిపోయారు. 36 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆలయంలో ఉన్న పురాతన మెట్లబావిని దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం మూసేశారు. అయితే జాగ్రత్తలు తీసుకోకుండా కేవలం పైన శ్లాబుతో ఫ్లోరింగ్‌చేసి, ఆలయాన్ని నిర్మించారు. ఈ విషయం తెలియక చాలా మంది బావి ఉన్న ప్రాంతంలో కూర్చునేసరికి బరువు మోయలేని ఈ దుర్ఘటన చోటు చేసుకుందని స్థానిక అధికారులు వెల్లడించారు. బావి లోతు దాదాపు 50 అడుగులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మెట్లబావి పైకప్పు అక్రమమని గత యేడాది మున్సిపల్ అధికారులు గుర్తించారు. దానిని తొలగించేందుకు యత్నించగా, ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని ఆలయ ట్రస్టు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో అధికారులు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రస్తుత ఘటనతో ఆలయంలో ఉన్న మరిన్ని అక్రమ నిర్మాణాలపై దృష్టిపెట్టారు. ఈ చర్యలను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ మేజిస్ట్రేట్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3637, మృతి ఏడుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,47,26,246

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3637 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,26,246కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,75,135 మంది కోలుకోగా 20,219 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,892కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,45,342కి చేరగా, 79,93,410 మంది వరకు కోలుకున్నారు. 1,48,444మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,38,565కి చేరింది. అందులో 67,61,300మంది కోలుకున్నారు. 71,629 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,77,920కి చేరింది. అందులో 40,36,185 మంది కోలుకున్నారు. 40,325 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,118కి చేరింది. అందులో 35,58,159 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## పాక్‌లో 1965 తర్వాత రికార్డుస్థాయి ద్రవ్యోల్బణం

### 35.4 శాతంగా నమోదు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 3:** పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మునుపెన్నడూ లేనంతగా క్షీణించింది. ఈ యేడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం 35.4శాతానికి చేరింది. 1965 తర్వాత ఈ స్థాయి పెరుగుదల ఇదే తొలిసారి అన్నది గమనార్హం. దీంతో, ఆ దేశంలో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయని పాక్‌కు చెందిన బిజినెస్ రికార్డర్ పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీ పొందడం కోసం పాక్ ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే లక్ష్యంతో ప్రజలపై పన్నుల భారం మోపింది. దాంతో, ద్రవ్యోల్బణం భగ్గుమంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరిగే ప్రమాదమున్నదని పాక్‌కు చెందిన రీసెర్చ్ సంస్థ ఆరిఫ్ అబీబ్ లిమిటెడ్ వెల్లడించింది. పాక్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలను అంగీకరించింది. పాక్ ఆర్థిక యేడాదిలో జూన్ నుంచి జనవరి వరకు రిటైల్ ద్రవ్యోల్బణం 20 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో 31.6 శాతం, మార్చిలో 35.4 శాతం నమోదైంది. గతేడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం 12.7 శాతమే అన్నది గమనార్హం. ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరిన నేపథ్యంలో పాక్‌లోని సామాన్య ప్రజలు నిత్యావసరాల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**20కి చేరిన తొక్కిసలాట మృతుల సంఖ్య**

**ప్రమాదంలో 20 వేల ఉద్యోగాలు**

రంజాన్ నెలలో చేపట్టిన ఆహార పంపిణీ సందర్భంగా



జరిగిన తొక్కిసలాటలో పాక్‌లో ఇప్పటి వరకు 20మంది చనిపోయారు. 20వేలమంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ఆ దేశంలోని దాదాపు 30 సెల్‌ఫోన్ అసెంబ్లింగ్ ప్లాంట్లు మూత పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. మూతపడినవాటిలో మూడు అంతర్జాతీయ కంపెనీలు కూడా ఉన్నాయి. డాలర్ల కొరత వల్ల ఈ కంపెనీలకు అవసరమైన పరికరాల దిగుమతి సాధ్యం కావడంలేదు. పెరుగుతున్న ధరలకు నిరసనగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమానికి అక్కడి వాణిజ్య సంఘాలు సిద్ధమవుతున్నాయి.

రంజాన్ తర్వాత ఆందోళన చేపడ్తామని మర్కజీ తంజీమ్ తజ్రాన్ అధ్యక్షుడు మహ్మద్ క్లాఫీచౌదరీ తెలిపారు. ఈలోగా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చమురు ధరల తగ్గింపు ప్రతిఫలాలను ప్రజలకు చేరనీయలేదని ఆయన ఆరోపించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం..


### అప్పుడే పుట్టిన శిశువును చంపిన కుక్క!

**బెంగళూరు, ఏప్రిల్ 3:** వీధి కుక్కల దాడులు ఆగడం లేదు. నిత్యం ఏదో ఒక చోట ప్రజలపై దాడులు చూస్తూనే ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఓ బాలుడిని కుక్కలు దాడి చేసి చంపాయి. ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో కూడా ఓ బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. తాజాగా అప్పుడే పుట్టిన



శిశువును కరిచి చంపిన ఘటన దేశంలో సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటన కర్ణాటక శివ మొగ్గ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డులో జరిగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ఓ వీధి కుక్క అప్పుడు పెట్టిన శిశువును నోట కరుచుకుని తీసుకెళ్తోంది. కుక్క శిశువుతో ప్రసూతి వార్డు చుట్టూ తిరగడాన్ని చూసిన సెక్యూ రిటీ సిబ్బంది వెంటనే కుక్కను తరిమికొట్టారు. శిశువును ఆస్పత్రి లోపలికి తీసు కెళ్లారు. కానీ శిశువు అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటన ఆస్పత్రిలో కలకలం సృష్టించింది. అయితే చనిపోయిన శిశువునే కుక్క నోట కరుచుకుని వెళ్లిందా..లేక కుక్కనే చంపిందా అనేది విచారణ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీ సులు వెంటనే కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించారు. శిశువును పోస్టు మార్టంకు తరలించారు. పోస్టుమార్టం తర్వాతే శిశువు మృతికి గల కారణాలు తెలిసే అవకాశంఉంది. అయితే శిశువుకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది. శిశువు తల్లిదండ్రులు ఎవరు అనేది కూడా తెలియరాలేదు. పోలీసులు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణుల రికార్డులను పరిశీలిస్తున్నారు.

రవితేజ తాజా చిత్రంరావణాసుర... సుధీర్‌వర్మ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా రాబోతోంది.. ఈనేపథ్యంలో సుశాంత్ 'రావణాసుర' విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



# 'రావణాసుర' చేయటానికి అదే కారణం

**'రావణాసుర' మీరా? రవితేజనా?**

సుశాంత్ యాజ్ రామ్‌ని రావణాసుర పోస్టర్ రిలీజ్ చేశారు.. రావణాసుర టైటిల్ రోల్ రవితేజగారు చేస్తున్నారు.. ట్రైలర్‌నుచూస్తే గ్రే షేడ్స్ అందరికీ నచ్చుతాయి.. హీరోస్ డోంట్ ఎగ్జిస్ట్ అనే ట్యాగ్‌లైన్ ఉంది.. మరి ఇందులో రాముడు ఎవరో.. రావణాసురుడు ఎవరో సినిమా చూసి తెలుసుకో వాల్సిందే.. రావణాసుర చాలా ఎక్సయిటింగ్ థ్రిల్లర్ ... కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి... ట్రీట్‌మెంట్ కొత్తగా ఉంటుంది..

**మీరు థ్రిల్లర్ చేయటం ఇదే తొలిసారి కదా?**

అవును.. ఇచట వాహనములు నిలుప రాదు.. లో కొంత థ్రిల్లర్ ఉంటుంది.. కానీ కంప్లీట్ థ్రిల్లర్ మాత్రం రావణా సురే..ఇందులో కొత్తగాకన్పించే అవకాశం వచ్చింది... ఈసినిమా చేయటానికి కారణం అదే. వెర్సటైల్ యాక్టర్‌గా అన్ని రకాల పాత్రలు చేయాలనేది నా ఆలో చన.. రావణాసురలో ఆ కొత్తదనం కన్పిస్తుంది..

**రావణాసుర కథ చెప్పినపుడు ఎలా అన్పించింది?**

అభిషేక్‌గారు ఫోన్ చేసి చెప్పినపుడు, ఒక కథ రెడీ చేసి సినిమాచేయాలనే ఆలోచనలో ఉన్నాను..అభిషేక్ గారికి కూడ అదే చెప్పాను.. కానీ కథ విన్నపుడు మాత్రం చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది. రవితేజగారిని ఎపుడూ ఇలా చూడలేదు. ఒక ప్రేక్షకుడిగా నాకు చాలా కొత్తగా అన్పించింది.. నా పాత్ర చాలా కీలకంగా ఉంది. సినిమా అంతా ఉంటుంది..దీనికి మరో డైమెన్షన్ తోడైతేబావుటుందని చెప్పాను.. సుధీర్‌వర్మ గారికి కూడఅది నచ్చి చాలా సాఫ్ట్‌గా వర్క్ చేసి నేను అనుకున్న దానికంటే అద్భుతంగా ఆ డైమెన్షన్‌ను తీసుకొచ్చారు. మరో లేయర్ యాడ్ అయ్యింది.. రవితేజగారికి కూడ ఇది చాలా నచ్చింది.. నేను అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది.

**రవితేజతో కాంబినేషన్ సీన్లు ఎలా ఉంటాయి?**

కచ్చితంగా థియేటర్లో చాలా ఆసక్తికరంగా ఉంటాయి. రవితేజ గారిని కొత్తగా చూపించారు. నన్ను కొత్తగా చూపించారు. సీన్స్ అన్నీ ఇంట్రెస్టింగ్‌గా ఎక్సయిటింగ్‌గా ఉంటాయి.

**నిర్మాత అభిషేక్ నామా నిర్మాణంలో చేయటం ఎలా అన్పించింది?**

అభిషేక్‌గారితో గ్రేట్ జర్నీ నిజానికి ఈ సినిమాలో ఈ పాత్రని నన్ను తీసుకోవాలనే ఆలోచన కూడ ఆయనిదే. ఈ సందర్భంగా అభిషేక్‌గారికి కృతజ్ఞతలు.

**ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 15 సంవత్సరాలు అవుతున్నాయి. అయితే సినిమాలు మాత్రం చాలా సెలెక్టివ్‌గా గ్యాప్ తీసుకొని చేస్తున్నారని అన్పిస్తోంది?**

అక్కినేని కుటుంబం నుంచి రావటం నా అదృష్టం.అయితే నేను మొదటి నుంచి నుంచి కూడ నాకు వస్తున్న అవకాశాలతోనే ముందుకు వెళ్లాను.. కొన్ని సినిమాలు ఆలస్యం కావటం, అనుకున్న సమయానికి రాకపోవటం, ఇలా నాచేతుల్లో లేనివి కూడ కొన్ని జరిగాయి..ఇంత గ్యాప్ ఎందుకు వస్తుందని కొన్ని సార్లు నాకే తెలియదు.. అయితే ఇంత గ్యాప్ వచ్చినా నా మైండ్లఓ ఎపుడూ నెక్ట్స్ సినిమా చేస్తున్నామనే స్ఫూర్తి ఉండేది. చిలసౌ తర్వాత ఇక గ్యాప్ తీసుకోకూడదని బలంగా నిర్ణయించుకున్నాక కోవిడ్ వచ్చింది.. దీంతో మళ్లీ గ్యాప్ వచ్చింది. అయితే గత ఆరు మాసాలుగా చాలా బిజీగా ఉన్నాను..సోలో హీరోగా. ఒక కథ ఓకేచేశాను.. ఇంకొన్ని కథలు వింటున్నా.

**అలవైకుంఠపురములో తర్వాత మీ కెరీర్ మరో మలుపుతీసుకుందని అనుకోవచ్చా?**

అలవైకుంఠపురములో నాకు మంచి పేరుతీసుకొచ్చింది.. నార్త్‌లో కూడ ఫేం తీసుకొచ్చింది.. అయితే ఈసినిమా తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి. అయితే నేను అన్నీచేయలేదు..రావణాసుర, భోళాశంకర్, ఇలా ఎక్సయిట్ చేసినసినిమాలు మాత్రమే చేశా.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

సోలో హీరోగా ఈ ఏడాది ఒక సినిమా ఉంటుంది.. అలాగే మెగాస్టార్ చిరంజీవిగారితో భోళశంకర్ సినిమా చేస్తున్నా.

## 'విరూపాక్ష'లో కథే హీరో: సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్‌థ్రిల్లర్ విరూపాక్ష సంయుక్తమీనన్ కథానాయిక.. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి.సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21 ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్నివిడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఇపటి వరకు విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈ మూవీ నుంచి పాత్రలను పరిచయం చేస్తూ



నిర్వహించిన కార్యక్రమంలో యూనిట్ పాల్గొంది.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, 2019లో ఈ కథ విన్నానని అన్నారు. చిన్న ఆఫీసులో ఈ కథ వినటం జరిగిందన్నారు. ముందుగా సుకుమార్ నుంచి కాల్ వచ్చిందన్నారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని అపుడే ఫిక్స్ అయ్యానని అన్నారు. ఈసినిమాను చూసి మా అమ్మ, మీ అమ్మగారు గర్వంగా చెప్పుకుంటారు. ఈసినిమాను ఎంతో అద్భుతంగా తెరకెక్కించారన్నారు. దర్శకుడు కార్తీక్‌కు హ్యాట్సాఫ్ అన్నారు.. పాటలుబాగా వచ్చాయన్నారు. అందరూ ఎంతగానో సహకరించారన్నారు. ఈసినిమా అందరినీ నచ్చితీరుతుందని అన్నారు. మా నిర్మాతలకు ఎపుడూ రుణపడిఉంటానని అన్నారు. ఓ ఫిక్షన్ స్టోరీ అందరికీ రీచ్ అవుతుందని పాన్‌ఇండియాలో రిలీజ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంయుక్త మీనన్, కార్తీక్ దండు, నిర్మాత బివిఎస్‌ఎన్‌ప్రసాద్, నటుడు సాయిచంద్, సునీల్, బ్రహ్మాజీ, శ్యామల, అభినవ్, అజయ్, కెమెరామెన్ శ్యాందత్, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర తదితరులు మాట్లాడారు.

## అంతర్జాతీయ పురస్కారాలు



బాలీవుడ్ నటుడు ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రామ్ ప్రధాన జంటగా నటించిన ఇటీవల సెన్సేషన్ మూవీ బలగం. మరోసారి వార్తల్లోకెక్కింది.. కమెడియన్ నుంచి దర్శకుడిగా మారిన వేణు యెల్దండి ఈ ఫ్యామిలీ డ్రామాకి దర్శకత్వం వహించారు.. ఉక్రెయిన్‌లోజరిగిన ఒంక్యో ఫిల్మ్ అవార్డుల్లో ఈచిత్రం ఇప్పటికే ఉత్తమ డ్రా మా ఫీచర్‌ఫిల్మ్‌గా అవార్డును గెల్చుకుంది.. తాజాగా మరో 4 అవారుడ్లను గెలుచుకుంది.. వాషింగ్టన్ డిసి ఇంటర్నేషనల్ సినిమా ఫెస్టివల్‌లో ఉత్తమ ఫీచర్ డైరెక్టర్, ఉత్తమ నటుడు (ప్రియదర్శి),ఉత్తమ నటి (కావ్య కళ్యాణ్‌రామ్) ఉత్తమ కథ (వేణు యెల్దండి) అవార్డులను గెలుచుకుంది.. అంతేకాదు రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులను సొంతం చేసుకుం టుందని యూనిట్ సంతోషంగాఉంది.. మురళీధర్‌గౌడ్, జయరామ్, రూప, రచ్చరవి తదితరులు నటించారు.. ఈచిత్రాన్ని హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి నిర్మించారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.




## లైకా ప్రొడక్షన్స్ చేతికి 'మిషన్: చాప్టర్1'

భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ వరుస సక్సెస్‌లను సొంతం చేసుకుంటున్నారు ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్. సినిమాలను నిర్మించటంతోపాటు డిస్ట్రిబ్యూషన్ రంగంలోనూ తనదైన పంథాలో ఈ సంస్థ రాణిస్తున్న సంగతి తెలిసిందే.. ఎవరూ టచ్ చేయని సినిమాలను ప్రేక్షకులకు అందిస్తోంది లైకా ప్రొడక్షన్స్.. కోలీవుడ్ హీరో అరుణ్ విజయ్ హీరోగానటిస్తున్న తాజాగా చిత్రం మిషన్: చాప్టర్1. తాజాగా లైకా ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్నక్రేజీ చిత్రాల జాబితాలో చేరింది.. ఈచి త్రానికి ఎం.రాజశేఖర్ ఎస్,స్వాతి నిర్మాతలు..



సినీ ఇండస్ట్రీలో దిగ్గజ చిత్రాలుగా అందరి అభిమానాలను పొందిన 2.0,పొన్నియిన్ సెల్వన్, ఇండియన్2 చిత్రాలు సహా ఎన్నో భారీ చిత్రాలనులైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. తాజాగా మిషన్: చాప్టర్ 1 సినిమాను విశ్లేషించి ఒక పరిమితమైన హద్దులను లేకుండా అన్నివర్గాల ప్రేక్షకులను అకట్టుకుంటుందని భావించింది లైకా టీం... ఈ క్రమంలో భాషా పరమైన హద్దులను ఈసినిమా దాటుతుందని, లైకా ప్రతినిధులు భావించారు.. దీంతో లైకా సంస్థ మిషన్: చాప్టర్ 1చిత్రాన్ని నాలుగు భాషల్లో భారీఎత్తున విడుదల చేయటానికి సిద్ధమైంది.. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్, ఆడియో, థియేట్రికల్ రిలీజ్‌కు సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. విజయ్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఎమీజాక్సన్ ఈచిత్రంలో నటిస్తున్నారు.. జైలును సంరక్షించే ఆఫీసర్ పాత్రలో ఆమె కన్పించనున్నారు. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా కోసం లండన్ జైలును పోలిఉండేలా చెన్నైలో భారీగా ఖర్చుతో ఓ జైలు సెట్ వేశారు. హీరో అరుణ్ విజయ్ ఆయనే స్వయంగా యాక్షన్ సన్నివేశాల్లో నటించారు. దీంతో ఆయా సన్నివేశాలు చాలా రియలిస్టిక్‌గా వచ్చాయి..

## రష్మిక మందన్న 'రెయిన్‌బో' ప్రారంభం

రష్మిక మందన్న ప్రధానపాత్రలోట్రీజ్ రొమాంటిక్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ రెయిన్‌బో.. ఈచిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు. ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్‌ఆర్ ప్రభు అనౌన్స్ చేశారు. ప్రారంభం నుంచి డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాణ సంస్థ, దాని విలక్షణమైన కథాంశాలు, నాణ్యమైన విలువలకు పేరొందింది... రష్మిక మందన్న ప్రధాన పాత్రలోనటిస్తోంది.. నూతన దర్శకుడు శాంతరూబన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సోమ



వారం ఘనంగా జరిగింది.. తొలి సన్నివేశానికి ప్రముఖ నటి అక్కినేని అమల క్లాప్ ఇచ్చారు.. అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. సురేష్‌బాబు స్క్రిప్టును అందించారు.. సందీప్ కిషన్, శరత్ మరార్, సుప్రియ అక్కినేని, బాపి, వెంకీ కుడుముల, కెకె రాధామోహన్, దామోదర్‌ప్రసాద్, దర్శకుడు శశికిరణ్, రిలయెన్స్ శ్రీధర్, జెమినీ కిరణ్ హాజరై టీంకు బెస్ట్ విషెస్ తెలిపారు. నటుడు దేవ్ మోహన్ ఈసినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నారు.. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం, భాస్కరన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈరెండూ సినిమాలో ఆకర్షణగా ఉండబోతున్నాయి.. రష్మిక మాట్లాడుతూ, ఈచిత్రం కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నానని అన్నారు. దర్శకుడు శాంతరూపన్ అద్భుతమైన కథతో వచ్చారన్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు.టీం అందరితో కలిసి పనిచేయటానికి ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఒకే ఒక జీవితం తర్వాత మరో మంచి కథతో మీ ముందుకు రాబోతున్నామన్నారు. దర్శకుడు శాంతరూపన్ చాలా మంచి కథను. రాసుకున్నారని అన్నారు. రష్మికగారికి కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శాంత రూన్, దేవ్ మోహన్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 7నుంచి ప్రారంభం అవుతుందని అన్నారు.

# నేను దేనికోసం ఎదురు చూడను..



నాచురల్ స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ దసరా. మార్చి 30న విడుదలై బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంది.కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు.. దసరా మూవీ సక్సెస్‌ఫుల్‌గా దూసుకుపోతున్న సందర్భంగా నాని మీడియాతో మాట్లాడారు.

**దసరా విజయం ఎలా అన్పించింది?**

సినిమా చూసిన వారంతా గొప్పగా స్పందిస్తున్నారు.. విడుదలైనప్పటి నుంచి నా ఫోన్ మ్రోగుతూనే ఉంది.. మాట్లాడి చాలా కాలం అయిన వారుకూడ ఎమోషనల్‌గా మెసేజ్‌లు పెడుతుంటే, దీని కోసమే సినిమా తీశాం కదా అన్పించింది.. చాలా ఆనందంగా ఉంది.

**దసరాలో చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సీన్లు ఏంటి?**

దసరా లొకేషన్‌లోఎంజాయ్ చేస్తూచేసిన సీన్ ఏది లేదు.. అన్నీ చాలాకష్టపడి చేసిన సీన్లే.. ధుమ్ము, ధూళి, వేడి మధ్య పనిచేశాం...అయితే బాగా వస్తున్నాయని ఫీలింగ్ మాత్రం అన్ని సీన్లకు ఉంది.. థియేటర్‌లోఎలా ఉంటుందో అని ఎక్సయిటెడ్‌గా అన్పించిందిమాత్రం దసరా క్లైమాక్స్. ప్రేక్షకులతో కలిసి థియేటర్‌లో చూడటానికి చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూశాం.. ఆన్‌లైన్ ఎడిటింగ్ చూసినపుడు మేం షాకయ్యాం.. మీరు కంప్లీట్ రీరికార్డింగ్‌తో చూసే సరికి ఆ ఇంపాక్ట్ ఇంకా పెరిగింది

**రామ్‌చరణ్‌కు రంగస్థలం, అల్లుఅర్జున్‌కు పుష్ప.. మీకు దసరా.. అని సోషల్‌మీడియాలో మాట్లాడుకుంటారు.. ఈసినిమా మీలో నటుడికి తృప్తిని ఇచ్చిందా?**

నటుడిగా నేను ఆనందపడతాను.. కానీ తృప్తి పడను.. ఎపుడూ తృప్తి పొందుతామో ఇంకా ప్రయత్నం చేయటంలో అలసత్వం వచ్చేస్తుంది. ఈసినిమాకే కాదు.. ఏ సినిమాకు తృప్తి పడను.. ఆనందం మాత్రం ఉంటుంది. దసరాతో టీం అందరికీ మంచి పేరు వచ్చింది. గ్రేట్ ఫీలింగ్.

**ఇపుడు మాస్ట్ రస్టిక్ సినిమాలు నడుస్తున్నాయికదా.. ఇలాంటి సినిమా కోసం ఇన్నాళ్లు ఎదురుచూశారా?**

నేను దేనికోసం ఎదురుచూడను.. దసరా మాస్ సినిమా.. పెద్ద బ్లాక్‌బస్టర్..ఈసినిమా విడుదలకు ముందే దాని నుంచి బయటికి వచ్చాను.. ఇపుడు ఆరేళ్ల పాపకి తండ్రిగా ఓ సినిమా చేస్తున్నా.. నేను ఏ బ్రాకెట్‌లో పడకూడని భావిస్తాను.. అన్ని వర్గాలప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేయాలనేది నా ఆలోచన.. జెర్సీ ఫ్యాన్స్ ఉన్నారు.. ఇపుడు దసరా ఫ్యాన్స్ ఉన్నారు.. వాళ్లకి సినిమా ఉండాలి..వీళ్లకి సినిమాఉండాలి... నటుడిగా ఈ వైవిధ్యం ఉండలాఇ

**దసరాకు నార్త్ నుంచి స్పందన ఎలా ఉంది?**

చాలా అద్భుతంగా ఉంది.. చాలా గొప్ప రివ్యూలు వచ్చాయి.. చూసినవారంతా ఈ ఏడాది మా ఫేవరేట్ ఫిల్మ్ దసరా అంటున్నారు.. మేం ఊహించినదానికంటే అక్కడ ఎక్కువ స్పందన వస్తోంది.. మేం ఊహించిన ఓపెనింగ్ వచ్చేసింది.. దసరాకి వచ్చింది కొన్ని స్ట్రయిట్ హిందీ సినిమాలకి కూడ రాలేదు.. రోజురోజుకీ పెరుగుతోంది.

**ప్రభాస్, మహేష్ వంటి స్టార్ హీరోలు దసరాను మెచ్చుకుంటూ మెసేజ్‌లు పెట్టటం ఎలా అన్పించింది?**

చాలా ఆనందంగా ఉంది.. జెర్సీ,శ్యాంసింగరాయ్ సమయంలో కూడ చరణ్, తారక్, ప్రభాస్ అన్న, మహేష్ గారు, చిరంజీవిగారు ఇలా అందరూ మెసేజ్ చేశారు.. ఇది ఆనందంతోపాటు బాధ్యతను కూడ పెంచుతుంది

## అల్లు అయాన్‌కు బన్నీ బర్త్‌డే విషెస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తనయుడు అల్లు అయాన్.. తాజాగా 9వ పుట్టినరోజు జరుపుకున్నాడు. అభిమానులు, కుటుంబ సభ్యులు అల్లు అయాన్‌కు బర్త్‌డే విషెస్ తెలిపారు. వాటిలో అత్యంత హత్తుకునేది అయాన్ తండ్రి విషెస్ ..అల్లు అర్జున్ తన సోషల్ మీడియా ద్వారా అయాన్‌కు బర్త్‌డే విషెస్ తెలిపారు. తన కొడుకుతో కలిసి ఉన్న అందమైన ఫొటోను షేర్‌చేశారాయన. 'నా జీవితంలోని ప్రేమకు జన్మదిన శుభాకాంక్షలు.. నా స్వీటెస్ట్ చిన్నిబాబు, అల్లు అయాన్ అని శారు. ఆయాన్ చిరునవ్వుతో ముద్దుగా కన్పిస్తుండగా,బన్నీ పుష్ప హెయిర్‌స్టైల్‌తో ఉన్నారు.





## వరుస ఆఫర్లు

అనతి కాలంలోనే ఏజెంట సాయి శ్రీనివాస్ ఆత్రేయ, కలర్ ఫొటో, మసూద ఇలాంటి సూపర్‌హిట్స్ అందుకుని తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి వై.క్రాంతికుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం తాలూకాలోని శెట్టూరు గ్రామానికి చెందిన చెందిన క్రాంతి ఒక పల్లెటూరి కుర్రాడు.. ఆంధ్ర-కర్ణాటక సరిహద్దుల్లో నివసించటంతో కన్నడ భాష వచ్చింది. ఇంట్లో టివి లేకపోవటం, రేడియోలో సినిమాస్టోరీలు, పాటలు వినటంతో సినిమాలపై ప్యాషన్ మొదలైం ది.. అంతేకాదు. పోస్టర్లు మీద డైరెక్టర్ కావాలని కలలు కన్నాడు.. కానీ అంతర్ముఖ స్వభావం వల్ల వెనకడుగు వేస్తూ వచ్చాడు.. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి మూడు డిప్లొమోలు మరియు పీజీ (థియేటర్) పూర్తిచేసిన క్రాంతికుమార్ హైదరాబాద్‌కు అనేక లఘు చిత్రాలకు పనిచేశాడు.. మరియు నాటకాల కోసంసెట్‌లను రూపొందించారు. అతని ప్రతిభ చూపి రజాకార్ 2014-15లో ఉత్తమ డిజైనర్‌గా నంది అవార్డును గెలుచుకున్నారు.. నంది అవార్డుతో మొదలైన గెలుపు క్రాంతి కుమార్‌కు ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది... అలాగే మసూదా చిత్రానికి ఇంటర్వెల్ సన్నివేశంలో డంప్‌యార్డు సెట్‌తో ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.. రవితేజ బ్యానర్‌లో విశ్వక్‌సేన్ హీరోగా సినిమా కొత్తవాళ్లతో కర్నూలు సినిమా బ్యాక్‌డ్రాప్‌లో రానున్నాయి..

## అల్లరి నరేష్ 'ఉగ్రం' రిలీజ్ డేట్



అల్లరి నరేష్, విజయ్ కనకమేడల టీం వర్క్‌తో తెలుగులో క్రేజీకాంబినేషన్‌లో ఒకటిగా మారు తోంది.. వీరిద్దరూ కలిసి చేసిన మొదటి చిత్రం నాంది ..విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్ సక్సెస్‌ను అందకుని , వారి రెండో చిత్రం ఉగ్రంపై పాజిటివ్‌బజ్‌ని క్రియేట్ చేసింది. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలచేసిన టీజ్‌కు మంచి స్పందన వచ్చింది. నరేష్ సీరియస్ కాప్ రోల్‌లో కన్పించటం క్యూరియాసిటీని పెంచింది... ఫస్ట్‌సింగిల్ దేవేరికి అద్భుతమైన స్పందన రావటంతో బ్లాక్‌బస్టర్ నోట్‌లో మ్యూజిక్ ప్రమోషన్లను కూడ ప్రారంభించారు.. మేకర్స్ తాజాగా సినిమా విడుదలతేదీని ప్రకటించారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా ఉగ్రం మే5న ప్రేక్షకులముందుకు రాబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఇంటెన్స్‌గా కన్పిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్నిషైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి,హరీష్ పెద్దినిర్మిస్తున్నారు. తూమ్ వెంకట్‌కథ అందించారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

# వైకాపా సమావేశానికి 'ధర్మాన' గైర్హాజరుపై చర్చ!

### వైఎస్సార్ ఆసరా మీంటింగ్ కోసమై గైర్హాజరు తీవ్ర అహనంతో మాటలు తుళ్లుతున్న ధర్మాన ఇప్పుడు జిల్లాలో హాట్ టిఫిక్



శ్రీకాకుళం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు గైర్హాజరు కావడంపై ఆ పార్టీ వర్గాల్లో జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితంలో తీవ్ర ఓటమి చవి చూసిన ఆ పార్టీ ఇంకా సాకునుంచి తేరుకోలేకపోతుంది. ఇప్పటి వరకు అందిస్తున్న సంక్షేమపథకాలు వాలంటీర్లు, సచివాలయం పేరుతో 98శాతానికి పైగా స్థానిక సంస్థలు కైవసం చేసుకున్న ఆ పార్టీ సిఎం వైఎస్ జగన్ ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకున్నప్పటికి తమ కష్ట ఫలితమేనని బీరాలు పోయారు. ఒక్కసారిగా రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు పోవడంతో 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లు, పట్టభద్రులు, యువత పార్టీకి దూరంగా ఉన్నారనే సంకేతం వచ్చింది. మరోవైపుతెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ముందుకు వస్తున్నారు. ఇప్పటి వరకు వాపును బలుపుగా భావించిన ఆ పార్టీ నేతలు ఒక్కసారిగా షాక్‌కు గుర య్యారు. దీనికి కారణం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుకు ఎటువంటి సంక్షేమ పథకాలు ఉండవు. దీంతో వీరిపై వాలంటీర్లుకు, సచివాలయం సిబ్బందికి, నాయకులకు పెత్తనం చేసే అవకాశం ఉండదు. ఎన్నికల అనంతరం సిఎం వైఎస్ జగన్ వరుసగా రెండుసార్లు ఢిల్లీ వెళ్లి ముందస్తు ఎన్నికలకు వెళ్తారని సుమారు 50 మంది ఎమ్మె ల్యేకు టిక్కెట్లు దక్కవని, కొంత మంది మంత్రుల పదవులు కూడా మారుస్తారనే ప్రచారం జోరుగా సాగింది. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రుల్లోను టెన్షన్ ఉన్నప్పటికి ధర్మాన గైర్హాజరుపై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన కేడర్ మాత్రం వ్యక్తిగత పనుల వల్ల సమాచారం ఇచ్చే హాజరు కాలేదని చెబుతున్నారు. అటు గడపగడపకు సమావేశంలోను ఆగస్టు వరకు కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోవాలని చెబుతూ మంత్రివర్గం మార్పు కేవలం మీడియా సృష్టే అని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలో ధర్మాన బైరి, సింగుపురం, కృష్ణపుపేట, కండేంవలస, సానివాడ తదితర గ్రామాల్లో ఆసరా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఓడిపోతే తనకు నష్టం లేదని, ప్రజలకే నష్టమని వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది. వేరే ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని హెచ్చరించారు. ఈ విషయంపై ప్రజలను మభ్యపెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్ష

గార, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

మండలంలో గార, కళింగపట్నం, అంపోలు కేంద్రాల్లో జరిగిన పదవ తరగతి పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఈ కేంద్రాల్లో 931 విద్యార్థులకు గాను ఆరుగురు గైర్హాజరైనట్లు ఎంఇఒ సోమేశ్వరరావు తెలిపారు. గారలో ఐదుగురు, అంపోలులో ఒకరు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

## నేడు మంత్రి ధర్మాన కళింగపట్నం రాక

గార, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కళింగపట్నంలో వైఎస్సార్ ఆసరా పథకం కింద చెక్కుల పంపిణీ కోసం కళింగపట్నం వస్తున్నందున మండలంలోని వైసీపీ నాయకులు హాజరు కావాలని మండల కన్వీనర్ పీస శ్రీహరి కోరారు. మంగళవారం ఉదయం 9 గంటలకుజరిగే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పేట చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

నరసన్నపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



నరసన్నపేటలో జరుగుతున్న వివిధ చెరువుల ఆక్రమణలనుభూకబ్జాలపై శ్రీకాకుళం జిల్లా పరి షత్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ నందు నరసన్నపేట తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఫిర్యాదు చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలు, భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించకుంటే చెరువు చెరువు ఎక్కడున్నావ్? అని ప్రశ్నించుకునే పరిస్థితి వస్తుం దని అన్నారు. దిగువ స్థాయి అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేదని తెలిపారు.

## శివశంకర్ కాలనీలో కాలువలు నిండి రోడ్డుపైకి మురికినీరు

పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీ శివశంకర్ కాలనీ 4వ వీధిలో కాలువలు నిండి మురికినీరు రోడ్డుపైకి వస్తున్నా గత కొన్ని నెలలుగా పంచాయతీ వాళ్లు పట్టించుకోవడం లేదంటూ ఆ వీధి ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యపై ఆ వీధి ప్రజలు టీడీపీ నాయకుల దృష్టిలో పెట్టారు. స్పందించిన టీడీపీ నాయకులు ఆదివారం ఆ వీధిలోని కాలువలు నుంచి రోడ్డుపైకి వస్తున్న మురికినీటి దుస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మా ప్రభుత్వంలో సీసీ రోడ్లు వేసి ఇరువైపులా కాలువలు నిర్మించి ఎవరికి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టామని వారు అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పారిశుధ్య పనులు అంటే ఏమిటో తెలియని పరిస్థితి వచ్చిందని, ఇరువైపులా కాలువలు లేకుండా కబ్జాకు గురైనా చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయవుతున్నారని వారన్నారు. ఇదిలా ఉండగా కాలువలు నిండి రోడ్డుపైకి మురికి నీరు వస్తున్నా పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంపై టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. ప్లాన్ అప్రూవల్, ఇంటి పన్నులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ పారిశుధ్య పనులపై ఎందుకు లేదని టీడీపీ నాయకులు మండిపడ్డారు. ఈ సమస్యపై అధికారులు స్పందించకపోతే పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, మాజీ ఎంపీటీసీ కనకల నారాయణ, ఆర్.చలపతి, ఇప్పిలి రాజా, వల్లి కన్నారావు, వార్డు మెంబర్ దుర్గారావు, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను జిల్లా ఎస్పీ జీఆర్.రాధిక సోమవారం ప్రారంభించారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నేరాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు సత్ఫలితాలు ఇస్తాయని ఆమె పేర్కొన్నారు. అంతర్ రాష్ట్ర నేరాలకు పాల్పడిన నేరగాళ్లను సులువుగా సీసీ కెమెరాల ద్వారా పట్టుకోవచ్చునని ఆమె అన్నారు. వాహనాలు అతివేగంగా నడిపే వాహనదారులను గుర్తించి జరిమానాలు కట్టించడానికి తద్వారా వాహన ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని ఆమె తెలిపారు. అలాగే గంజాయి, గుట్కా, మద్యం, కలప అక్రమ రవాణాదారులను అరికట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. నిఘా నేత్రాల ఏర్పాటుకు కృషి చేసిన సిఐ ఎం.వినోద్‌బాబుకు, ఎస్సైకామేశ్వరరావుకు పోలీస్ సిబ్బంది, సహకరించిన వ్యాపార, విద్యాసంస్థల దాతలకు ఆమె అభినందించారు. ఏడాదిలోగా జిల్లా యావత్తు ఏర్పాటు కృషి చేస్తామని ఆమె తెలిపారు. రానున్న పాతపట్నం శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి పండగలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు గావించి, పోలీస్ బందోబస్తు పెంపొందించి ప్రజలు సజావుగా పండగలు నిర్వహించేందుకు సహకరిస్తామని ఆమె అన్నారు. ఆమెతో పాటు ఎఎస్‌పి టీపీ విఠలేశ్వరరావు, డిఎస్పీ ఎం.శివరామిరెడ్డి, పాతపట్నం సిఐ ఎం.వినోద్‌బాబు, కొత్తూరు సిఐ వేణుగోపాల్, పాతపట్నం ఎస్సై ఎస్.కామేశ్వరరావు ఉన్నారు.

## నౌపడలో ఘనంగా రామకృష్ణపరమహంస జయంతి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండలంలో నౌపడలోని పాల పొలమ్మ ఆలయ ప్రాంగణంలో భగవాన్ రామకృష్ణ పరమహంస 188వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ భక్తులు పలు కార్యక్రమాలు చేశారు. ఉదయం 6గంటలకు విష్ణుసహస్రనామ, లలిత సహస్ర నామ పారాయణం, 8 గంటలకు సామూహిక భగవద్గీత పారాయణం, శ్రీరామకృష్ణ కథామృత పఠనం, 10 గంటలకు స్థానిక విద్యాలయంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతి ప్రదానం, పేదలకు వస్త్రదాన కార్యక్రమాలు జరిగాయి, 11 గంటలకు ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమంలో భద్రాచలం (ప్రభాకరరావు) సభాధ్యక్షత వహించగా ముఖ , విశిష్ట అతిథులుగా సంపతిరావు విశ్వనాధం, వజ్జ వేణుగోపాలకృష్ణ, సనపల కరుణాకరరావు, భద్రాచలం రంగారావు, విశాఖ ఉపాధ్యాయులు,భక్తుల సేవలను ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొనడంతో ఆలయం వద్ద భక్తజన సందోహం కనిపించింది. సాహుకారి నర్సింగరావు తదితరులు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన భక్త సమారాధనం కార్యక్రమంలో భక్తులు, పరిసర ప్రాంతాల నుంచి తరలి వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలో 5 కేంద్రాల్లో 784 మంది విద్యార్థులు రాసారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో నౌపడ, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్రలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎంఈఓ చిన్నవాడు తెలిపారు. దండుగోపాలపురం పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ పరిశీలించారు. అలాగే సంతబొమ్మాళి పరీక్ష కేంద్రాన్ని స్క్వాడ్ వచ్చి తనిఖీ చేశారు. దీంతో మండల వ్యాప్తంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కాగా నౌపడ పరీక్షకేంద్రంలో పరీక్ష రాసి ఇంటికి వెళ్తున్న ఓ విద్యార్థినికి ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. వెంటనే స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. వైద్య సిబ్బంది ప్రమాదం ఏమీ లేదని తెల్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం

మందస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండలంలో 10వ తరగతి పరీక్షలు ఏడు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖాధికారి మగ్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఏడు పరీక్ష కేంద్రాల్లో 1034 మంది విద్యార్థులకు కేటాయించారు. మొదటి రోజు 6 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు కావడంతో తెలుగు మరియు ఒరియా మాధ్యమాల పరీక్షలు రాశారని ఎంఇఓ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల పట్ల ప్రత్యేక దృష్టితో పరిశీలించారు. విద్యార్థులు సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## కిడ్నీ బాధితుడికి ప్రభుత్వం అండ

మందస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మండలంలో బేతాళపురం గ్రామానికి చెందిన తెప్పల వీరాస్వామి అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నారు. ఈ విషయాన్ని డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మరియు వైఎస్సార్ క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, మంత్రి అప్పలరాజు దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే మంత్రి స్పందించి కిడ్నీ బాధితుడు వీరాస్వామికి హరిపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ స్వరూప్ సేవలు అందించారు. కిడ్నీ బాధితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతినెల పది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడంతో పాటు 108 వాహనంలో హరిపురం ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చారని వీరాస్వామి కుటుంబ సభ్యులు మంత్రి అప్పలరాజుతో పాటు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని తెలిపారు. లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతం మంత్రి అప్పలరాజు చొరవతో సుమారు 74 మంది కిడ్నీ వ్యాధి గ్రస్తులకి హరిపురం హాస్పిటల్‌లో డయాలసిస్ సేవలు అందుతున్నాయని తెలిపారు. ఉద్దాన ప్రాంత కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సేవలు సంతృప్తిగా అందుతున్నాయని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థి దశ నుంచి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

ఆమదాలవలస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని భావి భారతదేశ పౌరులుగా రూపుదిద్దుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ జలుమూరు రవిబాబు చిట్టివలస గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణరావు, శివానీ ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ సనపల నర్సింగరావు, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సందీప్, రోటరీ 3020 జిల్లా అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో రోటరీ ఇంటర్నేషనల్‌సేవా కార్యక్రమాల్లో ముందుందని, పోలియో రహిత సమాజంగా రూపు దిద్దడానికి పోలియో వ్యాక్సిన్లను సరఫరా చేస్తుందని, అంతేకాకుండా మెడికల్ క్యాంపులు, సోలార్ ప్రాజెక్ట్, ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొదలగు వాటికి ఆర్థికంగా రోటరీ ఇంటర్నేషనల్ ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఈ వారం రోజులు గ్రామం పండగ వాతావరణం తలపించిందని, వీధివీధులు తిరుగుతూ విద్యార్థులు గ్రామ ప్రజలకు చేసిన సేవలనుకొనియాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు ఆటలు, పాటలు ప్రోగ్రామ్ అధికారి రవిబాబు నిర్వహించి విజేతలకు మెమోంటోలను అందజేశారు. ప్రత్యేక సేవా శిబిరం ముగింపు కార్యక్రమంలో వాలంటీర్లుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తూరులో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత నేత్ర శిబిరం

కొత్తూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో అంధత్వ నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత కంటి వైద్య సేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్న విషయం అందరికీ తెల్సిందే. ఈ మేరకు కొత్తూరు మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మీనాక్షి అంధత్వ నివారణా సంస్థ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.త్రినాధరావు, రిమ్స్ కంటి విభాగాధిపతి టి.జ్యోతిర్మయి, కురిగాం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిణి డాక్టర్ శ్రీలక్ష్మిల ఆదేశాలు, సూచనలు, సలహాల ప్రకారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ నేత్ర వైద్యశిబిరంలో పాల్గొన్న కొత్తూరు మరియు పరిసర ప్రాంతాలకు చెందిన 27 మంది అంతర కుసుమాలు కలిగిన రోగులను జిల్లా కేంద్రం శ్రీకాకుళంలోని రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వీరికి అత్యంత ఖరీదైన ఐఓఎల్ కంటి ఆపరేషన్‌లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత వైద్యశిబిరంలో ఆపరేషన్లుకు ఎంపిక కాబడిన కంటి రోగులకు ఉచితంగా మందులు భోజన మరియు ప్రయాణ సదుపాయంతో సహా మంచి ఆహారం కోసం రూ.1570లను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగుల అకౌంట్లకు నేరుగా జమ చేయబడతాయని ఈ సందర్భంగా జానకిరామయ్య తెలిపారు. అలాగే ఈ నెల 17న జరగనున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని కంటి రోగులంతా సద్వినియోగ పర్చుకోవాలని మరో ప్రకటనలో తెలిపారు.

## లబ్బ గిరిజన గ్రామంలో 19వ వారం వైఎస్సార్ పొలంబడి

కొత్తూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



కొత్తూరు మండలం లబ్బ గ్రామంలో 19వ వారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి మాస్టర్ శిక్షకులు ఎస్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పంట కోసిన తర్వాత 30 రకాల నవధాన్యాలు వేసుకోవాలని రైతులకు వివరించారు. అలాగే రానున్న ఖరీఫ్‌కు కావల్సిన నవధాన్యాలు రైతులకు అందుబాటులో కిట్స్ తయారీ చేసి ఎన్‌పిఎం షాప్ మరియు రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్మకాలు చేయాలని సిబ్బందికి వివరించారు. వీటితో సహా గ్రామంలోని అన్ని భూముల్లో నవధాన్యాలు వేసుకోవాలని రైతులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఎస్‌డిఎ బాబాజీ, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

హిరమండల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలో పదవ తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ముగిసాయి. సోమవారం ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 15వరకు కొనసాగనున్నాయి. మండల వ్యాప్తంగా మొత్తం 295 మంది విద్యార్థుల కోసం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తొలిరోజు పరీక్షకు విద్యార్థులంతా హాజరయ్యారని ఎంఈఓ కె.రాంబాబు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పోలీసులు పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను విధించారు. పరీక్షల తీరును తహశీల్దార్ బి.మురళీమోహన్ పరిశీలించారు. ఇదిలా ఉంటే గతంలో ఆరు సబ్జెక్టులకు కలిపి 11 పేపర్లు రాయాల్సి ఉండగా ఈ ఏడాది నుంచి సబ్జెక్టుకు ఒక పేపరు చొప్పున ఆరు రోజుల్లోనే పరీక్షలు పూర్తి కానున్నాయి. అయితే ఈ పరీక్షలు రోజు విడిచి రోజు జరగనున్నాయి.

## 24 గంటల్లో ఫిర్యాదులు పరిష్కరించాలి

హిరమండలం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్పందనలో వచ్చిన ఫిర్యాదును 24 గంటల్లో పరిష్కరించాలని హిరమండలం ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులతో ఆమె సమావేశమయ్యారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని ఫిర్యాదులకు సంబంధించిన కారణాలను ఫిర్యాదురాలకు తెలియజేయాలని అన్నారు.

## అనుమానాస్పదంగా ముగ్గురు మృతి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



మండలం నిమ్మాడ గ్రామానికి చెందిన కాలేపు తులసీరావు (9) ఆయన తండ్రి కాలేపు నాగరాజు, ఆయన స్నేహితుడు వెంకటరావు రాజపురం వంశధార ప్రధాన కాలువలో పడి ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెందారు. వివరాల్లోకి వెళితే మృతుడు నాగరాజు భార్య రేవతి కలిసి రాజాంలోని ఓ జ్యూట్ ఫ్యాక్టరీలో పని చేస్తూ అక్కడే నివాసం ఉన్నారు. సుమారు 12 సంవత్సరాల క్రితం నాగరాజుతో ఆమెకు ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇరువురు పిల్లలు. మృతుడు తులసీరావు, కుమార్తె కిరణ్మయిలు ఉన్నారు. పిల్లలిరువురు రేవతి తల్లి వద్ద ఉంటూ నిమ్మాడలో చదువుకుంటున్నారు. భర్త, భార్యలిద్దరు పిల్లలను చూడడానికి నిమ్మాడ వచ్చారు. ఎప్పటిలాగే ఈ నెల 1న ఉదయం 10 గంటలకు తన భర్త మరియు అతని స్నేహితుడు బొబ్బిలికి చెందిన వెంకటరమణను కలిసి రాజాం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు నిమ్మాడ చేరుకుంది. ఆదివారం ఉదయం 9 గంటలకు స్నానం చేసేందుకు భర్త, తన కొడుకు వెంకటరమణతో కలిసి మోటారు సైకిల్‌పై గ్రామం నుంచి బయలుదేరారు. మధ్యాహ్నం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుప్రక్కల వారితో ఆరా తీసింది. సాయంత్రం 6 గంటల సమయంలో సమీపంలోని కాలువలో తన కుమారుడు మృతదేహం తేలినట్లు గ్రామానికి చెందినవారు ఆమెకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకుని కొడుకును గుర్తించింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రంగప్రవేశం చేసి ఆదివారం రాత్రి మిగిలిన ఇరువురి మృతదేహాలు కనుగొని బయటకు తీసుకు వచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ తెలిపారు.

## ఆక్రమణలపై దర్యాప్తు చేయాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళికి చెందిన పెద్దచెరువు ఆక్రమణలకు గురైందని సర్పంచ్ కాళ్ల సంజీవరావు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు జరపమని సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని ఆయన కోరారు. ఈయన వెంట వైసీపీ నాయకులు ఇర్రి చిరంజీవి కూడా ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## మహిళలే మహారాణులు కావాలి జగనన్న ధ్యేయం

### -జెడ్‌పి ఛైర్మన్ విజయసాయిరాజు-మహిళా సాదికారిత జగనన్న ధ్యేయం:నర్తు రామారావు

కవిటి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మహిళలే మహారాణులు కావాలన్నది జగనన్న ధ్యేయం అంటూ జెడ్‌పి ఛైర్మన్ విజయసాయిరాజు అన్నారు .ఈమేరకు సోమవారంనాడు మండలకేంద్రంలో జగనన్న ఆసరాకార్యక్రమములో బాగంగా డిఆర్‌డిఎ వారి అధ్వ ర్యంలో బారీ బహిరంగ సభ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెడ్‌పి ఛైర్మన్ విజయ సాయిరాజుతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావులు అలానే స్థానిక ఎంపిపి కడియాల పద్మప్రకాష్ పాల్గొని వేలాదిమంది మహిళల సమక్షంలో మాట్లాడారు.ముందుగా జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి జగనన్న శతవిదాలుగా ప్రయత్నం చేస్తున్నారని ప్రతి పథకం ఆడపడుచులకు అందిస్తే న్యాయం సార్థకత ఆర్థిక బలోపేతం జరుతుందనే ధ్యేయం ఆయన ఉద్దేశం అంటూ అన్నారు.ఈ సందర్భముగా ఎంఎల్‌సి నర్తు రామారావు మాట్లాడుతూ మహిళా సాదికారితే ముఖ్యమంత్రి .జగనన్న ధ్యేయం అంటూ కొనియాడారు.గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే రాజకీయనాయకుల చుట్టూ తిరగాలని కాని నేడు అర్హతే కొలమానంగా ప్రతి అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందుతున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనంటూ కొనియా డారు.సామాజిక న్యాయం,ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించే ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనంటూ కొనియాడారు.ఈ కార్యక్రమములో డిసిఎంఎస్ ఛైర్మన్ సల్లాసుగుణ దేవరాజు,ఎఎంసి ఛైర్మన్ ఉపాధ్యక్షులు బాబురావు,ఎలమంచి నీలయ్య,మండలపార్టీ అధ్యకు ్షలు కడియాల పద్మప్రకాష్,సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్‌లతోపాటు పలువురు ఎంపిటిసిలు,పార్టీ కార్యకర్తలు అభామానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ భూమిపూజ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. 8వ వార్డులో 15వ ఆర్థికసంఘం నిధులతో 5లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 11వ వార్డు కస్పా మహంతివీధిలో 66వేల రూపాయలతో సిసి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎఇ బతకల కామేష్, సచివాలయం ఎమ్యునిటీ సెక్రటరీ జయలక్ష్మి, దుక్క రామారావు, వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి పాల్గొన్నారు. 8వ వార్డుకార్యక్రమంలో కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి, కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, లాబాల శంకర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలోని 56 బిసి కార్పొరేషన్లుకు నిధులు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు విశాఖపట్నంలో బండారు సత్యన్నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. సమగ్ర కుల గణన చేసి సబ్‌ప్లాన్ నిధులు మళ్లింపుపై చర్చించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కోటా వల్ల పదవుల దూరం ప్రభుత్వ వైఫల్యాలతో సబ్సిడీలు దూరం, నామినేటెడ్ పదవుల్లో బిసిలకు అన్యాయంపై చర్చించారు. ఎంబిసిలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దు చేసిన సంక్షేమ పథకాలు పునరుద్దరించాలని కోరారు.

## బూత్ కమిటీలు బలోపేతం చేయాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్ అన్నారు. సోంపేట శైలజా కళ్యాణ మండప ఆవరణలో స్వశక్తి కరణం శక్తి కేంద్రాలు, మండల కమిటీ, బూత్ కమిటీలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల అసెంబ్లీ కన్వీనర్ పదవీ బాధ్యతలు చేపట్టిన బుద్దాల నిర్మలారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నారాయణ, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నీలమ్మగుడివీధి పారిశుధ్యం పరమ అధ్వాన్నం

పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీలోని నీలమ్మ వెలసిన దుర్గమ్మ గుడి వీధిలో కాలువలు మరమ్మతులకు గురి కావడంతో మురికి, చెత్త రోడ్డుపైనే నిల్వ ఉండడంతో పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా తయారైంది. మురికివాడగా మారింది. దశాబ్దాల కాలం నాటి కాలువలను నూతనంగా నిర్మాణం చేపట్టి నీలమ్మ గుడికి వెళ్లే భక్తులకు ఆ వీధి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు కోరుతున్నారు.

## పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.15వేలు ఇవ్వాలి

పాతపట్నం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు సుమారుగా 20 సంవత్సరాల నుంచి పని చేయడం జరుగుతుంది, 7వేల రూపాయలలో ఉన్న వేత నాన్ని సర్పంచ్ వారి సాదక బాధకాలు తెలుసుకుని 12వేల రూపాయలకు పెంచి పంచాయతీ తీర్మానం చేసి వేతనాలు ఇస్తూ ఉండేవారు. కానీ జిల్లా పంచాయతీ అధికారి 12వేల రూపాయల వేతనాన్ని 11వేల రూపాయలకు కుదించి ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. దీనిపై 32 మంది పారిశుధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకుని వెళ్లి వాళ్ల సమస్య గురించి తెలియజేయడం జరిగింది. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే డిపిఓతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు హామీ ఇవ్వడం జరిగింది. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం 15వేల రూపాయలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేజర్‌పంచాయతీ సర్పంచ్ ప్రతి నిధి ఎస్.జోగారావు, ఎంపీటిసి కొండాల ఏరకయ్య, ఎస్.ప్రభాకర్‌తో పాటుపారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## వైఎస్సార్ ఆసరా ఉత్సవాలను విజయవంతం చేయండి

ఆమదాలవలస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి స్వయంశక్తి సంఘాల మహిళలకు వరుసగా మూడవ ఏడాది మూడవ విడత వైఎస్సార్ ఆసరా నిధులు మంజూరు చేసినందున వైఎస్సార్ ఆసరా సంబరాలుతో పాటు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి కోరారు. నిధులు మంజూరు చేసిన సందర్భంలో సంఘం స్థాయిలో గ్రామ సంఘం స్థాయిలో గత 15 రోజులుగా అవగాహన కల్పిస్తూ 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జూనియర్ కాలేజీ మైదానంలో మండల మరియు పట్టణ స్థాయి మహిళా సంఘాల ఆసరా ఉత్సవాల్లో శాసనసభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయమ్మతో పాటు మండల, పట్టణస్థాయి ప్రముఖులంతా హాజరవుతున్న సభను అందరూ విజయవంతం చేయాలని ఎపిఎం పైడి కూర్మారావు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ సంఘాల ప్రతినిధులు, మండలస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం రాంచంద్రాపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అండ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఆర్గనైజ్ అసిస్టెంట్ కొల్లి గాయత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సి.హెచ్.వెంకటేష్ (చిన్ను), రామారావు నిర్వహించారు.

# కోట్లుకుమ్మరించినా ఆటతీరు అధ్వాన్నం!



**ముంబయి:** ఐపిఎల్ టోర్నీలో కప్పును సాధిస్తారన్న ధీమాతో కోట్లుకుమ్మరించి మరీ కొనుగోలుచేస్తే అంచనాలకు అనుగుణంగా ఈ క్రికెట్‌స్టార్లు ఆడటంలేదు. క్యాష్‌రిచ్‌లీగ్‌లో పదిజట్లు ఇప్పటికే ఒక్కొక్క మ్యాచ్ ఆడాయి. ఐదుజట్లు విజయం సాధిస్తే మరో ఐదు ఓటమి పాలయ్యాయి. వేలంలో కోట్లుపలికిన ఆటగాళ్లు పెద్ద పోటుగాళ్లని భావిస్తే ఆటలో క్లీన్‌బౌల్డ్ అయ్యారు. అంచనాలు సైతం అందుకోలేకపోయారు. అనామకులు మాత్రం అసాధారణ ఆటతీరుతో మెరుపులు మెరిపించారు. ఇంగ్లండ్ బ్యాటర్ హారీ బ్రూక్‌ను 13.25 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. పాకిలీగ్‌పిఎస్‌లో సత్తాచాటడంతో సన్‌రైజర్స్ ఆతడిని కొనుగోలుచేసింది. కానీ రాజస్థాన్‌జట్టుతోఎ జరిగిన తొలిమ్యాచ్‌లో బ్రూప్ దారుణంగా విఫలం అయ్యాడు. 21 బంతుల్లో 13పరుగులేచేసాడు. కోటికి ఒకపరుగు మాత్రమేచేసినట్లు ఫ్యాన్స్ పెదవి విరిచారు. ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కోసం ముంబయి ఇండియన్స్ 17 కోట్లు ఖర్చుచేసింది. ఆల్‌రౌండర్ అనిభావించి పోటీపడి మరీతీసుకుంది. ఆర్సీబీతో జరిగిన తొలితిమ్యాచ్‌లో దారుణంగా వైఫల్యం చెందాడు. బ్యాటింగ్‌లో

## ఐపిఎల్‌లో విదేశీ స్టార్‌క్రికెటర్ల తీరు

ఐదుపరుగులుమాత్రమేచేసిన గ్రీన్ బౌలింగ్‌లో వికెట్ తీయకపోగా 30 పరుగులు ఇచ్చాడు. ఇక చెన్నై సూపర్‌కింగ్స్ ప్లేయర్ ఇంగ్లండ్‌టెస్ట్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కూడా అదేపరిస్థితి వేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేస్తే గుజరాత్‌టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడంటే ఏడే పరుగులుచేసాడు. మోకాలి గాయంతో ఒక్క ఓవర్‌కూడా బౌలింగ్‌చేయలేదు. కేవలం స్పెషలిస్టు బ్యాటర్‌గా మాత్రమే కొనసాగాడు. ఇక ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్‌కరన్ ఒక్కడేప్రదర్శనతో చెలరేగుతున్నాడు. పంజాబ్‌కింగ్స్ 18.25 కోట్లభారీ ధరకు కొనుగోలు చేసింది. కెకెఆర్‌తో జరిగిన తొలితిమ్యాచ్‌లో బ్యాటింగ్‌లో 26 పరుగులుచేసాడు. బౌలింగ్‌లో నాలుగు ఓవర్లలో 38 పరుగులిచ్చి ఓవికెట్‌తీసాడు. భారీ ధర ట్యాగ్‌ప్లేయర్లు అయిన కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌లు కూడా దారుణంగా విఫలం అయ్యారు. దీనితో కోట్లరూపాయల ఆటగాళ్లు దండగని ఫ్యాన్స్ విపరీతంగా పోస్టులు పెట్టారు.



## చివరి సిక్సర్‌కంటే కప్‌గెలిచిన ఫీలింగే వేరు: ధోనీ

**చెన్నై:** సరిగ్గా పన్నెండేళ్లకిందట టీమ్ ఇండియా క్రికెట్ చరిత్రలో అద్భుతమైన సంఘటన చోటుచేసుకుంది. వన్డే వరల్డ్‌కప్‌ను భారత్ రెండోసారి ముద్దాడిన క్షణాలు. ఫైనల్‌మ్యాచ్‌లో కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ సిక్స్‌తో టీమిండియాను విజేతగా నిలిపాడు. శ్రీలంకపై ధోనీతోపాటు గంభీర్‌కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సిక్స్‌తో ధోనీముగించిన తీరు అభిమానుల మనస్సులో ముద్రపడిపోయింది. కానీ ఫైనల్ మ్యాచ్‌సందర్భంగా అత్యుత్తమ ఫీలింగ్ ఏమిటని ధోనీని అడిగితేమాత్రం అందరు అనుకునే సిక్స్ కాదట. శ్రీలంకపై ఫైనల్‌లో విజయం సాధించేందుకు ఓపావుగంటముందునుంచే బెస్ట్ ఫీలింగ్ అనుభవించానని అన్నాడు. అప్పటికే మంచి భాగస్వామ్యం అందించామని, విజయానికి ఎక్కువ పరుగులుచేయాల్సిన అవసరం కూడా లేదు. తేమకూడా వారి బౌలింగ్‌పై ప్రభావంచూపించింది. అప్పటికే వందేమాతరం అంటూ స్టేడియంలో అభిమానులు పాడటంప్రనారంభించారు. ఇవేనాకు అత్యుత్తమ క్షణాలుగా అనిపించాయి. అలాంటి వాతావరణాన్ని వచ్చే ప్రపంచకప్‌లో తిరిగి చేయడం కష్టమే అవుతుందని అన్నాడు. దాదాపు 60వేలమంది ప్రేక్షకులు పాడుతుంటే అద్భుతంగా కనిపించిందన్నాడు. సిక్స్‌కొట్టినతర్వాత వచ్చిన విన్నింగ్ మూవ్‌మెంట్ నాకు మంచి ఫీలింగ్‌కాదు. అప్పటికే 15 నిమిషాలముందునుంచే ఏదో తెలియని భావోద్వేగం ఉంది. గెలుస్తామన్నపూర్తినమ్మకం ఉంది. ఓడిపోవడం అనేది జరగదని తెలిసిందన్నాడు. ఆత్మసంతృప్తితో బాధ్యతలను నిర్వర్తించడం ఆనందంగా ఉందన్నాడు. 28 ఏళ్ల తర్వాత 2011 వన్డే ప్రంచకప్‌ను భారత్ గెలిచింది. ఆకప్‌ను సచిన్ చేతుల్లోకి తీసుకున్న అపూర్వ క్షణాలను ధోనీ గుర్తుచేసాడు. పాజీకి ఇదే చివరి వన్డేప్రపంచకప్ అని అందరికీ తెలుసు. ఆతడికోసం సాధించాలని టోర్నీ ఆసాంతం భావించామని, సచిన్‌కు దేవుడు ప్రతీదీ ఇచ్చాడు. ప్రపంచకప్‌ను మాత్రం తనవద్దే ఉంచుకోవాలనుకున్నాడా అనే అనుమానం అందరిలోను వచ్చింది. టోర్నీలో వందశాతం ప్రయత్నించాం. జట్టుసభ్యులు, సిబ్బంది మద్దతుతో కప్‌ను సాధించామని ధోనీ అన్నాడు.

## కోహ్లీకి ఎలక్ట్రిక్ ప్రైమస్ స్కూటర్ గిఫ్ట్



**ముంబయి:** స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఐపిఎల్‌లో సరికొత్త ఫీట్‌ను సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. కేవలం 49 బంతుల్లో ఆరుఫోర్లు ఐదు సిక్సర్లసాయంతో 82 పరుగులు చేసిన కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో కనిపించాడు. ఇది ఐపిఎల్‌లో ఆతడి 50వ 50ప్లస్‌స్కోరుతో ఆకట్టుకునే ఫీట్‌ను సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ 60తో అగ్రస్థానంలో ఉన్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్ 49తో ఓవరాల్ లిస్ట్‌లో మూడోస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీపేరిట 45 అర్ధసెంచరీలు, ఐదు సెంచరీలున్నాయి. మ్యాచ్‌లో కోహ్లీ తన ప్రదర్శనకు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను గిఫ్ట్‌గా అందుకన్నాడు. బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించిన కోహ్లీకి ఆర్సీబీ థీమ్ ఆంపియర్ ప్రైమస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కోహ్లీకి అందించింది. గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సిఇఒ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌బెహల్ కొత్త లిమిటెడ్ ఎడిషన్ ఎలక్ట్రిక్‌స్కూటర్‌ప్రైమస్‌ను కోహ్లీకి అందించాడు. ఆర్సీబీ ఆడే ప్రతి ఐపిఎల్‌మ్యాచ్ తర్వాత గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఆర్సీబీ థీమ్ ఆంపియర్‌ప్రైమస్ ఎలక్ట్రిక్‌స్కూటర్‌ను ఎలక్ట్రిఫైయింగ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌కి ఆర్సీబీ ప్లేయర్‌కు అందిస్తోంది. అఆర్సీబీకి అధికారిక భాగస్వామిగా ఆంపియర్ వ్యవహరిస్తోంది. కంపెనీకి ప్రస్తుతం 1.80 లక్షలమంది కస్టమర్లు ఉన్నారని, ఈస్కూటర్‌ను పరిమిత కాలానికి 499 రూపాయల ప్రీబుకింగ్‌లకు సైతం అందుబాటులో ఉంచినట్లు సంజయ్ బెహల్ తెలిపారు.



## ధోనీకి సరైనోడు రుతురాజే!

**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ఎంఎస్‌ధోనీ తర్వాత కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ మాత్రమే సరైనోడు అని మాజీక్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. రుతురాజ్ అర్ధశతకాలు బాదడమే కాకుండా వాటిని సెంచరీలుగా మలిచే శక్తి కూడా ఉన్నవాడని, గడచిన రెండు సీజన్లుగా చెన్నై సూపర్‌కింగ్స్ తరపున రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక సెంచరీకూడా చేసాడని, కానీ ఆతడికి టీమిండియాలో నిలకడగా చోటురాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నాడు. ఇతర ఆటగాళ్లు అవకాశాలు దక్కించుకుని రాణిస్తుండటంతో ఆతడు వేచి ఉండాల్సివస్తోంది. ఐపిఎల్ 16వ సీజన్‌లోబాగా ఆడితే రుతురాజ్‌కు మళ్లీ టీమ్ ఇండియానుంచి పిలుపురావచ్చని, చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ధోనీ తర్వాత రుతురాజ్‌సరైనవాడు అని భావిస్తున్నట్లు సెహ్వాగ్ అన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ తరపున ఇప్పటివరకూ ఒకే వన్డే మ్యాచ్ ఆడి 19 పరుగులుచేయగా తొమ్మిది టి20ల్లో 135 పరుగులుచేసాడు. 2020లో సిఎస్కే తరపున ఐపిఎల్ అరంగేట్రంచేసిన ఈ యువ బ్యాటర్ ఇప్పటివరకూ 37 మ్యాచ్‌ల్లో 1299 పరుగులుచేసాడు.

## వన్డేకప్ 2023 లోగో ఆవిష్కరణ




**న్యూఢిల్లీ:** భారత 2011 ప్రపంచకప్‌గెలిచి 12 ఏళ్లు అయిన సందర్భంగా ఐసిసి 2023 వన్డేప్రపంచకప్ లోగోను ఆవిష్కరించింది. నీలం, గులాబి రంగు డిజైన్‌మధ్య ప్రపంచకప్‌ను ఉంచిన ఈ లోగో ఆకర్షణీయంగా ఉంది. 2023 వన్డేప్రపంచకప్‌కు ఆరునెలలసమయం మాత్రమే ఉంది. సొంత గడ్డపై ప్రపంచకప్ ఆడటం ప్రతిజట్టుకల. ఈ టోర్నీ ఎప్పుడు మొదలవు తుందా అనే ఉత్సాహంతో ఉన్నా పూర్తి సామర్థ్యంతో ఆడితే ట్రోఫీని గెలుచుకోవచ్చని ముంబయి ఇండియన్స్, టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు.

# వాణిజ్యం

## దేశంలో స్తంభించిన ఎస్‌బిఐ సేవలు

**ముంబై, ఏప్రిల్ 3:** ప్రముఖప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ సర్వర్లు డౌన్ అయ్యాయి. దీంతో బ్యాంక్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. గత కొన్ని రోజులుగా బ్యాంకుల్లో లావాదేవీలు జరగ్గ ఇబ్బందిపడుతున్న ఖాతాదారులకు సోమవారం కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్‌బిఐ నెట్ బ్యాంకింగ్, యుపిఐ పేమెంట్స్, యోనో యాప్ పనిచేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో తాము చేయాల్సిన లావాదేవీలు ఆగిపోయాయని వెంటనే సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఖాతాదారులు ట్విట్టర్‌లో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సమస్య మార్చి 31 నుంచి కొనసాగుతున్నట్లు తెలిపారు. సోమవారం 4వ రోజు. మార్చి 31 నుంచి ఎస్‌బిఐ బ్యాంకు సైట్/యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ అయ్యాయి. సైబర్ అటాక్ జరిగిందా, లేదంటే బ్యాంకుల్లో సాధారణంగా జరిగే సర్వర్ సమస్యలా? అనే దానిపై సమాధానం చెప్పాలని, లేదంటే వినియోగదారులు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని ట్వీట్‌లలో పేర్కొంటున్నారు. మరోవైపు ఎస్‌బిఐ సర్వర్ల పనితీరుపై ప్రపంచ వ్యాప్తంగా సేవల్లో తలెత్తే అంతరాయాన్ని వెలుగులోకి వచ్చింది. సోమవారం ఉదయం 9.19 గంటల నుంచి ఎస్‌బిఐ సేవల్లో లోపాలు తలెత్తినట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది.




## ప్రపంచదేశాలపై సౌదీ ఆయిల్ షాక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** ఇప్పుడిప్పుడే అంతా చక్కబడుతున్నట్లు కనిపిస్తున్న తరుణంలో సౌదీ ప్రపంచ దేశాలపై ఆయిల్ బాంబ్ విసిరింది. దీంతో చమురు ధరలు భగ్గుమనడం ప్రారంభించాయి. ప్రస్తుతం దాదాపు 80 డాలర్లుగా ఉన్న బ్యారెల్ ధర రానున్న కాలంలో 100 డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావం ప్రపంచ మార్కెట్లపై ప్రతికూలంగా పడింది. ప్రపంచం ఉలిక్కిపడేలా ఆశ్చర్యకర ప్రకటన చేసిన తరుణంలో డాలర్ బలపడడం ప్రారంభమైంది. ఇప్పటికే ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు రేట్ల పెంపుకు ఫెడ్ ఉపక్రమించడంతో మార్కెట్లో లిక్విడిటీ భారీగా తగ్గింది. దీంతో ఇప్పటికే అమెరికాలోని కొన్ని బ్యాంకులు సంక్షోభంలోకి జారుకున్నాయి. అయితే రానున్న కాలంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉన్నందున డాలర్‌కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కొత్త వారు యుఎస్ డాలర్ పెరుగుదలను ప్రారంభించింది. సౌదీ అరేబియా, రష్యా ప్రతినిధులతో కూడిన ఒపెక్ మంత్రుల ప్యానెల్ వర్చువల్ సమావేశానికి ముందే ఉత్పత్తి కోతలపై ప్రకటన వచ్చింది. ఈ క్రమంలోయూరో 0.25శాతం క్షీణించి 1.0812 డాలర్‌లకి చేరుకుని ఒక వారం కనిష్టస్థాయికి చేరుకుంది. డాలర్‌తో జపనీస్ యెన్ 0.04శాతం క్షీణించి 1.2305 డాలర్ల వద్ద ఉంది. రూపాయి కూడా డాలర్ బలపడడంతో బక్కచిక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. డాలర్ బలపడడం కచ్చితంగా భారత వాణిజ్య చెల్లింపులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది దిగుమతుల భారాన్ని పెంచుతుందని వారు చెబుతున్నారు. ప్రధానంగా భారత్ చమురు దిగుమతుల కోసం అత్యధికంగా ఆధారపడుతున్న తరుణంలో డాలర్ బలపడడం కొంత ఆందోళనకరమైన అంశమేనని నిపుణులు అంటున్నారు. ఇది ట్రేడ్ డిఫిసిట్ మరింత పెంచుతుందని వారు చెబుతున్నారు.




## మూడు నెలల గరిష్టానికి ఉత్పత్తిరంగ పిఎంఐ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** భారత తయారీ రంగ కార్యకలాపాలు మార్చిలో పుంజుకున్నాయి. ఇన్‌పుట్ ఖర్చులు తగ్గడం, ఉత్పత్తి పెరగడంతో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా మ్యానుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) 2023 మార్చిలో మూడు నెలల గరిష్టస్థాయి 56.4 పాయింట్లకు పెరిగిందని సర్వే తెలిపింది. అంతకుముందు ఫిబ్రవరిలో ఇది 55.3 పాయింట్లుగా నమోదైన విషయం విదితమే. సరఫరా వ్యవస్థపై ఒత్తిడి నెమ్మదించడం, ముడిసరుకు లభ్యత మెరుగుపడడం, ఇన్‌పుట్ ఖర్చులు రెండేళ్లలోనే కనిష్టానికి రావడం, వస్తు తయారీదారులు తమ స్టాక్‌లపై దృష్టిసారించడం వల్లనే తయారీ పిఎంఐ పెరిగిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా వెల్లడించింది. మార్చిలో దేశీయంగా డిమాండ్ బలంగా ఉంది. మూడు నెలలుగా ఫ్యాక్టరీ ఆర్డరు వేగంగా పెరగడం, అందుకనుగుణంగా సంస్థల్లో ఉత్పత్తి పెరిగింది. మొత్తంగా ఇన్‌పుట్ ఖర్చులు 2020, సెప్టెంబరు తర్వాత అతి తక్కువగా పెరిగాయని కూడా ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా చెప్పారు. సమీక్షించిన నెలలో కొత్త ఎగుమతుల ఆర్డర్లు కూడా పుంజుకున్నాయని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా ఎస్‌అండ్‌పి గ్లోబల్ పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, దానికి దిగువన నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.



## మెక్‌డొనాల్డ్ తాత్కాలిక మూసివేత

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** ద్రవ్యోల్బణం సెగ రోజుకో కంపెనీని తాకుతోంది. తాజాగా అమెరికాకు చెందిన బర్గర్ చైన్ మెక్‌డొనాల్డ్స్ కూడా దీని బారినపడింది. ఈ క్రమంలో కంపెనీ అమెరికాలోని తన కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేయాలని సంచలన నిర్ణయం తీసుకుంది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా కంపెనీ తన కార్పొరేట్ ఉద్యోగులను తొలగించడానికి సిద్ధమవుతోందని ఒక నివేదిక వెల్లడించింది. ఈ క్రమంలో యుఎస్ ఉద్యోగులతో పాటు కొంత మంది అంతర్జాతీయ సిబ్బందిని సోమవారం నుంచి బుధవారం వరకు ఇంటి నుంచి పనిచేయాలంటూ కంపెనీ అంతర్గత ఇ-మెయిల్ ద్వారా ఇప్పటికే కోరింది. అయితే కంపెనీ ఎంత మంది ఉద్యోగులను తొలగించాలనుకుంటుందనే విషయాలపై ఇప్పటి వరకు స్పష్టత లేదు. ఏప్రిల్‌లో కంపెనీ సిబ్బందికి సంబంధించిన కీలక నిర్ణయాలను ప్రకటించనుందని తెలుస్తోంది. ఈ క్రమంలో మెక్‌డొనాల్డ్స్ తన ప్రధాన కార్యాలయంలో విక్రేతలు, ఇతర బయటి పార్టీలతో జరిగే అన్ని వ్యక్తిగత సమావేశాలను రద్దు చేయాలని ఉద్యోగులను కోరినట్లు సమాచారం. కొత్త బిజినెస్ ప్లాన్‌లో భాగంగా కార్పొరేట్ సిబ్బంది స్థాయిలను సమీక్షిస్తామని ఫాస్ట్ ఫుడ్ చైన్ జనవరిలోనే తెలిపింది. తాజా చర్య కంపెనీ గతంలో ప్రకటించిన ప్రణాళికలో భాగంగా వచ్చిందని తెలుస్తోంది. అయితే కంపెనీ దీని కారణంగా ఎవరిని తొలగిస్తుంది లేదా ఏ విభాగాల్లో ఉద్యోగులను పెంచుతుందనే విషయాలు ప్రస్తుతానికి ఉత్కంఠను రేపుతున్నాయి.




## సెన్సెక్స్, నిఫ్టీలకు కొనుగోళ్ల మద్దతు

**ముంబై, ఏప్రిల్ 3:** కొత్త ఆర్థిక సంవత్సరం తొలి సెషన్‌ను దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు ఎట్టకేలకు లాభాలతో ముగించాయి. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు లాభాలు నమోదు చేశాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించాలి. ఆఖరి గంటన్నరలో వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు పుంజుకొని లాభాల్లోకి పెరిగాయి. చివరికి సెన్సెక్స్ 114.92 పాయింట్ల లాభంతో 59,106.44 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 38.30 పాయింట్లు పెరిగి 17,398.05 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకం విలువ 12 పైసలు క్షీణించి రూ.82.33 వద్ద నిలిచింది. మారుతి సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు క్షీణించాయి. కేపిఐటి టెక్ షేరు సోమవారం భారీ పతనాన్ని చవిచూసింది. చివరికి 12.01శాతం క్షీణించి రూ.814వద్ద స్థిరపడింది. అవలాన్‌టెక్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్కెట్లు ముగిసే సమయానికి అన్ని విభాగాల్లో కలిపి కేవలం 2 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ లభించింది. రిటైల్ విభాగంలో 11శాతం, ఎన్ఐఐ విభాగంలో ఒక శాతం షేర్లకు మాత్రం బిడ్లు దాఖలయ్యాయి.




## టాప్‌గేర్‌లో ప్యాసింజర్ కార్ల సేల్స్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** మన దేశంలో సొంత కారు చాలా మంది కల. గత కొన్నేళ్లుగా మధ్య తరగతి కుటుంబాలు కూడా సొంత కారు కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నాయి. దాంతో ప్యాసింజర్ వాహనాల (పివి) విభాగంలో 2023 ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో రికార్డుస్థాయిలో కార్ల అమ్మకాలు జరిగాయి. మారుతి సుజుకి ఇండియా, హ్యూండాయ్ మోటార్ ఇండియా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా దేశీయ విపణిలో రికార్డు అమ్మకాలను నమోదు చేశాయి. 38,89,545 యూనిట్ల వాహనాలను అందించి దేశీయ మార్కెట్‌లో రికార్డు సృష్టించాయి. 2019 ఆర్థిక సంవత్సరంలో 33,77,436 విక్రయాలు రికార్డును అధిగమించాయి. పివి సెగ్మెంట్‌లో గతేడాది 30,69,499 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సారి 26.72శాతం వృద్ధి నమోదైంది. 2023 ఆర్థిక సంవత్సరంలో పివి విభాగంలో అత్యధికంగా స్పోర్ట్ యుటిలిటీ వెహికల్స్ అమ్ముడయ్యాయి. ఈ విభాగంలో 43.02 శాతం వాటాతో 16,73,488 యూనిట్లను ఆయా సంస్థలు వినియోగదారులకు అందించాయి. 2019లో ఎస్‌యువి వాహనాలు 7,83చ119 యూనిట్లతో పివి విభాగంలో 23.19 శాతం అమ్ముడయ్యాయి. మూడేళ్లలో అది రెట్టింపు కావడం విశేషం. కరోనా అనంతరం డిమాండ్‌తో పాటు పలు కొత్త మోడళ్ల అందుబాటులోకి తేవడంతో ఈ యేడాది ప్రారంభంలో కార్లకు భారీ డిమాండ్ ఏర్పడిందని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా 2023 ఆర్థిక సంవత్సరంలో 16,06,870 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను అందించి అగ్రస్థానంలో ఉండగా, హ్యూండాయ్ మోటార్ ఇండియా దేశీయ విపణిలో 5,67,546 యూనిట్లతో రెండో స్థానంలో నిలిచింది. మరోవైపు 5,38,640 యూనిట్లతో టాటా మోటార్స్ ఈ ఆర్థిక సంవత్సరంలో తమ అత్యధిక ప్యాసింజర్ వాహనాలను అమ్మింది. ఫిబ్రవరి వరకు 3,23,256 యూనిట్లతో నిలిచిన మహీంద్రా అండ్ మహీంద్రా 3,50,000 యూనిట్లతో ఈ ఆర్థిక సంవత్సరాన్ని ముగించనుంది. కియా కార్ల వినియోగంలోనూ ప్రతి యేడాది వృద్ధి కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో కియా అత్యధికంగా 2,69,229 యూనిట్లను ఉత్పత్తి చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.